RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక






ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 59, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, సోమవారం - 01 - జూన్ - 2026 , వెల రూ.5/-

## ఇండియా ఒక 'పవర్ ఫుల్' కంట్రీ

- ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత్ ఒక కీలక శక్తి అని కొనియాడిన అమెరికా




- సింగపూర్‌లోని షాంగ్రి-లా సదస్సులో యూఎస్ రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ వ్యాఖ్యలు
- భారత్ తన సైన్యాన్ని వేగంగా ఆధునికీకరిస్తోందని ప్రశంస
- మిత్రదేశాలు రక్షణ వ్యయాన్ని పెంచాలని అమెరికా పిలుపు

ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత్ ఒక 'శక్తివంతమైన దేశం' అని, ప్రాంతీయ బలాల సమతుల్యతకు కీలకమైన శక్తిగా నిలుస్తోందని అమెరికా రక్షణ శాఖ మంత్రి మిగతా 2లో

## రాజస్థాన్‌లో ఇసుక తుపాను బీభత్సం..



- రాజస్థాన్ రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది.
- శనివారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇసుక తుపాను తీవ్ర బీభత్సం సృష్టించింది.

రాజస్థాన్ రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. శనివారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇసుక తుపాను తీవ్ర బీభత్సం సృష్టించింది. థార్ ఎడారి నుంచి వీచిన బలమైన గాలుల కారణంగా ఆకాశమంతా ఇసుక రేణువులు కమ్ముకొని, మిగతా 2లో

## నన్ను జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందాలనుకుంటున్నారు



- తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తతల మధ్య బాల్క సుమన్ అరెస్ట్
- పోలీసులను అడ్డుకుని, నినాదాలు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలు
- ఇది కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కక్ష సాధింపేనన్న బాల్క సుమన్
- అరెస్టు సమయంలో ఉద్రిక్తత

తనను జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ నిర్ణయించారని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. అరెస్ట్‌కు ముందు ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం తనపై రాజకీయ కక్ష సాధిస్తోందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మిగతా 2లో

## తెలంగాణ ఆవిర్భావ వేడుకల సమయం మార్పు

- వయోభారంతో కూడిన అనారోగ్య సమస్యలతో కన్నుమూసిన గాదె వెంకటరెడ్డి
- రాష్ట్రంలో ఎండలు మండిపోతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.
- ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఈసారి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉదయం పూటనే నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
- జూన్ 2న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర అవతరణ ఉత్సవాలను ఉదయం 8.30 గంటలకే ప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.
- ఉదయం 8.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ ఉత్సవాల్లో జాతీయ పతాకావిష్కరణతో పాటు అన్ని రకాల అధికారిక అవతరణ కార్యక్రమాలను కేవలం గంటన్నర వ్యవధిలోనే (ఉదయం 10 గంటల కల్లా) పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.
- ఎండలు ముదరక ముందే వేడుకలను ముగించడం ద్వారా ఎవరికీ ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు.

**గంటన్నరలోనే వేడుకలు పూర్తి**

**గాదె వెంకటరెడ్డి మృతిపై రేవంత్ సంతాపం**

**రాజకీయాల్లో అత్యంత సౌమ్యుడు అని కితాబునిచ్చిన రేవంత్**

**రాజకీయాల్లో ఆయన లేని లోటు తీర్చలేనిదని వ్యాఖ్య**




రాష్ట్రంలో ఎండలు మండిపోతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఈసారి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉదయం పూటనే నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జూన్ 2న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించ మిగతా 2లో

## రాష్ట్ర ప్రభుత్వం చేతకానితనాన్ని కేంద్రంపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారు

రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్న కిషన్ రెడ్డి

రైతులు ఇబ్బంది పడుతుంటే.. మంత్రులు ఏసీ రూముల్లో గడుపుతున్నారని విమర్శ

మీకు ధాన్యం కొనే చేతగాక కేంద్రంపై విమర్శలా?.. కిషన్ రెడ్డి ఆగ్రహం

ఎక్కడా లేని సమస్య ఇక్కడే ఎందుకు?

రేషన్ బియ్యంలో మోసం



మార్పు పేరుతో దొంగ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ రైతాంగం పట్ల నిర్లక్ష్యంగా, నిస్సిగ్గుగా వ్యవహరిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దళారులు, రైస్ మిల్లర్ల చేతుల్లో చిక్కి రైతులు విలవిలలా డుతుంటే, మంత్రులు ఏసీ రూముల్లో గడుపుతున్నారని మండిపడ్డారు.ధాన్యం సేకరణలో రాష్ట్ర ప్రభుత్వ చేతకానితనాన్ని కేంద్రంపై నెట్టేయాలని చూస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. కేంద్రం ఎప్పుడూ తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాల కంటే మిగతా 2లో

## ముస్లింలనే బీజేపీ లక్ష్యంగా చేసుకుంటోంది



- రోడ్లపై నమాజ్ వద్దనుకుంటే.. : యోగి ఆదిత్యనాథ్‌కు అసదుద్దీన్ కౌంటర్
- పండుగలు, అజాన్, నమాజ్‌లపై అనవసర వివాదాలు సృష్టిస్తున్నారని విమర్శ
- హిందూ యాత్రల కోసం రోడ్లు మూస్తే తప్పులేదు కానీ నమాజ్‌కే అభ్యంతరమా? అని ప్రశ్న
- రంజాన్ సందర్భంగా మద్యం షాపులు మూసివేయాలని డిమాండ్

రోడ్లపై నమాజ్ వద్దని అంటే, అసలు రహదారులపై మతపరమైన మిగతా 2లో

## తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపుపై జూన్ 4న అఖిలపక్ష సమావేశం

**కార్యాచరణ రూపొందించండి**

- సచివాలయంలో కేకే కమిటీ తొలి సారి సమావేశం అయింది. ఉద్యమకారుల గుర్తింపుపై కీలక నిర్ణయం తీసుకుంది.
- తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల కుటుంబాలకు, క్షేత్రస్థాయిలో పోరాడిన ఉద్యమకారులకు సముచిత గౌరవం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేగంగా వేస్తోంది.



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల కుటుంబాలకు, క్షేత్రస్థాయిలో పోరాడిన ఉద్యమకారులకు సముచిత గౌరవం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేగంగా వేస్తోంది. ఇందులో భాగంగా ప్రభుత్వం కే.కేశవరావు నేతృత్వంలో మిగతా 2లో

## రాష్ట్రంలో 33 జిల్లాలు ఉంటే ముగ్గురే డీఈవోలు

**విద్యావ్యవస్థను ప్రభుత్వం గాలికి వదిలేసింది**

- పథకం పేరు మార్చుకోండి
- కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా గాలికి వదిలేసిందని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్ రావు అన్నారు.
- రాష్ట్రంలో 33 జిల్లాలు ఉంటే కేవలం ముగ్గురే రెగ్యులర్ డీఈఓలు ఉండగా 30 చోట్ల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు.



కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా గాలికి వదిలేసిందని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్ రావు అన్నారు. మిగతా 2లో

## రాష్ట్రంలో ఏ పార్టీ కూడా ఎస్ఐఆర్ పై రాజకీయాలు చేయకండి



- ఎస్ఐఆర్ అనేది ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మొదలుపెట్టిన చట్టబద్ధమైన ప్రక్రియ అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు
- దీంతో కేంద్ర ప్రభుత్వానికి, బీజేపీకి ఎలాంటి సంబంధం లేదని చెప్పారు
- గతంలో కూడా దేశంలో పదిసార్లు ఎస్ఐఆర్ జరిగిందని చెప్పారు.

ఎస్ఐఆర్ అనేది ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మొదలుపెట్టిన చట్టబద్ధమైన ప్రక్రియ అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వానికి, మిగతా 2లో

## ఎన్నికలకు ముందేమో డిక్లరేషన్ల వరద.. ఇప్పుడు నోరు తెరిస్తే బురద

- కరెంటు కూడా సరిగా ఇవ్వడం లేదని విమర్శ
- 2028లో మన ప్రభుత్వమే వస్తుంది..
- తెలంగాణలో అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ సెగలు మరింత రాజుకున్నాయి.
- ముషీరాబాద్ నియోజకవర్గంలో నిర్వహించిన బీఆర్ఎస్ మెంబర్‌షిప్ డ్రైవ్‌లో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని, కాంగ్రెస్ ప్రభుత్వంపై తనదైన శైలిలో విమర్శల జడివాన కురిపించారు
- ఎన్నికల ముందు కాంగ్రెస్ నేతలు మాట్లాడిన మాటలను గుర్తుచేస్తూ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.
- "కాంగ్రెస్ వస్తే రైతుబంధు నిలిచిపోతుందని గతంలో కేసీఆర్ చెబితే.. 'మేమేమన్నా దీవానాగాళ్లమా.. మాకు ధిమాక్ లేదా' అని ఒకాయన మాట్లాడారు.
- మరి ఇవాళ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటుతున్నా, ఇప్పటికే నాలుగుసార్లు రైతుబంధును ఎగ్గొట్టారు.

**నాలుగు సార్లు రైతుబంధు ఎగ్గొట్టారు: కేటీఆర్**

**ముషీరాబాద్ బీఆర్ఎస్ మెంబర్‌షిప్ డ్రైవ్‌లో పాల్గొన్న కేటీఆర్**

**గ్రామాల్లో జనాలు కాంగ్రెస్ ను దారుణంగా తిడుతున్నారని వ్యాఖ్య**



ముషీరాబాద్ నియోజక వర్గంలో నిర్వహి ంచిన బీఆర్ఎస్ మెంబర్‌షిప్ డ్రైవ్‌లో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని, కాంగ్రెస్ ప్రభుత్వంపై తనదైన శైలిలో విమర్శల జడివాన కురిపించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నేతలు మాట్లాడిన మాటలను గుర్తుచేస్తూ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "కాంగ్రెస్ తెలంగాణలో అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ సెగలు మరింత రాజుకున్నాయి. వస్తే రైతుబంధు నిలిచిపోతుందని గతంలో కేసీఆర్ చెబితే.. 'మేమేమన్నా దీవానాగాళ్లమా.. మిగతా 2లో

## బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామాలో బాల్క సుమన్ బలయ్యాడు



- బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామాలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ బలయ్యాడని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు.
- ఇటీవల కాలంలో బీఆర్ఎస్ నాయకులు వాడుతున్న భాష, చేస్తున్న వివాదాస్పద వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు.
- బీఆర్ఎస్ అగ్రనాయకత్వం అనుసరిస్తున్న రాజకీయ శైలిపై, వారి అణచివేత ధోరణిపై నిప్పులు చెరిగారు.

బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామాలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ బలయ్యాడని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. మిగతా 2లో

## ఇండియా ఒక 'పవర్ ఫుల్' కంట్రీ

పీట్ హెగ్సెత్ ప్రశంసించారు. సింగపూర్‌లో శనివారం జరిగిన 'షాంగ్రి-లా డైలాగ్' సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఆసియాలోనే అతిపెద్ద రక్షణ, భద్రతా వేదిక అయిన ఈ సదస్సులో హెగ్సెత్ మాట్లాడుతూ, భారత్ తన సైన్యాన్ని వేగంగా ఆధునికీకరించుకుంటోందని అన్నారు. "ఉన్నత స్థాయి సైనిక కార్యకలాపాలను నిర్వహించేందుకు భారత్ భారీ పారిశ్రామిక, లాజిస్టిక్స్ సామర్థ్యాలను నిర్మించుకుంటోంది. దక్షిణాసియాలో, ప్రాంతీయ సమతుల్యతను కాపాడటంలో భారత్ ఒక కీలక శక్తి. శక్తివంతమైన భారత్ తన సొంత ప్రయోజనాల కోసం పనిచేయడంతో పాటు, ఈ ప్రాంతంలో బలాల సమతుల్యతను కాపాడాలనే మా ఉమ్మడి లక్ష్యాన్ని ముందుకు తీసుకెళుతోంది" అని ఆయన స్పష్టం చేశారు.అమెరికా-భారత్ మధ్య పెరుగుతున్న రక్షణ సహకారాన్ని, ముఖ్యంగా సైనిక సామర్థ్యాలను పెంచేందుకు ఉద్దేశించిన సంయుక్త కార్యక్రమాలను ఆయన కొనియాడారు. ఈ ప్రాంతంలో చైనా సైనిక విస్తరణపై ఆందోళన వ్యక్తం చేసిన హెగ్సెత్, మిత్రదేశాలు భద్రతా బాధ్యతల్లో మరింత పాలుపంచుకోవాలని, రక్షణ వ్యయాన్ని పెంచుకోవాలని పిలుపునిచ్చారు. కొన్ని దేశాలు తమ జీడీపీలో 3.5 శాతం రక్షణకు కేటాయించాలని ఆయన సూచించారు.ఇరాన్ వంటి ఇతర అంతర్జాతీయ అంశాలపై దృష్టి సారించినప్పటికీ, ఇండో-పసిఫిక్ ప్రాంతంపై అమెరికాకు ఉన్న ప్రాధాన్యం తగ్గలేదని ఆయన స్పష్టం చేశారు. 2025లో భారత్-అమెరికా దేశాల మధ్య కుదిరిన పదేళ్ల రక్షణ ఒప్పందం పునాదిగా ఈ సహకారం మరింత బలపడుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## రాజస్థాన్‌లో ఇసుక తుపాను బీభత్సం..

పగటిపూటే ఒక్కసారిగా చీకట్లు ముసురుకోవడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. ముఖ్యంగా పశ్చిమ రాజస్థాన్‌లోని చురు, బీకనీర్, హనుమాన్‌గఢ్, గంగానగర్ జిల్లాలపై ఈ తుపాను ప్రభావం తీవ్రంగా చూపింది. చురూ పరిసర ప్రాంతాల్లో గంటకు 60 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో భీకరమైన ఈదురు గాలులు వీచాయి. భారీ ఎత్తున లేచిన ఇసుక మేఘాలు యావత్ ప్రాంతాన్నీ చుట్టేసిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.తీవ్రమైన ఇసుక తుపాను ముగిసిన వెంటనే వాతావరణం చల్లబడింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఎండ వేడిమితో అల్లాడుతున్న ప్రజలకు ఈ వర్షం తాత్కాలిక ఉపశమనం కలిగించినప్పటికీ, అంతకుముందు సంభవించిన ఇసుక తుపాను సృష్టించిన బీభత్సం వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. అంతకుముందు శుక్రవారం కూడా రాజధాని జైపూర్‌లో ఇలాంటి భీకర వాతావరణమే కనిపించింది. నిన్న ధోల్‌పూర్ జిల్లాలో అత్యధికంగా 5.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలో మారుతున్న ఈ వాతావరణ పరిస్థితులను భారత వాతావరణ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తోంది. జైపూర్‌లోని వాతావరణ కేంద్రం తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్‌లో ఈ తరహా ఇసుక తుఫానులు, ఈదురు గాలులతో కూడిన వాతావరణం మరో నాలుగైదు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## నన్ను జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందాలనుకుంటున్నారు

తనపై 250కి పైగా కేసులు పెట్టారని, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే తరహాలో వేధిస్తోందని అన్నారు.రాష్ట్రంలో ఎమర్జెన్సీ తరహా పాలన సాగుతోందని విమర్శించారు. సింగరేణిలో వందల కోట్ల రూపాయల అవినీతి జరుగుతోందని ఆరోపించారు. తాను చట్టాన్ని గౌరవిస్తానని, పోలీసుల విచారణకు పూర్తిగా సహకరిస్తానని చెబుతూనే, నేతలను విచారణ పేరుతో వేధించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని విమర్శించారు. తాను ఎక్కడకూ పారిపోలేదని, పార్టీ కార్యక్రమంలోనే ఉన్నానని తెలిపారు.బాల్క సుమన్ అరెస్టు చేసే సమయంలో హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ వద్ద శనివారం తీవ్ర ఉద్రిక్త వాతావరణం కనిపించింది. అరెస్టును బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకించడంతో పార్టీ కార్యాలయం వద్ద గందరగోళం ఏర్పడింది. బాల్క సుమన్ తెలంగాణ భవన్‌లో ఉన్నారనే సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అయితే, పోలీసులు లోపలికి వస్తుండగా బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో పోలీసులకు, కార్యకర్తలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం బీఆర్ఎస్ న్యాయవాదులతో చర్చలు జరిపిన పోలీసులు బాల్క సుమన్‌ను అరెస్ట్ చేస్తున్నట్లు తెలిపారు

## ముస్లింలనే బీజేపీ లక్ష్యంగా చేసుకుంటోంది

అన్ని కార్యక్రమాలను నిషేధించాలని మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కేవలం ముస్లింలనే లక్ష్యంగా చేసుకుని వివాదాలు సృష్టిస్తోందని ఆరోపించారు. ప్రత్యేకించి ముస్లింల పండుగలు, అజాన్, నమాజ్‌ల చుట్టూ ఉద్దేశపూర్వకంగా సమస్యలను సృష్టిస్తూ ముస్లిం సమాజాన్ని ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన విమర్శించారు.శుక్రవారం జరిగిన ఒక ఈద్ మిలాప్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రోడ్లపై నమాజ్ అంశంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ చేసిన వ్యాఖ్యలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. ప్రజారవాణాకు అంతరాయం కలిగిస్తూ బహిరంగ రోడ్లపై నమాజ్ ఆమోదయోగ్యం కాదని ఇటీవల యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఓవైసీ మాట్లాడారు. "ఉత్తరాఖండ్ నుంచి ఢిల్లీ వరకు జరిగే మతపరమైన యాత్రల కోసం రోడ్లను బ్లాక్ చేసి టెంట్లు వేసినప్పుడు ఎవరికీ అభ్యంతరం ఉండదు. కానీ, ముస్లింలు కేవలం శుక్రవారం లేదా పండుగ రోజుల్లో అప్పుడప్పుడు రోడ్లపై నమాజ్ చేస్తేనే సమస్యగా చూస్తున్నారు" అని ఆయన అన్నారు. హిందూ పండుగల సమయంలో మాంసం, గుడ్ల అమ్మకాలపై ఆంక్షలు విధించడాన్ని కూడా తప్పుబట్టారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 మత స్వేచ్ఛను ప్రస్తావిస్తూ, ఇదే పద్ధతి పాటించదలిస్తే రంజాన్ మాసం 30 రోజుల పాటు మద్యం దుకాణాలను మూసివేయాలని ఆయన డిమాండ్ చేశారు. టీవీ చర్చలు, మీడియా నిఘా కారణంగా యువత మరింత ఎక్కువగా మసీదులకు వచ్చి ప్రార్థనలు చేస్తున్నారని పేర్కొన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా మసీదుల నుంచే ఫత్వాలు జారీ చేసి పోరాడిన అల్లామా ఫజల్ ఎ హక్ ఖైరబాదీ వంటి ఇస్లామిక్ పండితుల త్యాగాలను ఆయన గుర్తుచేశారు

## రాష్ట్రంలో ఏ పార్టీ కూడా ఎస్ఐఆర్ పై రాజకీయాలు చేయకండి

బీజేపీకి ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. గతంలో కూడా దేశంలో పదిసార్లు ఎస్ఐఆర్ జరిగిందని చెప్పారు. ఇప్పటి వరకు దేశంలో 57వేల కోట్ల ఓటర్లను ప్రక్షాళన చేశారన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తమ పార్టీ నుండి బూత్ ఏజెంట్ లను నియమిస్తామని చెబుతున్నారని దానిని స్వాగతిస్తున్నామని అన్నారు. కానీ బెంగాల్ లో మమతా బెనర్జీ ఓటమికి కారణం ఎస్ఐఆర్ అని చెప్పడాన్ని ఖండిస్తున్నామన్నారు.ఎస్ఐఆర్ రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని సుప్రీంకోర్టే చెప్పిందన్నారు. కాబట్టి రాష్ట్రంలో బీఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్ ఎస్ఐఆర్ రాజకీయాలు చేయవద్దని చెప్పారు. అదే విధంగా హైదరాబాద్ లో చాలా మది రోహింగ్యాలు, బంగ్లాదేశీయులు ఉన్నారని వారిని ఎస్ఐఆర్ పరిధిలోకి రాకుండా ఉండే ప్రయత్నం భారతీయ జనతాపార్టీ చేస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వ్యాఖ్యానించారు. రైతులకు గొనె సంచులు కూడా సప్లై చేయడం లేదని, రైతుల గురించి రాష్ట్ర ప్రభుత్వానికి శ్రద్ధ లేదని విమర్శించారు. ఇంకా కూడా కొనుగోలు సెంటర్‌లోనే ధాన్యం ఉందని అన్నారు.

## బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామాలో బాల్క సుమన్ బలయ్యాడు

ఇటీవల కాలంలో బీఆర్ఎస్ నాయకులు వాడుతున్న భాష, చేస్తున్న వివాదాస్పద వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. బీఆర్ఎస్ అగ్రనాయకత్వం అనుసరిస్తున్న రాజకీయ శైలిపై, వారి అణచివేత ధోరణిపై నిప్పులు చెరిగారు.ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ.. 'బాల్క సుమన్‌తో ఎవరు మాట్లాడించారో కూడా తెలియాలి. పట్టాలు కోయాలని, దాడులు చేయాలని పిలుపునివ్వడం పూర్తిగా బీఆర్ఎస్ సంస్కృతి. ఇది ముమ్మాటికీ కేసీఆర్ నైజం. ఆయనకు తెలిసిన రాజకీయ నీతి ఇదే. కేసీఆర్ తనకు తెలిసిన కుటిల రాజకీయాన్నే కొడుకు కేటీఆర్‌కు నేర్పించారు. కేటీఆర్ తనకు తెలిసిన ఆ నీతినే బాల్క సుమన్‌కు నూరిపోశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ తప్పులు చేసి, దాన్ని ప్రశ్నిస్తే జై తెలంగాణ అంటారు. ఫార్ములా రేస్ నిధుల దుర్వినియోగంపై విచారణకు వెళ్తూ కూడా కేటీఆర్ జై తెలంగాణ అంటారు. తప్పులు చేసి వాటిని గొప్పగా చెప్పుకోవడం బీఆర్ఎస్ నేతలకే చెల్లింది. ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగ సంఘాలు, చివరకు రైతులను కూడా రెచ్చగొట్టడమే ఏకైక ఎజెండాగా పెట్టుకున్న బీఆర్ఎస్ నాయకులు.. అధికారం కోసం ఎంతకైనా తెగిస్తారు. సుమన్‌తో మాట్లాడించింది ఎవరో పోలీస్ అధికారులు విచారణ చేయాలి.' అని అన్నారు.

### విశాఖకు రూ. 1,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు మంజూరయ్యాయి: శ్రీభరత్

కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించేందుకు 'దిశ' సమావేశం ఒక అద్భుతమైన వేదికగా నిలుస్తోందని విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ అన్నారు. విశాఖలో నిర్వహించిన దిశ సమావేశంలో 33 విభాగాలకు చెందిన అధికారులతో కలిసి పలు అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు ఆయన వెల్లడించారు.అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్న విశాఖను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద నగరానికి రూ.1,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు మంజూరైనట్లు శ్రీభరత్ ప్రకటించారు. ఇందులో భాగంగా మధురవాడ జోన్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సరఫరా, నగర నీటి పంపిణీ వ్యవస్థ బలోపేతం వంటి కీలక పనులను చేపట్టబోతున్నట్లు తెలిపారు.

# తెలంగాణ ఆవిర్భావ వేడుకల సమయం మార్పు

తలపెట్టిన రాష్ట్ర అవతరణ ఉత్సవాలను ఉదయం 8.30 గంటలకే ప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఉదయం 8.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ ఉత్సవాల్లో జాతీయ పతాకావిష్కరణతో పాటు అన్ని రకాల అధికారిక అవతరణ కార్యక్రమాలను కేవలం గంటన్నర వ్యవధిలోనే (ఉదయం 10 గంటల కల్లా) పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఎండలు ముదరక ముందే వేడుకలను ముగించడం ద్వారా ఎవరికీ ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా పగటి ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్న నేపథ్యంలో పరేడ్ గ్రౌండ్స్ వేడుకలకు హాజరయ్యే అతిథులకు, ప్రజలకు ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు గాదె వెంకటరెడ్డి (85) మరణం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా వయోభారంతో కూడిన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కన్నుమూశారు. ఆయన మృతి పట్ల రేవంత్ రెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.గాదె వెంకటరెడ్డి రాజకీయాల్లో అత్యంత సౌమ్యుడు, సహనశీలిగా పేరుగాంచారని, ఆయన హయాంలో ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టారని రేవంత్ కొనియాడారు. ఉమ్మడి రాష్ట్ర శాసనసభకు ఐదుసార్లు ప్రాతినిధ్యం వహించిన ఆయన, మంత్రిగా వివిధ శాఖలను సమర్థవంతంగా నిర్వహించారని గుర్తుచేసుకున్నారు. రాజకీయాల్లో ఆయన లేని లోటు తీర్చలేనిదని సీఎం పేర్కొన్నారు.1940 జులై 10న ప్రకాశం జిల్లా పావులూరులో జన్మించిన గాదె వెంకటరెడ్డి న్యాయశాస్త్రం అభ్యసించారు. ప్రజాసేవపై ఉన్న ఆసక్తితో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు. 1967లో పర్చూరు నియోజకవర్గం నుండి తన 27వ ఏటనే తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఆ తర్వాత 1991 (ఉప ఎన్నిక), 1994లో పర్చూరు నుండి, అలాగే 2004, 2009లలో బాపట్ల నియోజకవర్గం నుండి శాసనసభ్యుడిగా విజయం సాధించారు.ఉమ్మడి ఏపీలో అగ్ర నేతలైన నేదురుమల్లి జనార్ధనరెడ్డి, కోట్ల విజయభాస్కరరెడ్డి, వైఎస్ రాజశేఖరరెడ్డి, కొణిజేటి రోశయ్యల మంత్రివర్గాల్లో దేవాదాయ శాఖతో పాటు పలు కీలక శాఖల మంత్రిగా ఆయన సమర్థవంతంగా సేవలందించారు. కాంగ్రెస్ తర్వాత ఆయన తెలుగుదేశం పార్టీ, వైసీపీలలో కూడా కొనసాగారు. ఒక విలువలతో కూడిన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానాన్ని ముగించి నిష్క్రమించిన గాదె వెంకటరెడ్డి మృతి పట్ల రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు రాజకీయ, సామాజిక రంగాల ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.'పార్టీ కోసం అందరూ పనిచేయాల్సిందే. కార్పొరేషన్ చైర్మన్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మంత్రులతో సహా. నాకు కూడా మినహాయింపు ఇవ్వొద్దు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)పై అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నియమించిన ఇన్‌చార్జీలతో సమన్వయంతో పనిచేయాలి. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలతో మమేకం కావాలి. నా అసెంబ్లీ నియోజకవర్గాన్ని వేరే వారికి అప్పగించండి. నాకు ఏదైనా ఇతర అసెంబ్లీ నియోజకవర్గ బాధ్యతలు ఇవ్వండి. నేనే వెళ్తా. ఆ నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలతో సమావేశమవుతా. వారితో కలిసి ఎస్ఐఆర్ విషయంలో పార్టీ అప్పగించిన బాధ్యతలను నిర్వర్తిస్తా..' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు 45 లక్షల పార్టీ సభ్యత్వం చేర్పించామని, పార్టీ సభ్యులు ఒక్కొక్కరు ఇంకో ఓటు వేయించడంతో పార్టీ అధికారంలోకి వచ్?చిందని చెప్పారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు గెలవాలని, ఇందుకోసం కనీసం కోటి ఓట్లు రావాల్సి ఉంటుందని అన్నారు. అలా రావాలంటే పార్టీకి సంబంధించిన ఒక్క ఓటు కూడా ఎస్ఐఆర్ ద్వారా పోకుండా ఉండాలని, ఇందుకు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇన్‌చార్జిలుగా ఉన్న నేతలు, మంత్రులతో సహా అందరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ బి. మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం ఇందిరాభవన్‌లో జరిగిన రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ), అడ్వైజరీ కమిటీ సమావేశాల్లో ముఖ్యమంత్రి మాట్లాడారు. 'ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని తేలిగ్గా తీసుకోవద్దు. ఈ కార్యక్రమంపై పార్టీ పక్షాన అవగాహన పెంచుకోవాలి. ఎస్ఐఆర్ కారణంగా వలసదారుల ఓట్లకు ఇబ్బంది రావచ్చు. వారి ఓట్లు పోకుండా చూడాలి. లంబాడీ, ఆదివాసీ, మైనార్టీ, దళిత, మహిళా ఓట్ల విషయంలో సమస్యలు రావచ్చు. ఈ సమస్యల పరిష్కారమెలా అన్న దానిపై బూత్‌స్థాయి కార్యకర్తలకు అవగాహన కల్పించాలి. గతంలో పార్టీ డిజిటల్ సభ్యత్వం చేర్పించిన వారికి ఈ విషయంలో కీలక బాధ్యతలు అప్పగించాలి.ఎస్ఐఆర్ కోసం 119 అసెంబ్లీ నియోజకవర్గాలు, 17లోక్‌సభ నియోజకవర్గాలకు ఇన్‌చార్జులను నియమించాలి. అసెంబ్లీ ఇన్‌చార్జులు తప్పనిసరిగా నియోజకవర్గాల్లో ఉండాల్సిందే. వారు సరిగా పనిచేస్తేనే ఓట్లు పోకుండా ఉంటాయి. రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలకు హైదరాబాద్‌లోని నియోజకవర్గాల బాధ్యతలు అప్పగించాలి. హైదరాబాద్ నగర పరిధిలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించాలి. మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్లస్టర్ వారీ సమావేశాలు నిర్వహించాలి..' అని సీఎం సూచించారు. కొందరు పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీల పనితీరుపై ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ కేడర్ పూర్తిగా సోషల్ మీడియా వారియర్లుగా మారిపోయి పనిచేసింది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు మనం సోషల్ మీడియాలో వీక్ అయ్యాం. కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు జమీందార్లు అయ్యారు. సోషల్ మీడియాలో తమ వ్యక్తిగత ప్రచారం తప్ప పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రచారం చేయనివ్వడం లేదు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు రీచ్ కావడం లేదు. ఎమ్మెల్యేలు పాల్గొన్న కార్యక్రమాలు, ఎంపీలు కొబ్బరికాయలు కొట్టిన కార్యక్రమాలే సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. పార్టీ కోసం ఎలాంటి ప్రచారం జరగడం లేదు. పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలకు సోషల్ మీడియాలో శిక్షణ ఇవ్వాలి. నేతలు ఈ తీరును సరిచేసుకోవాలి. నేతలు కార్యకర్తల వద్దకు వెళితేనే, కార్యకర్తలు బూత్‌స్థాయిలో ఓటరు వద్దకు వెళ్తారన్న విషయాన్ని గమనించాలి. జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు కూడా కార్యకర్తల వద్దకు వెళ్లి కలవాలి. నేను కూడా 10 రోజులకోసారి క్షేత్రస్థాయికి వెళ్లి పార్టీ కార్యకర్తలను కలుస్తా. నెలలో మూడు రోజులు పార్టీకి కేటాయిస్తా. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లందరూ కార్యకర్తలకు అందుబాటులో ఉండాలి..' అని సీఎం చెప్పారు. పలువురు మంత్రులు, పార్టీ నేతలు మాట్లాడుతూ ఎస్ఐఆర్‌తో పాటు పార్టీ నిర్మాణంపై పలు సూచనలు చేశారు.

# ఎన్నికలకు ముందేమో డిక్లరేషన్ల వరద.. ఇప్పుడు నోరు తెరిస్తే బురద

మాకు ధిమాక్ లేదా' అని ఒకాయన మాట్లాడారు. మరి ఇవాళ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటుతున్నా, ఇప్పటికే నాలుగుసార్లు రైతుబంధును ఎగ్గొట్టారు. మరి ఇప్పుడు నిన్ను దీవానాగాడు అంటే తప్పా? ధిమాక్ లేనోడు అంటే తప్పా?" అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. ప్రస్తుతం గ్రామాల్లో ప్రజలు తాను తిట్టిన తిట్ల కంటే ఎక్కువగా కాంగ్రెస్ నేతలను తిడుతున్నారని, ఎక్కడైనా దొరికితే తన్నేలా ఉన్నారని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో వడ్లు కొనడం లేదని, యూరియా ఇవ్వడం లేదని మండిపడ్డారు. రైతులు కష్టపడి పంట పండిద్దామంటే అటు రైతుబంధు వేయడం లేదని, ఇటు కరెంట్ కూడా సరిగ్గా ఇవ్వడం లేదని, గ్రామాల్లో రైతులు చెప్పలేని గోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో పొరపాటున కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన జిల్లాల ప్రజలంతా ఇవాళ తిరుగుబాటు మూడ్‌లో ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వస్తాయా.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎప్పుడెప్పుడు తరిమికొడదామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.ఇందిరా పార్క్ వద్ద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ధర్నా కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రేవంత్ రెడ్డి కాంట్రాక్టర్లను చేస్తా అన్నడు రేవంత్ రెడ్డి. చేవెళ్లలో ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్‌లో 18 శాతం ఎస్సీలకు, 12 శాతం ఎస్టీలకు.. మొత్తం 30 శాతం ప్రభుత్వం కాంట్రాక్టుల్లో మీకే ఇస్తా అని చెప్పి గద్దెనెక్కిండు. కామారెడ్డిలో ప్రభుత్వ కాంట్రాక్టులలో బీసీలకు 42 శాతం వాటా అని చెప్పిండు. అంటే మొత్తం 72 శాతం వాటా.. ఈ రెండున్నరేళ్లలో రూపాయి టెండరు పిలిస్తే 72 పైసలు మొత్తం ఎస్సీ, ఎస్టీ, బీసీలకే రావాలి. రేవంత్ రెడ్డి వచ్చాక 4 లక్షల కోట్లు అప్పు చేసిండు.. 4 లక్షల కోట్ల అప్పులో మొత్తం నాలుగు రూపాలన్నా బీసీ,ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్టర్లకు ఇచ్చినవా.. చెప్పే దమ్ముందా..? శ్వేత పత్రం ఇచ్చి దమ్ముందా..? అని ప్రశ్నించారు.తెల్లారి లేస్తే నోటికొచ్చిన సొల్లు వాగుడు.. నోటికొచ్చిన పనికిమాలిన మాటలు.. ఎన్నికలకు ముందేమో డిక్లరేషన్ల వరద.. ఇప్పుడు నోరు తెరిస్తే బురద.. అది తప్ప ఏం లేదు..బూతులు, బురద తప్ప ఒక్కటంటే ఒక్క పనిచేసిండా.. ఆలోచన చేయండన్నారు కేటీఆర్. కేసీఆర్ ఏమో అధికారులకు మీరు రొటీన్ ఫైళ్లు నా దగ్గరకు తీసుకురాకండి..చిన్న స్థాయిలో ఉండే చిన్న కాంట్రాక్టర్లను ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను కాపాడండి.. పైకి తీసుకురండి అని ఆయన అప్పజెప్తే నువ్వు పెద్ద పెద్ద మాటలు చెప్పి వచ్చి ఎవరికి ఇస్తున్నవ్ ఇయ్యాళ్ల కాంట్రాక్టులు...? అని కేటీఆర్ ప్రశ్నించారు.ఇవాళ కాంట్రాక్టులు ఇస్తున్నది కేవలం ఇద్దరికే.. ఈ రాష్ట్రంలో కాంట్రాక్టులు వస్తున్నయంటే రేవంత్ రెడ్డి బావమరిదికి .. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొడుకుకు.. తప్ప ఇంకో వేరే మనిషికి వచ్చిందా..? వేరే ఏ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సోదరుడికి వచ్చిందా.. మీరు ఆలోచన చేయాలన్నారు. మరి వాళ్లకే ఎందుకొస్తన్నయ్.. వాళ్లకు మాత్రమే కాదు. బీజేపీ వాళ్లకు కూడా వస్తున్నయ్. మన తెలంగాణలో కాంట్రాక్టులు బీజేపీ ఎంపీలకు కూడా వస్తున్నయ్. కేసీఆర్ ఉన్నన్ని రోజులు ఒక్క బీజేపీ ఎంపీకి కాంట్రాక్టులు రాలేదు. కానీ ఇయ్యాళ రేవంత్ రెడ్డి వచ్చినంక యంగ్ ఇండియా స్కూల్స్ అని పెడితే ఒక్క ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీకి కాంట్రాక్టు రాలే . కానీ బీజేపీ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డికి మాత్రం బ్రహ్మాండంగా వచ్చినయ్. అట్లాగే రేవంత్ రెడ్డి రోడ్ల టెండర్లు పిలిస్తే ఒక్క బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సోదరుడికి రాదు.. కానీ బీజేపీ ఎంపీ సీఎం రమేశ్‌కు మాత్రం రూ.1300 కోట్ల కాంట్రాక్టు వస్తదని మండిపడ్డారు.ఢిల్లీకి డబ్బులు పంపకపోతే సీటు గాయబ్.. అందరికీ తెలుసు.. మీకు.. నాకు.. వాళ్ల మంత్రులకు కూడా తెలుసు. సరే గద్దెనెక్కిండు నూరు రోజుల్లో ఆరు గ్యారంటీలు అన్నడు. ప్రతీ సంవత్సరం ఒక్కో పేద కుటుంబానికి రెండున్నర లక్షలు రూపాయలిస్తా అన్నడు.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తా అన్నడు. మరి నూరు రోజులంటివి.. ఇన్ని కథలు చెప్తివి రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ప్రశ్నించారు.రాష్ట్రంలో మక్కలు, వడ్లు కొనుగోలు కాక రైతులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, ఇవాళ ఏ ఒక్క ఊరికైనా కాంగ్రెస్ వాళ్లు వెళ్లే ధైర్యం ఉందా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఎలక్షన్లు ఎప్పుడు వస్తాయా, ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రుకాల్చి వాతపెట్టి, బొంద పెట్టాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. మైనర్ బాలికకు అన్యాయం జరిగితే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వదిలిపెట్టకుండా ఎట్లా పోరాడారో, బడుగుల సమస్యలపై కూడా అలాగే పోరాడతామన్నారు. బడుగు వర్గాల సమస్యలపై అధికారులకు, మంత్రులకు వినతిపత్రాలు ఇవ్వాలని, ఒకవేళ వాళు ్ర వినకపోతే భవిష్యత్తులో జంతర్ మంతర్ లేదా ఢిల్లీ వేదికగానైనా పోరాడుతామన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపుపై జూన్ 4న అఖిలపక్ష సమావేశం

ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ ఈరోజు రాష్ట్ర సచివాలయంలో మొదటిసారిగా సమావేశమైంది. కేకే అధ్యక్షతన కమిటీ సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ ఎం.కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ ఎస్.రాములు నాయక్, మోతే శోభన్ రెడ్డి, సంబంధిత ఉన్నతాధికారులతో జరిపిన ఈ సమావేశంలో విధి విధానాలు, ఉద్యమకారుల సమాచార సేకరణ తదితర అంశాలపై చర్చించారు. జూన్ 4వ తేదీన అన్ని పార్టీల ప్రతినిధులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు, సలహాలు స్వీకరించాలని ఈ సందర్భంగా కమిటీ నిర్ణయించింది.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనాడు ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న వారందరిని గుర్తించి ప్రభుత్వం సముచితంగా గౌరవించాలనేది ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ కె.కేశవరావు తెలిపారు. అమరవీరుల కుటుంబాలు, తెలంగాణ ఉద్యమం తొలి, మలి దశలలో క్షేత్రస్థాయిలో ఉద్యమంలో పాల్గొన్న వారి వివరాలు సేకరించి పారదర్శకంగా అర్హుల జాబితా తయారీకి తగు కార్యాచరణ రూపొందించాలని అధికారులను కమిటీ ఆదేశించింది. ఉద్యమకారుల గుర్తింపు ప్రమాణాలు, జైలు శిక్షలు అనుభవించిన వారు, పలు పోలీస్ కేసుల నమోదు, ఉద్యమంలో పాల్గొన్న మేధావులు, కళాకారులు, రచయితలు, ఉద్యోగులు, జర్నలిస్టులు, అడ్వకేట్?లు, విద్యార్థులు, ఆర్టీసీ కార్మికులు, సింగరేణి కార్మికులు, వారందరిని గుర్తించి, సముచితంగా గౌరవించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

గుర్తింపు అందేలా సిఫార్సులు:

తెలంగాణ రాష్ట్ర సాధనలో విశేష కృషి చేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం తరపున తగిన గౌరవం, గుర్తింపు అందేలా సిఫార్సులు చేయాలని కమిటీ నిర్ణయించింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని, సమాచార సేకరణలో ఎటువంటి విమర్శలకు తావు లేకుండా ఉద్యమంలో పాల్గొన్న వారందరిని గుర్తించి సముచితంగా గౌరవించాలని ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొన్నం తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్, హోం శాఖ ముఖ్యకార్యదర్శి శిఖా గోయల్, జి.ఎ.డి కార్యదర్శి రఘునందన్ రావు, జి.ఎ.డి ప్రోటోకాల్ డైరెక్టర్ హరీష్, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహా రెడ్డి, న్యాయ శాఖ కార్యదర్శి పాపి రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. శుక్రవారం అమరావతిలో పాత్రికేయులతో మాట్లాడిన ఆమె, మహిళలను కేవలం ఓటర్లుగానే కాకుండా, సమాజ నిర్మాణంలో కీలక భాగస్వాములు, నిర్ణయాధికారులు, నాయకత్వ శక్తిగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో తెలుగుదేశం పార్టీ నిరంతరం పనిచేస్తోందని తెలిపారు.భారతీయ సంస్కృతిలో మహిళలకు అత్యున్నత స్థానం ఉన్నప్పటికీ, ఒక దశలో మహిళలను వంటింటికే పరిమితం చేయాలనే సంకుచిత భావజాలం సమాజంలో పెరిగిందని ఆమె పేర్కొన్నారు.


# రాష్ట్రంలో 33 జిల్లాలు ఉంటే ముగ్గురే డీఈవోలు

సిద్దిపేట జిల్లా కేంద్రంలో విద్యాశాఖ అధికారి పదవి విరమణ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 33 జిల్లాలు ఉంటే కేవలం ముగ్గురే రెగ్యులర్ డీఈఓలు ఉండగా 30 చోట్ల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జడ్పీ సీఈఓలు, ఐఎఎస్ అధికారులకు డీఈఓ బాధ్యతలు అప్పగించడం వల్ల వారు విద్య పై పూర్తిస్థాయిలో దృష్టి సారించ లేకపోతున్నట్లు చెప్పారు. తక్షణమే రెగ్యులర్ డీఈఓలను నియమించాలని డిమాండ్ ఛేశారు. పాఠశాలల్లో స్కావెంజర్ల బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన మన ఊరు - మన బడి కార్యక్రమాన్ని అర్ధాంతరంగా నిలిపివేయడం సరికాదన్నారు. ఉపాధ్యాయులకు పెండింగ్ బకాయిలు, డీఏల సమస్యలతో పాటు, పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు బెనిఫిట్స్ ఎప్పుడు వస్తాయో తెలియని దుస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో 33 జిల్లాలు ఉంటే కేవలం ముగ్గురే రెగ్యులర్ డీఈఓలు ఉన్నారని మిగతా 30 చోట్ల పోస్టులు ఖాళీగా పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా గాలికి వదిలేసిందని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. అదనపు కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జడ్పీ సీఈఓలు, ఐఏఎస్ అధికారులకు డీఈఓ బాధ్యతలు అప్పగించడం వల్ల వారు విద్యపై పూర్తిస్థాయిలో దృష్టి సారించలేకపోతున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వం రెగ్యులర్ డీఈఓలను నియమించాలని డిమాండ్ చేశారు. ఇవాళ సిద్ధిపేటలో ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. రాజకీయ కక్షతో మన ఊరు - మన బడి కార్యక్రమాన్ని అర్ధాంతరంగా నిలిపివేసి బడుల అభివృద్ధిని కుంటుపరిచారని ధ్వజమెత్తారు.కావాలంటే పథకం పేరు మార్చుకోవాలి కానీ, బడుల అభివృద్ధిని ఆపొద్దని సూచించారు. కొత్తగా పాఠశాలల్లో ఒక్క గది కూడా కట్టే ప్రయత్నం చేయడం లేదని పాఠశాలల్లో స్కావెంజర్ల బిల్లులు గత ఏడాదివి నాలుగు నెలలు, ఈ ఏడాదివి నాలుగు నెలలు పెండింగ్‌లో ఉండటంతో ఆ భారం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులపై పడుతోందన్నారు. పెండింగ్ బిల్లులు, డీఏల సమస్యలతో పాటు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించకుండా ప్రభుత్వం ఉపాధ్యాయులను తీవ్ర ఆర్థిక క్షోభకు గురిచేస్తోందని దుయ్యబట్టారు.వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌కు కోత పెట్టేందుకే రేవంత్‌రెడ్డి సర్కార్.. 3 గంటలు చాలని ఈఆర్సీ ముందు కాంగ్రెస్ నేత, రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వ రైతు వ్యతిరేక ముఖాన్ని బట్టబయలు చేశాయి. అమెరికా వేదికగా రేవంత్‌రెడ్డి చెప్పిన మాటలను ఇప్పుడు అమలు చేసే దిశగా కుట్రలు జరుగుతున్నాయి" అని ఆయన శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం చేతకానితనాన్ని కేంద్రంపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారు

ఎక్కువ ధాన్యాన్ని సేకరిస్తోందని స్పష్టం చేశారు. 52.24 లక్షల మెట్రిక్ టన్నుల ఒప్పందానికి గాను, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 51 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించగలిగిందని గణాంకాలను వెల్లడించారు.ఇక్కడ పండే నాణ్యమైన సన్న బియ్యాన్ని ఎక్కువ ధరకు ఇతర రాష్ట్రాలకు అమ్ముకుంటూ, పేద ప్రజలకు మాత్రం ఇతర రాష్ట్రాల నుండి తెచ్చిన నాసిరకం బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కేవలం కమీషన్లు, భూ దందాలపైనే శ్రద్ధ పెడుతూ, రైతుల ఉసురు పోసుకుంటున్నాయని కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ధాన్యం కొనుగోలుకు కేంద్రం సహకరించడం లేదని అయినా రైతులకు ఇబ్బంది లేకుండా మేమే కొంటున్నామని ముఖ్యమంత్రి, మంత్రులు చేస్తున్న ఆరోపణకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ధాన్యం సేకరణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ ధాన్యం తీసుకోదన్నారు. ఇవాళ హైదరాబాద్?లో మీడియాతో మాట్లాడిన ఆయన రాష్ట్ర ప్రభుత్వ తీరు వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారని మీకు చేతగాక కేంద్రంపై విమర్శలా అని ప్రశ్నించారు.ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం వద్ సరైన ప్రణాళిక లేదని ప్రభుత్వం దృష్టంతా కమీషన్లు, కాంట్రాక్టులు, రియల్ ఎస్టేట్ పై ఉందని ఆరోపించారు. మేం యాత్ర చేసే వరకూ ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం స్పందించలేదన్నారు. ఈ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటోందని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడా లేని సమస్య కేవలం తెలంగాణలో మాత్రమే ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. పొరుగున ఉన్న ఏపీలో ప్రభుత్వం, అధికారులు సమన్వయం చేసుకుంటున్నారని చెప్పారు. గన్నీ బ్యాగులు సరఫరా చేయలేని దురదృష్టకర పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం ఉందని వీటిని ఓ ఆర్నెళ్ల ముందు వీటిని తెచ్చుకుంటే ఏం రోగం వచ్చిందని మండిపడ్డారు. ఇవాళ్టి వరకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కొనుగోలు కోటా పూర్తి కాలేదని అలాంటిది మమ్మల్ని విమర్శించే నైతిక బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎక్కడిదన్నారు.తెలంగాణలో ఉత్పత్తి అవుతున్న నాణ్యమైన సన్నబియ్యం ఇతర రాష్ట్రాలకు అక్రమంగా సరఫరా చేస్తూ అక్కడి నుంచి నాసిరకమైన సన్ని బియ్యం దిగుమతి చేసుకుంటున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. వాటినే రేషన్ కార్డు లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారని హాట్ కామెంట్స్ చేశారు. ఎవరి ఆశీస్సులతో ఇదంతా జరుగుతోందో తెలియాల్సిన అవసరం ఉందన్నారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న బియ్యంలో మోసం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి తమాషా అయిపోయిందని మాటకు ముందు కేంద్ర ప్రభుత్వాన్ని నిందించడమే పనిగా మారిందన్నారు. వీళ్లు మాత్రమే నీతిగా పని చేస్తారనే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రైతు డిస్కం అంశం తన దృష్టికి రాలేదన్నారు. రబీ సీజన్‌కు సబ్సిడీ ఎందకు ఇవ్వలేదని ప్రశ్నించారుకురిపించారు. ఆయన కర్ణాటకకు అందించిన సేవలను కొనియాడారు. సిద్ధరామయ్య రాజకీయ ప్రస్థా నం సామాజిక న్యాయానికి, పట్టుదలకు నిదర్శనమని అభివర్ణించారు .దేవుడు వరాలు లేదా శాపాలు ఇవ్వడని, కేవలం అవకాశాలు మాత్రమే ఇస్తాడని, వాటిని మనం ఎలా వాడుకుంటామనేదే ముఖ్యమని శివకుమార్ పేర్కొన్నారు. మైసూరులో ఓ సాధారణ గ్రామం నుంచి వచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎదిగిన సిద్ధరామయ్య జీవితం అందరికీ ఆదర్శమన్నారు. 2020లో తాను కేపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఆయన తనకు ఓ కొండలా అండగా నిలిచారని గుర్తు చేసుకున్నారు.

# ఇందిరమ్మ ఇల్లు సామూహిక గృహప్రవేశాలు



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )సిరికొండ మండల పరిధిలోని 24 గ్రామ పంచాయితీలలో ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం క్రింద నిర్మాణం పూర్తయిన గృహాల లబ్ధిదారులకు సామూహిక గృహప్రవేశ కార్యక్రమాలు తేదీ 01-06-2026 న తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గౌరవ జిల్లా కలెక్టర్ గారి సూచనల ద్వారా నిర్వహించబడును.ఈ కార్యక్రమాలు సంబంధిత గ్రామ పంచాయితీలకు కేటాయించిన ప్రత్యేక అధికారుల సమక్షంలో నిర్వహించబడనున్నందున, గౌరవ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి అధికారులు, ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా ఎంపీడీఓ మనోహర్ రెడ్డి కోరడమైనది.ముందస్తుగా చేసుకొని నిర్ణీత సమయానికి సిద్దంగా ఉండవలసినదిగా తెలియజేయడమైనది.మండల ప్రజలకు ఈ సమాచారాన్ని విస్తృతంగా చేరవేసి, కార్యక్రమాల విజయవంతానికి సహకరించవలసిందిగా పత్రికా మిత్రులను కోరడమైనది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి మనోహర్ రెడ్డి తెలిపారు

# పోచమ్మ ఆలయానికి పోటెత్తిన మహిళా భక్తులు.. ప్రత్యేక పూజలు



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )సిరికొండ మండల కేంద్రంలోని ప్రసిద్ధ పోచమ్మ ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఆదివారం మండల కేంద్రంలో అమ్మవారికి సాంప్రదాయబద్ధంగా నైవేద్యాలు (బోనాలు) సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ.. రాబోయే వర్షాకాలంలో పంటలకు ఎలాంటి పురుగులు ఆశించకుండా, దిగుబడి సమృద్ధిగా రావాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. అలాగే గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండేలా చల్లగా చూడాలని ఆ తల్లిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు

# సంక్షేమం - అభివృద్ధి రెండు కళ్లుగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది

**: తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి- 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేసి అండగా నిలిచాం- ఇందిరమ్మ ఇళ్ల రెండవ విడత జూన్ 1 నుంచి ప్రారంభం - రూ.5.20 కోట్లతో కొండాపురం--పొన్నెకల్లు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**



ఖమ్మం, ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముందుకు సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలం కొండాపురం గ్రామంలో రూ.5 కోట్ల 20 లక్షల వ్యయంతో పొన్నెకల్లు నుండి కొండాపురం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ లతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం ఎక్కడా వెనుకడుగు వేయడం లేదన్నారు. సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూనే రాష్ట్రవ్యాప్తంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ పనులు చేపడుతున్నామని తెలిపారు. రైతును రాజు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల మేర రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేశామని మంత్రి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి బాధ్యత ముగించుకుంటే, రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేస్తోందని చెప్పారు.సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్కు రూ.500 బోనస్ కూడా అందజేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి రెండేళ్లలోనే 72 వేల మంది నిరుద్యోగ యువతకు నియామక పత్రాలు అందించామని మంత్రి తెలిపారు. పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, కొత్త రేషన్ కార్డుల జారీ, రేషన్ కార్డు కలిగిన కుటుంబా లకు సన్న బియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ఇప్పటికే 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేశామని, ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నామని మంత్రి తెలిపారు. జూన్ 1వ తేదీ నుంచి ఇందిరమ్మ ఇళ్ల రెండవ విడత మంజూరు ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఈ దశలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేస్తామని వెల్లడించారు. ప్రతి నియోజకవర్గానికి 2 వేల ఇళ్లను కేటాయిస్తామని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి నాలుగు విడతల్లో రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో పక్కా గృహ నిర్మాణం చేపట్టేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన రహదారుల నిర్మాణం ద్వారా ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు.కొండాపురం--పొన్నెకల్లు బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత ఈ ప్రాంత ప్రజలకు మరింత సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థ అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, సర్పంచులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుల్ని కాపాడి చనిపోయిన యువకుడ

**- ఈత వచ్చినా నిలవని ప్రాణం**



హైదరాబాద్, నల్గొండ, నేటి శుభోదయ ::: ఈత బాగా వచ్చినా ముగ్గురు స్నేహితుల్ని కాపాడిన తర్వాత చేప వలకు చిక్కుకుని ఓ యువకుడు మరణించాడు. ఈ విషాద ఘటన అమెరికాలోని లూసియానాలో జరిగింది.తెలుగువాసి అయిన అనురూప్ రెడ్డి నీటి ప్రవాహంలో కొట్టుకుపోతున్న తన ఫ్రెండ్స్ ను కాపాడి విగతజీవిగా మారడంతో కుటుంబంలో, స్నేహితుల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. అతనికాలు చేపలు పట్టే వలలో చిక్కుకోవడమే మృతికి ప్రధాన కారణమైనట్లు అక్కడి పోలీస్ వర్గాలు, రెస్క్యూ బృందాలు తెలిపాయి. రెస్క్యూ టీమ్ అనురూప్ రెడ్డి మృతదేహాన్ని 20 అడుగుల లోతులో నుంచి బయటకు తీసింది. తెలంగాణ రాష్ట్రంలో గల నల్గొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన అనురూప్ రెడ్డి కుటుంబం ప్రస్తుతం హైదరాబాద్ లోని కవాడిగూడలో నివాసం ఉంటోంది. ఇటీవలే అనురూప్ నార్త్ టెక్సాస్ లో గ్రాడ్యుయేషన్ ను పూర్తి చేసుకున్నాడు. మే 29న తన ఫ్రెండ్స్ తో కలిసి టెక్సాస్, లూసియానా సరిహద్దుల్లో ఉన్న టొలెడో బెండ్ రిజర్వాయర్ కు పిక్ నిక్ కు వెళ్లాడు. అక్కడ సరదాగా గడుపుతున్న సమయంలో స్నేహితుడు నీటి ప్రవాహంలో కొట్టుకుపోగా వారిని కాపాడి అనురూప్ అనూహ్యరీతిలో మరణించాడు. దీంతో అతని బంధువులు, స్నేహితులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. అనురూప్ మరణవార్తతో కవాడిగూడలోని అతని నివాసంలో విషాదం అలుముకుంది. మృతదేహాన్ని స్వదేశానికి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# చదువుకు సంకెళ్లు! -ప్రైవేటు పాఠశాలలపై ప్రభుత్వ నిర్లక్ష్యం!

**-కలం పట్టాలన్న కళ నెరవేరాలన్న చదువుతోనే సాధ్యం! -హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అయిల్ శ్రీశైలం గౌడ్ నేటిశుభోదయ: తలకొండపల్లి:రంగారెడ్డి జిల్లాలోని ప్రైవేటు విద్యా సంస్థలో వెనకబడిన**




తరగతుల వర్గాల బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ,విద్యార్థులకు చదువు శాపంగా మారింది ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడి పేద విద్యార్థుల చేతులకు సంకెళ్లు వేస్తున్నాయి.హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అయిల్ శ్రీశైలం గౌడ్ మాట్లాడుతు...కలం పట్టాలన్న కళ నెరవేరాలన్నచదువుతోనే సాధ్యం అలాంటి తరుణంలోప్రైవేటు విద్యాసంస్థల ఫీజు నియంత్రణను అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాన్నిదే అంటూ గ్రామీణ పేద,మధ్యతరగతి ప్రజలకు ప్రైవేటు విద్య భారంగా మారింది తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు ప్రారంభం కానున్నాయి.ఇప్పటి నుంచే ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అడ్మిషన్ల పేరుతో హడావుడి చేస్తున్నాయి పేద విద్యార్థులకు భారంగా మారిన ప్రైవేటు విద్యపాఠశాలల్లో ప్రారంభమైన చేరికలు పుస్తకాలతో సహా అన్నీ కొనాల్సిందే ఇప్పటి నుంచే ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అడ్మిషన్ల పేరుతో హడావుడి చేస్తున్నాయి ఒక వైపు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రభుత్వం శిక్షణ తరగతులు నిర్వహిస్తుండగా ప్రైవేట్ స్కూళ్లలో మాత్రం అడ్మిషన్ల ప్రక్రియ వేగంగా కొనసా గుతోంది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికల కోసం బడిబాట కార్యక్రమం ప్రారంభించే లోపే వీలైనన్ని ఎక్కువగా అడ్మిషన్లు సేకరించాలనే లక్ష్యంతో ప్రయివేట్ యాజమాన్యాలు ఉన్నాయి అడ్మిషన్ టెస్ట్ల పేరుతో విద్యార్థులను చేర్చుకొనే కార్యక్రమం ప్రారంభించారు జూన్ 12 నుంచి పాఠశాలలు ప్రారంభం కానుండగా ఇప్పటి నుంచే విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల చదువు కోసం ఆర్థిక వనరులను సమకూర్చే విషయంలో దిక్కుతోచని పరిస్థితులలో ఉన్నారు పాఠశాలల విద్యార్థులకు అవసరమయ్యే వివిధ రకాలైన స్కూలుకు సంబంధించిన మెటీరియల్ ధరలు చుక్కలనంటుతున్నాయి.అనేక చోట్ల పాఠశాల ల్లో పుస్తకాలతో సహా విద్యార్థి ధరించే యూనిఫాం,బూట్లు, బెల్టుపై తమ పాఠశాల పేరే ఉండాలనే నిబంధన ఉండటంతో తల్లిదండ్రులు ధరలు ఎక్కువైనా కొనక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి కుటుంబంలో ఇద్దరు పాఠశాలకు వెళ్లే పిల్లలు ఉన్న చోట రూ.15 వేల నుంచి 20 వేల వరకు కేవలం స్కూల్ మెటీరియల్ కొనుగోలుకే వెచ్చించాల్సి వస్తుందని ప్రైవేటు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు యాజమాన్యాల వైఖరితో మధ్యతరగతి వర్గాల ప్రజల పై తీవ్ర భారం పడుతోంది ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలోనూ పూర్తి ఉచిత బోధన లభిస్తున్నప్పటి కీ చదువులో నాణ్యత ఉండదనే భావనతో అత్యధిక మంది అష్టకష్టాలు పడి తమ పిల్లలను ప్రైవేట్ స్కూ ళ్లలోనే చేర్పిస్తున్నారు విద్యార్థుల తల్లిదండ్రుల అవసరాన్ని అవకాశంగా మలుచుకుంటున్న కొన్ని పాఠశాలల యాజమాన్యాలు ఇష్టారీతిన అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారు ఫీజుల నియంత్రణపై ప్రభుత్వ పరంగా ఎలాంటి నియమ నిబంధనలు లేకపోవడంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు తమ ఇష్ట అనుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారు ఆంగ్ల మాధ్యమంలో ఎల్కేజీ అభ్యసించే విద్యార్థికి సంవత్సరానికి కనీసం రూ.15,000/- వేలు వసూలు చేస్తుండగా ప్రైమరీ తరగతుల స్కాలర్కు రూ. 20 వేల నుంచి 30,000/- వేలు వసూలు చేస్తున్నారు.దీంతో పాటు 2 నుండి 5, వేల రూపాయలు అడ్మిషన్ ఫీజు సైతం వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా నష్టపరుస్తున్నారు దీంతో పాటు కొన్ని పాఠశాలల్లో నోటు పుస్తకాలు, టెక్స్ట్ బుక్కులు, యూనిఫాంలు, టీ షర్ట్ లు అమ్ముతున్నారు.వేల రూపాయల్లో ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో విఫలమయ్యారు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా వందల సంఖ్యలో ప్రైవేట్ పాఠశాలలు ఉండగా చాలా వాటికి ఆటస్థలం లేకపోవడం తో విద్యార్థిని విద్యార్థులు క్రీడా నైపుణ్యాలను కోల్పోవడంతో పాటుగా వారి యొక్క మానసిక ఉల్లాసాని కూడా నశించి వేస్తున్నాయి రెండు మూడంతస్థుల్లో పాఠశాలలు నడుపుతూ విద్యార్థులను ప్లే స్కూళ్ల పేరిట పాఠశాలలు నిర్వహిస్తూ ప్రీ ప్రైమరి తరగతుల విద్యార్థులకు ఇరుకు గదిలో ఆట వస్తువులు ఏర్పాటు చేసి బంధిస్తున్నారు.2025-26 విద్యా సంవత్సరం ప్రారంభం కానుండగా ప్రైవేట్ స్కూళ్లలో ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలు అమలయ్యే విధంగా చర్యలు చేపట్టవలసిన బాధ్యత విద్యాశాఖ అధికారులపై ఉంది ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యను వ్యాపారంగా మార్చుకుంది ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలను ప్రైవేటు విద్యాసంస్థల గుర్తింపు మరియు ఉపాధ్యాయుల అర్హత ఆర్ టి ఏ 25% ఉచిత విద్య ఫీజుల నియంత్రణ విద్యార్థిని విద్యార్థుల యొక్క మౌలిక వసతులను భద్రతా సౌకర్యాలు పుస్తకాలు మరియు యూనిఫామ్ మొదలగు వాటిపైన ప్రభుత్వం తనిఖీలు నిర్వహించి ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలు ఉల్లంఘించిన ప్రైవేటు విద్యాసంస్థల పైన కఠినమైన చర్యలను తీసుకొని ఆ యొక్క విద్యాసంస్థ గుర్తింపును రద్దు చెయ్యాలని తెలిపారు.

# మత సామరస్యమే ప్రజా ప్రభుత్వ విధానం

**: తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**- అన్ని మతాల ఆత్మగౌరవం, సంస్కృతి పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**- గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలం అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం**

**- కూసుమంచి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం (గణపేశ్వరాలయం) పునర్నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**



ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ ::: మత సామరస్యమే ప్రజా ప్రభుత్వ విధానమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.కూసుమంచి మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం (గణపేశ్వరాలయం) పునర్నిర్మాణ,అభివృద్ధి పనులకు రూ.3 కోట్ల 30 లక్షల 50 వేల వ్యయంతో ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ లతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కొన్ని రాజకీయ పార్టీలు దేవుళ్లు, మతాల పేరుతో రాజకీయాలు చేస్తున్నాయని, అయితే ప్రజా ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ మత సామరస్యానికి ప్రతీకగా పనిచేస్తోందన్నారు.ప్రతి మతం యొక్క ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు అవసరమైన సహకారం అందిస్తున్నామని చెప్పారు. ఇటీవల సమ్మక్క- సారలమ్మ జాతరను అత్యంత ఘనంగా నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోందన్నారు. గత ప్రభుత్వం భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి వంద కోట్లు ఇస్తామని ప్రకటించినప్పటికీ ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని విమర్శించారు.ప్రస్తుత ముఖ్యమంత్రి భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి 350 కోట్లతో పనులకు శంకుస్థాపన చేశారని, మరో వారం నుంచి పది రోజుల్లో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. గోదావరి పుష్కరాల నాటికి యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భద్రాచలం ఆలయ పరిసర ప్రాంతాల్లో భూసేకరణ కోసం ఇప్పటికే 68 కోట్లు వ్యయం చేసినట్లు చెప్పారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి ప్రాంతాలు అన్ని దేవాలయాలు అభివృద్ధికి మొత్తం వెయ్యి కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. అందులో భాగంగానే గణపేశ్వరాలయం అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. దేవాలయాలతో పాటు చర్చిలు, మసీదుల అభివృద్ధికి కూడా ప్రజా ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ గణపేశ్వరాలయం ప్రాంత ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఆధ్యాత్మిక క్షేత్రమని అన్నారు. 3 కోట్ల 30 లక్షల వ్యయంతో చేపట్టిన ఆలయ అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయ అభివృద్ధితో భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందడంతో పాటు ఆధ్యాత్మిక పర్యాటకానికి కూడా ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో రహదారులు, విద్య, దేవాలయాలు, ఆసుపత్రులు తదితర అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇటీవల సమ్మక్క-సారలమ్మ జాతర అభివృద్ధి పనులను స్వల్ప వ్యవధిలోనే విజయవంతంగా పూర్తి చేసినట్లుగానే, గణపేశ్వరాలయం అభివృద్ధి పనులను కూడా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనుల అమలును నిరంతరం పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్, డీఈ, ఏఈలు, డీపీఓ రాంబాబు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, సర్పంచులు, అర్చకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.




# సముద్రాల ఇంటికి వి హెచ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర కాంగ్రెస్ కార్యదర్శి సముద్రాల శ్రీనివాసరావు తండ్రి సముద్రాల సూర్య నారాయణ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని కాంగ్రెస్ సీనియర్ నాయకులు , బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారులు, మాజీ రాజ్యసభ సభ్యులు వి హెచ్ హనుమంతరావు ఖమ్మం వచ్చిన సందర్భంలో సముద్రాల శ్రీనివాస్ ఇంటికి వెళ్ళి వారి నాన్న చిత్ర పటానికి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం, కోశాధికారి మదూరి పూర్ణ చందర్ రావు, కల్లూరి సోమనాథం, కల్లూరి వెంకటేశ్వర్లు, కలిమెల భద్రయ్య, జెట్టి లింగరాజు, కలిమెల శ్రీనివాసరావు, ఆకుతోట రాజశేఖర్, వారి కుమారులు సముద్రాల సత్యనారాయణ, సముద్రాల శ్రీనివాసరావు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వి హెచ్ కు ఘన సన్మానం



ఖమ్మం, నేటి శుభోదయ ::: మున్నూరు కాపు సంక్షేమ సంఘం పెద్దలు, మాజీ రాజ్యసభ సభ్యులు, నూతనంగా రాష్ట్ర బి సి సంఘం గౌరవ సలహాదారులుగా క్యాబినెట్ హోదాలో ఎన్నికయ్యిన వి హెచ్ హనుమంతరావు ఆదివారం ఖమ్మం వచ్చిన సందర్భంగా ఖమ్మం జిల్లా మున్నూరు కాపు నాయకత్వం ఘనంగా సన్మానం చేశారు. వారిని స్వయంగా కలిసి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియచేసిన మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శీలంశెట్టి వీరభద్రం, పసుపులేటి దేవేందర్, కోశాధికారి మదూరి పూర్ణ చందర్ రావు, ట్రస్టు బోర్డు చైర్మన్ కనకం జనార్దన్, మేకల బిక్షమయ్య, తాళ్లూరి హనుమంతరావు,రాపర్తి శరత్ కుమార్, సంపటి నరసింహరావు, గంగిశెట్టి శ్రీనివాస్, తోట రమేశ్, యర్రా అప్పారావు, కోనేటి నారాయణ, ఆకుతోట రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మున్నూరు కాపు నాయకత్వాన్ని అభినందించిన వి హెచ్. అందరు ఐక్యతతో ముందుకు సాగాలని కోరారు.

# మేడే స్ఫూర్తి నిత్యం ఆచరణలో ఉండాలి

**- పల్లెప్రపంచం ఫౌండేషన్- అధ్యక్షులు పల్లా కొండలరావు**



బోనకల్, నేటి శుభోదయ ::: మేడే స్ఫూర్తి నిత్య జీవితంలో ఆచరణలో ఉండేలా సమాజంలో మార్పు కోసం పోరాడాలని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం సిపిఎం కార్యాలయంలో మేడే స్ఫూర్తి - నిత్య ఆచరణ అంశంపై సెమినార్ నిర్వహించారు. స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. 1886 చికాగో నగరంలో హే మార్కెట్ లో రక్తం చిందించి ప్రాణత్యాగంతో కార్మికులు పోరాడి సాధించుకున్న విజయం గుర్తుగా ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు అందరూ మే ఒకటో తేదీన జరుపుకునే పండుగ మేడే అన్నారు. కుల,మత,వర్గ,వర్ణ , లింగ, ప్రాంతీయ భేదాలతో సంబంధం లేకుండా మనుషులందరూ అంతర్జాతీయ దృక్పథంతో ఐక్యంగా వేడుకలా మేడే స్ఫూర్తి నిత్యం నిలిచి ఉంటుందన్నారు. ఎనిమిది గంటల పని, ఎనిమిది గంటల విశ్రాంతి, ఎనిమిది గంటల వ్యక్తిగత జీవితం ఉండాలనే హక్కు సాధించినా నేటికీ ప్రపంచ వ్యాప్తంగా శ్రమ దోపిడీ కొనసాగుతుండడం దుర్మార్గం అన్నారు. మనిషి పని, విశ్రాంతి సమయం పోగా మిగిలిన ఎనిమిది గంటల సమయంలో తనను తాను చైతన్యపరచుకుంటూ శ్రమ జీవులు ఎలా దోపిడీకి గురవుతున్నారనేది చైతన్యపరచాలన్నారు. ఈ కార్యక్రమం సమిష్టిగా, పట్టుదలతో, దీక్షగా చేయాలన్నారు. మేడే స్ఫూర్తి ఒక్క రోజు పండుగలా జరుపుకునేది కాదని వర్గరహిత సమాజం ఏర్పడేదాకా, ఏర్పడిన తరువాత కూడా కొనసాగించాల్సిన బాధ్యత మనుషులందరిపైనా ఉందన్నారు. టెక్నాలజీ పెరిగేకొద్దీ పని గంటలు తగ్గాలి తప్ప పెరగకూడదనీ, పెట్టుబడి వికృత చేష్టలు ఫలితంగా పని వేళలు, పని గంటలకు అదుపు లేకుండా మానవీయ విలువలు విధ్వంసం అవుతున్నాయన్నారు. సాఫ్ట్వేర్ రంగంలో మనిషి తనను తాను కోల్పోతుండడం బాధాకరం అన్నారు. దోపిడీ రహిత సమాజం కోసం కృషి చేయడం ద్వారా మేడే స్ఫూర్తిని కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో కిలార్ సురేష్, బంధం శ్రీనివాసరావు, జొన్నలగడ్డ సునీత, కూచిపూడి మురళి, గూగులోతు నరేష్, బూర్గుల అప్ప చారి, చలమల హరికిషన్, బొప్పాల రమేష్, చేపూరి వెంకటేశ్వర్లు, ఎస్కే షీలార్, ఉప్పర శ్రీను, బోయినపల్లి వీరబాబు, కుక్కల కోటేశ్వరరావు, ఏసుపోగు బాబు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ వ్యవస్థ కూలిపోతే... మనిషి అన్నవాడు మిగులుతాడా

(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )సామాజిక కార్యకర్త గురుకుల పాఠశాలల నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు నక్క రాజేందర్

ఈ ప్రపంచంలో మనిషికి మొదటి దేవాలయం కుటుంబం...
మొదటి గురువు తల్లి...
మొదటి భరోసా తండ్రి...
మొదటి స్నేహితుడు అన్న లేదా తమ్ముడు...
మొదటి ప్రేమ అక్క లేదా చెల్లెలు...
కానీ ఈరోజు అదే కుటుంబం నెమ్మదిగా కూలిపోతుంటే...
మనిషి బతికున్నా జీవితం చనిపోతుంది.
ఎందుకో తెలియదు...
ఎప్పుడు మొదలైందో తెలియదు...
కానీ ఇంట్లో నవ్వులు తగ్గిపోయాయి...
మాటలు తగ్గిపోయాయి...
మనసులు దూరమయ్యాయి...

ఒకప్పుడు తల్లి చేతి అన్నం కోసం పిల్లలు ఎదురు చూసేవారు...
ఇప్పుడు అదే తల్లి కొడుకుతో రెండు నిమిషాలు మాట్లాడాలన్నా భయపడుతోంది.
"ఏం మాట్లాడితే ఏం కోపపడతాడో..." అని తల్లి గుండె వణుకుతోంది.
ఒకప్పుడు తండ్రి ఇంటికి వస్తే పిల్లలు పరుగెత్తి కౌగిలించుకునేవారు...
ఇప్పుడు తండ్రి ఇంట్లో ఉన్నా... పిల్లలు ఫోన్లలోనే బతుకుతున్నారు.
ఆ తండ్రి కళ్లలో ఒకే ప్రశ్న
" నేను డబ్బు సంపాదించి, ప్రేమని కోల్పోయానా... "
నేను వీళ్ళకి ఏటీఎం మిషన్ నా.. అని

అన్నదమ్ములు ఒకరి కోసం ఒకరు ప్రాణాలు ఇచ్చిన రోజులు పోయాయి...
ఇప్పుడు ఒక గజం భూమి కోసం రక్తాలు కారేలా తన్నుకు చస్తున్నారు .
అక్కాచెల్లెళ్లు ఒకరి బాధకి ఒకరు కన్నీళ్లు పెట్టుకునే రోజులు మాయమైపోయాయి...
ఇప్పుడు పండుగ రోజున కూడా ఫోన్ చేయడానికి సమయం లేదు.
భార్యాభర్తల మధ్య ప్రేమ ఉండాల్సిన చోట...
అహంకారం రాజ్యమేలుతుంది



"క్షమించు" అనే ఒక్క మాట చనిపోవడంతో...
ఎన్నో కుటుంబాలు శ్మశానాలుగా మారుతున్నాయి.
ఎంత దారుణమంటే...
కన్న తల్లి కూడా బిడ్డలపై కక్ష పెంచుకుంటోంది...
కన్న కొడుకే తండ్రిపై చేయి చేసుకునే స్థితికి చేరుకున్నాడు...
ఈ దృశ్యాలు చూస్తుంటే...
మనిషి ఎదిగాడా... లేక మానవత్వం చనిపోయిందా అనిపిస్తోంది.

ఇంట్లో అందరూ ఉన్నారు...
కానీ ఆప్యాయత లేదు.
డైనింగ్ టేబుల్ ఉంది...
కానీ కలిసి భోజనం చేసే మనుషులు లేరు ఉన్నా వారికి ఆ మనసు లేదు
వేల రూపాయల ఫోన్లు ఉన్నాయి...
కానీ "అమ్మా ఎలా ఉన్నావు?" అని అడిగే ప్రేమ లేదు.

ఈరోజున మనం మన పిల్లలకు అన్నీ నేర్పిస్తున్నాం ...
కానీ "కుటుంబం విలువ" మాత్రం నేర్పించడం మరిచిపోయాం.
ర్యాంకులు తెప్పిస్తున్నాం ...
కానీ రక్త సంబంధాలు నిలబెట్టుకోనే సిలబస్ నేర్పించడం మర్చిపోతున్నాం
డబ్బు సంపాదించడం నేర్పించాం...
కానీ మనుషుల మనసులని ఎలా గెలుచుకోవాలో నేర్పించలేదు

ఇప్పుడు పెద్ద ఇళ్లు ఉన్నాయి
కానీ అందులో మనుషులు ఉండరు.
ఖరీదైన మంచాలు ఉంటాయి...



కానీ ప్రశాంతమైన నిద్ర ఉండదు.
పుట్టినరోజుకి వందల మెసేజ్లు వస్తాయి...
కానీ కళ్లలోకి చూసి ఆశీర్వదించే తల్లిదండ్రులు ఉండరు.
ఆ రోజు మనిషి ఏడుస్తాడు...
కానీ ఆ కన్నీళ్లు తుడిచే చేయి ఉండదు.
కుటుంబం అంటే కేవలం రక్త సంబంధం కాదు...
మనసులు కలిసే పవిత్ర స్థలం.
అది కూలిపోతే దేశం కాదు... ప్రపంచమే కూలిపోతుంది.
అందుకే...

ఈరోజు నుంచైనా
తల్లిదండ్రులతో ఐదు నిమిషాలు ప్రేమగా మాట్లాడండి...
అన్నదమ్ములను కౌగిలించుకోండి...
అక్కాచెల్లెళ్లను ఆప్యాయంగా పలకరించండి...
భార్యాభర్తలు గెలవడానికి కాదు... కలిసి జీవించడానికి ప్రయత్నించండి.
ఎందుకంటే...
చనిపోయాక శవపేటికను మోసేవాళ్లు చాలామంది దొరుకుతారు...
కానీ బతికున్నప్పుడు మనసును మోసేవాళ్లు కుటుంబ సభ్యులే...!
కుటుంబాన్ని కాపాడుకుందాం...
మనసులను బ్రతికిద్దాం...
లేకపోతే రేపటి తరానికి ఇళ్లు మిగులుతాయి...
కానీ "ఇంటివాళ్లు" మిగలరు...!

కుటుంబం అనేది పూలదండలాంటి ది
ఏ పువ్వు కా పువ్వు ని దండనుండి వేరు చేసి
ఆ దండకున్న విలువని . గౌరవాన్ని తీయకండి
దానికున్న అందాన్ని చెడగొట్టకండి
కుటుంబంలోని వ్యక్తుల మధ్య ప్రేమానురాగాలు
లేకపోతే ఆ కుటుంబానికి విలువ ఉండదు.

దయచేసి చిన్న చిన్న జు+గా లకి, గొడవలకి పోయి
బంధాలను తెంచుకోకండి,
ఏకాకిగా మిగిలి పోకండి

## కాల్వ ఒడ్డు లో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని వెంటనే ప్రతిష్ట చేయాలి


**- మాజీ రాజ్యసభ సభ్యులు,**

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వి. హనుమంతరావు నిరసన**



ఖమ్మం, నేటి శుభోదయ ::: మే 21 రాజీవ్ గాంధీ వర్ధంతి రోజు ముందే 20వ తారీకు రాజీవ్ గాంధీ విగ్రహం తీసివేయడం జరిగింది. ఈ విగ్రహాన్ని కాంగ్రెస్ పార్టీ నేషనల్ ప్రెసిడెంట్ మల్లికార్జున గార్గే ఆవిష్కరణ, వి హనుమంతరావు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఖమ్మం నగరంలోని కాలు ఒడ్డు ఖమ్మం రాజీవ్ గాంధీ విగ్రహం తీయడం జరిగింది, అది ఎక్కడ పెట్టారో తెలియదు దాని గురించి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి కూడా ఇలాంటి విషయాలు తెలియనియకపోవడం శోచనీయంగా అనిపిస్తుంది అని అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క , మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి విగ్రహం ఏర్పాటు చేస్తానని మున్సిపల్ కమిషనర్ హనుమంతరావు కి మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూ జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు, నాయకులు తాళ్లూరి హనుమంతరావు, పి సీసీ జనరల్ సెక్రెటరీ లక్ష్మణ్, పోతగాని రమణ కుమార్ యాదవ్, బోడపట్ల జానయ్య, సెక్రెటరీ గురువయ్య, ఐఎన్టియుసి నాయకులు భద్రం, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ బిట్ ఆఫీసర్ హరీష్, పంచాయతీ సెక్రెటరీ రాహుల్ గార్లకు ఘన వీడ్కోలు సన్మానం



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం లోని మారుమూల ప్రాంతమైన పాకాల గ్రామంలో విశేష సేవలందించి, బదిలీపై వెళుతున్న ఫారెస్ట్ బిట్ ఆఫీసర్ శ్రీ హరీష్ గారు మరియు పంచాయతీ సెక్రెటరీ శ్రీ రాహుల్ గార్లకు గ్రామస్తుల తరపున ఘన వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ బాలు నాయక్, మాజీ మాన్ సింగ్ నాయక్, మరియు ప్రముఖ నాయకులు బాలరాజ్ నాయక్ గార్లు హాజరై, బదిలీపై వెళ్తున్న అధికారులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బాలు నాయక్ మరియు మాజీ మాన్ సింగ్ నాయక్ గార్లు మాట్లాడుతూ:"ఒక ప్రభుత్వ అధికారికి బదిలీ అనేది సహజమైన ప్రక్రియ అయినప్పటికీ, ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకోవడం కొద్దిమందికే సాధ్యమవుతుంది.

ఫారెస్ట్ బిట్ ఆఫీసర్ హరీష్ గారు ప్రకృతి సంరక్షణలో, గ్రామ పరిధిలోని అడవుల రక్షణలో ఎంతో బాధ్యతాయుతంగా పనిచేశారు.

అలాగే పంచాయతీ సెక్రెటరీ రాహుల్ గారు గ్రామ పరిపాలనను ప్రజలకు చేరువ చేస్తూ, ప్రభుత్వ పథకాలను అర్హులకు అందిస్తూ, పాకాల గ్రామ ప్రగతికి అహర్నిశలు శ్రమించారు.

వీరిద్దరి సేవలు పాకాల గ్రామ ప్రజలకు ఎప్పటికీ గుర్తుండిపోతాయి." నాయకులు బాలరాజ్ నాయక్ గారు మాట్లాడుతూ..

అధికారులు ఇద్దరూ స్థానిక ప్రజాప్రతినిధులతో మరియు ప్రజలతో ఎంతో సమన్వయంతో ఉంటూ, గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చినా సానుకూలంగా స్పందించి పరిష్కరించారని కొనియాడారు. వారు తమ భవిష్యత్తు ఉద్యోగ బాధ్యతల్లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ సన్మాన కార్యక్రమం లో బదిలీపై వెళ్తున్న అధికారులు హరీష్, రాహుల్ గార్లు మాట్లాడుతూ..

తాము ఇక్కడ పనిచేసిన కాలంలో పాకాల గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు అందించిన సహకారం, చూపిన ఆప్యాయతను ఎన్నటికీ మరచిపోలేమని భావోద్వేగంతో కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాకాల గ్రామ వార్డు సభ్యులు, యువకులు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, అధికారులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా వీడ్కోలు పలికారు

## దేవుళ్లు, మతాల పేరిట రాజకీయం చేయం

**- అన్ని మతాల ఆత్మగౌరవ పరిరక్షణే ప్రజా ప్రభుత్వ విధి**

**- పుష్కరాల నాటికి భద్రాద్రి పనులు పూర్తి అవుతాయని వెల్లడి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: దేవుళ్లు, మతాల పేరిట రాజకీయం చేయడం తమ ప్రభుత్వ విధానం కాదని, అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ మత సామరస్యానికి ప్రతీకగా నిలవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండల కేంద్రంలోని చారిత్రాత్మక శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం (గణపేశ్వరాలయం) పునర్నిర్మాణ, అభివృద్ధి పనులకు రూ.3.30 కోట్ల వ్యయంతో ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.లతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రతి మతం ఆత్మగౌరవాన్ని, సంస్కృతిని కాపాడుతామని, దేవాలయాలతో పాటు చర్చిలు, మసీదుల అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. ఇటీవల సమ్మక్క-సారలమ్మ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించడమే ఇందుకు నిదర్శనమన్నారు.గత ప్రభుత్వం భద్రాచలం ఆలయ అభివృద్ధికి వంద కోట్లు ఇస్తామని ప్రకటించి, ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా మోసం చేసిందని మంత్రి పొంగులేటి విమర్శించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాద్రి ఆలయ సమగ్ర రూపురేఖలు మార్చేందుకు రూ.350 కోట్లు కేటాయించి పనులకు శంకుస్థాపన చేశారని, వారం పది రోజుల్లోనే పనులు ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు. ఆలయ పరిసరాల్లో భూసేకరణ కోసమే ఇప్పటికే రూ. 68 కోట్లు ఖర్చు చేశామన్నారు. రాబోయే గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలోని పుణ్యక్షేత్రాల అభివృద్ధికి ప్రభుత్వం రూ.1,000 కోట్లు మంజూరు చేసిందని, అందులో భాగంగానే గణపేశ్వరాలయ పనులను చేపట్టామన్నారు.అనంతరం గోరీలపాడు తండాలో నిర్వహించిన సత్తు శ్రీ గుడివాళి భవాని (సీతమ్మ తల్లి) జాతరకు హాజరైన మంత్రి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరకు వేలాదిగా తరలివచ్చిన భక్తుల మధ్య మంత్రి పర్యటన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జాతర ప్రాంగణం భక్తుల నినాదాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా మారింది. ఈ సందర్భంగా మంత్రి గిరిజన మహిళలతో కొద్దిసేపు ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలు, సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. మహిళలు తమ గ్రామాలకు సంబంధించిన పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని హామీ ఇచ్చారు. ?ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, దేవాదాయ శాఖ అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అర్చకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జాతి ఆత్మగౌరవం ఎన్టీఆర్

**తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల**



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేత నందమూరి తారక రామారావు అని, ఆయన చూపిన సేవా స్ఫూర్తితో సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, సినీ నటుడు ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా కమ్మ మహాజన సంఘం ఖమ్మం ఆధ్వర్యంలో ఖమ్మంలోని స్వర్ణభారతి కమ్మవారి కళ్యాణ మండపంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి మంత్రి తుమ్మల ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదని, తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత అని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఆయన అమలు చేసిన పథకాలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగ పడతాయని, సామాజిక బాధ్యతతో కమ్మ మహాజన సంఘం చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని మంత్రి తెలిపారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజానికి మరింత మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ శిబిరంలో కాన్సర్, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, చర్మవ్యాధులు, నేత్ర, స్త్రీరోగ, శిశు, ఈఎన్టీ, యూరాలజీ, న్యూరో తదితర విభాగాలకు చెందిన ప్రముఖ వైద్యులు సేవలు అందించారు. అలాగే రక్తపరీక్షలు, షుగర్, బీపీ, ఈసీజీ, ఎక్స్‌రే, మామోగ్రామ్ తదితర వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలకు కాన్సర్ నిర్ధారణ పరీక్షల కోసం అత్యంత విలువైన వాహనాలను, పరికరాలను సంఘం సభ్యులు "బత్తినేని ప్రకాష్" సమకూర్చారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. శిబిరం విజయవంతం కావడంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఖమ్మం శాఖ, కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్, వైద్యులు, దాతలు, స్వచ్ఛంద సేవకులు అందించిన సహకారం ప్రశంసనీయమని మంత్రి అన్నారు. కార్యక్రమం నిర్వహించిన కమ్మ మహాజన సంఘం ప్రతినిధులను మంత్రి అభినందించగా, శిబిరం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం నగర పాలక సంస్థ మాజీ మేయర్ నీరజ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్, కమ్మ మహాజన సంఘం అధ్యక్షులు కొల్లు రఘు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చావా రాము, ఉపాధ్యక్షురాలు కర్నాటి రమాదేవి, సహాయ కార్యదర్శి వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలకుమారి, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, నల్లమల ఆనంద్, మేదరమెట్ల స్వరూపరాణి, డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, కోలేటి నవీన్, నంబూరి ప్రసాద్, తాళ్లూరి మురళీకృష్ణ, బండి రవికుమార్, బతినేని ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్టంలోనే రోల్ మోడల్ ప్రెస్ క్లబ్ ను ఖమ్మం లో నిర్మించాలి

**- రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాప జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన ఫోర్త్ ఎస్టేట్‌ను బలోపేతం చేసే దిశగా ఖమ్మంలో అత్యాధునిక సదుపాయాలతో కూడిన ప్రెస్ క్లబ్‌ను నిర్మించాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఆయన మీడియాకు ఒక ప్రతిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా మారుతున్న సాంకేతిక యుగానికి అనుగుణంగా 100 ఇంచుల డిజిటల్ స్క్రీన్, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ సదుపాయాలు, ఆడియో విజువల్ వ్యవస్థలు, హైటెక్ కమ్యూనికేషన్ పరికరాలతో ప్రెస్ క్లబ్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, సామాజిక సంస్థలు తమ అభిప్రాయాలు, విధానాలను ప్రజలకు సమర్థవంతంగా తెలియజేసేందుకు ఈ ప్రెస్ క్లబ్‌ను ఒక ప్రజాస్వామ్య వేదికగా తీర్చిదిద్దాలని అన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, యూట్యూబ్, డిజిటల్, ఫ్రీలాన్స్ జర్నలిస్టులు ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా వినియోగించుకునే విధంగా సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వం దీనిని దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా నిర్మించి జర్నలిస్టులకు బహుమతిగా అందించాలని అన్నారు.దేశంలోని మిగతా మూడు స్తంభాలకు ప్రభుత్వ ఉద్యోగాలు, పదవులు, ఆర్థిక భద్రత, కోట్లాది రూపాయల ఆస్తులు ఉన్నప్పటికీ ఫోర్త్ ఎస్టేట్‌లో పనిచేస్తున్న పాత్రికేయులు ఇప్పటికీ ప్రైవేట్ సంస్థలపై ఆధారపడి జీవనం సాగించడం విచారకరమన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు దాటినా జర్నలిస్టుల సంక్షేమం, భద్రత, జీవనోపాధి అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన శ్రద్ధ చూపకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచికలో భారతదేశం 147వ స్థానానికి చేరడం ఆందోళన కలిగించే విషయమన్నారు. తెలంగాణలో పత్రికా స్వేచ్ఛకు పునర్జీవనం పోసే విధంగా ఖమ్మంలోని ఎన్.ఎస్.పి క్యాంపు ప్రాంతంలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి స్థలం కేటాయించి , రూ 50 లక్షలతో ప్రెస్ క్లబ్ హాలును నిర్మించి స్థానిక పాత్రికేయులకు బహుమతిగా ఇవ్వాలని సాదిక్ అలీ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ, సమాచార శాఖామాత్యులు స్థానికంగా ఉండటం ఖమ్మంను జర్నలిస్టుల సంక్షేమానికి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అనుకూల అవకాశమన్నారు. ఈ లక్ష్య సాధన కోసం పాత్రికేయులు, ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## వడదెబ్బతో చనిపోతే రూ. 4 లక్షల పరిహారం, ప్రభుత్వ నిబంధనలు

ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ ప్రభుత్వం వడదెబ్బను "ప్రకృతి విపత్తు" గా గుర్తించింది. అందుకే వడదెబ్బతో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి రూ. 4,00,000 పరిహారం ఇస్తుంది. గతంలో ఇది కేవలం రూ 50,000 మాత్రమే ఉండేది.

### - పరిహారం రావాలంటే ఏం చేయాలి స్టెప్ బై స్టెప్

వెంటనే సమాచారం ఇవ్వాలి, 24 గంటల్లో పోలీస్ స్టేషన్ మీ ఏరియా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి. వడదెబ్బతోనే చనిపోయారని ఎఫ్ ఐ ఆర్ లో రాయించాలి.రెవెన్యూ శాఖ తహశీల్దార్, విఆర్ఓ కి సమాచారం ఇవ్వండి.వైద్య శాఖ స్థానిక ఏఎన్ ఎం, ఆశా వర్కర్ లేదా పిహెచ్ సి డాక్టర్‌కు చెప్పాలి.

### - పోస్టుమార్టం తప్పనిసరి

వడదెబ్బ వల్లే మరణం సంభవించిందని నిర్ధారించడానికి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం చేయించాలి. ప్రైవేట్ ఆసుపత్రి రిపోర్ట్ చెల్లదు. పోస్టుమార్టం రిపోర్టులో సన్ స్ట్రోక్ అని స్పష్టంగా ఉండాలి.

### - కావాల్సిన డాక్యుమెంట్లు

మరణ ధృవీకరణ పత్రం - గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ నుంచి.

పోస్టుమార్టం రిపోర్ట్, ప్రభుత్వ ఆసుపత్రి నుంచి. పోలీస్ ఎఫ్ ఐ ఆర్ కాపీ. మృతుని ఆధార్ కార్డ్, ఓటర్ ఐడి జిరాక్స్. కుటుంబ సభ్యుల ఆధార్, బ్యాంక్ పాస్‌బుక్ , వారసత్వ ధృవీకరణ కోసం.

తహశీల్దార్ ఇచ్చే "వడదెబ్బ మరణ ధృవీకరణ" నివేదిక.

వైద్యాధికారి ఇచ్చే రిపోర్ట్.

### - దరఖాస్తు ఎక్కడ ఇవ్వాలి

అన్ని డాక్యుమెంట్లతో తహసీల్దార్ ఆఫీస్‌లో దరఖాస్తు పెట్టాలి. తహశీల్దార్ విచారణ చేసి, కలెక్టర్‌కు పంపుతారు. కలెక్టర్ ఆమోదంతో ఎస్ డిఆర్ఎఫ్ నిధుల నుంచి రూ 4 లక్షలు వారసుల బ్యాంక్ అకౌంట్‌లో జమ చేస్తారు.

### - ముఖ్యమైన నిబంధనలు - జాగ్రత్తలు

నిబంధనవివరణ

వయసు, వయసుతో సంబంధం లేదు. పిల్లలు, పెద్దలు అందరికీ వర్తిస్తుంది.

- టైమ్ లిమిట్ మరణించిన 30 రోజుల్లో దరఖాస్తు పెట్టడం మంచిది. ఆలస్యమైతే కారణం చెప్పాలి.

ఎక్కడ చనిపోయారు. ఇంట్లో, పొలంలో, రోడ్డు మీద ఎక్కడైనా సరే. కానీ వడదెబ్బ వల్లే అని ప్రూవ్ కావాలి.మందు, మత్తు, మద్యం తాగి, వడదెబ్బ తగిలి చనిపోతే పరిహారం రాదు. పోస్టుమార్టంలో తేలుతుంది.

### - ఇతర అనారోగ్యం

గుండె జబ్బు, షుగర్ ఉండి వడదెబ్బతో చనిపోతే, డాక్టర్ ప్రాథమికంగా హీట్ స్ట్రోక్" అని రాస్తేనే వస్తుంది.

### - పరిహారం రాకపోవడానికి కారణాలు

పోస్టుమార్టం చేయించకపోవడం.ఎఫ్ ఐ ఆర్ లో "వడదెబ్బ" అని రాయించకపోవడం.

ప్రైవేట్ ఆసుపత్రిలో చనిపోయి, వడదెబ్బ అని ప్రూవ్ చేయలేకపోవడం.మద్యం సేవించి ఉన్నట్టు రిపోర్ట్‌లో రావడం.

- మీరు వెంటనే చేయాల్సింది

మీ దగ్గర ఎవరైనా వడదెబ్బతో చనిపోతే, ముందు 100 కి డయల్ చేసి పోలీసులకు, 108 కి కాల్ చేసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించండి. పోస్టుమార్టం చేయించండి. తర్వాత తహశీల్దార్ ని కలవండి.

## విద్యార్థులకు అలర్ట్- ముగిసిన వేసవి సెలవులు

**నేటి నుంచి ఇంటర్ తరగతులు షురూ**

హైదరాబాద్, నేటి శుభోదయ ::: రాష్ట్ర విద్యార్థులకు ఇంటర్ బోర్డు కీలక అప్‌డేట్ జారీ చేసింది. సుదీర్ఘ వేసవి సెలవుల అనంతరం నేటి నుంచి ఇంటర్ కాలేజీలు తెలరచుకోనున్నాయి.ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ విద్యార్థుల కోసం జూనియర్ కాలేజీల్లో సోమవారం నుంచి తరగతులు ప్రారంభం అవుతాయి. వేసవి సెలవుల అనంతరం సోమవారం (జూన్ 1) నుంచి జూనియర్ కాలేజీలు పునః ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు అకడమిక్ క్యాలెండర్‌ను ఇప్పటికే విడుదల చేసింది. జూన్ 1 నుంచే ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ క్లాసులు ప్రారంభిస్తామని ఇంటర్‌బోర్డు అధికారులు గతంలోనే వెల్లడించారు.మరోవైపు ఏపీలోనూ ఇంటర్ తరగతులు జూన్ 1వ తేదీ నుంచి ప్రారంభం కావల్సి ఉంది. అయితే మండే ఎండల తీవ్రత దృష్ట్యా వేసవి సెలవులను మరికొన్ని రోజులు పొడిగించారు. దీంతో ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ కాలేజీలు జూన్ 6వ తేదీ నుంచి మొదలవనున్నాయి.

## తెలంగాణ ఓపెన్ టెన్త్, ఇంటర్ ఫలితాలు విడుదల

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టిఓఎస్ఎస్) రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన టెన్త్ (ఎస్ ఎస్ సి), ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలను తాజాగా విడుదల చేసింది. ఈ పరీక్షలకు హాజరైన వేలాది మంది విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్‌లో అడ్మిషన్ నంబర్ లేదా లాగిన్ వివరాలను నమోదు చేసి మార్కులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో షెడ్యూల్ ప్రకారం పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు థియరీ, ప్రాక్టికల్ పరీక్షలను వేర్వేరు కేంద్రాల్లో నిర్వహించారు. ఓపెన్ టెన్త్ పరీక్షలు 36,863 మంది రాయగా ఇందులో 26,542 మంది (72 శాతం) పాస్ అయ్యారు. ఇక ఓపెన్ ఇంటర్ పరీక్షలు 54,679 రాయగా ఇందులో 37, 562 మంది (68.70 శాతం) పాస్ అయ్యారు. జూన్ 2 నుంచి 7 వరకు రీకౌంటింగ్ దరఖాస్తు చేసుకోవచ్చు. పదో తరగతి రీకౌంటింగ్ ఫీజు రూ.350, ఇంటర్‌కు రూ.400గా నిర్ణయించారు.

## వైద్య శిబిరం విజయవంతానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు

**: కమ్మ మహాజన సంఘం**

ఖమ్మం, నేటి శుభోదయ ::: నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన వైద్య నిపుణులు, కేమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు, డయాగ్నస్టిక్ కేంద్రాలు, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు, ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ కమ్మ మహాజన సంఘం, ఖమ్మం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది.ప్రజారోగ్య సేవే లక్ష్యంగా తమ విలువైన సమయాన్ని వెచ్చించి ఉచిత వైద్య సేవలు అందించిన వైద్యులకు ప్రత్యేక ధన్యవాదాలు. అలాగే ఔషధాల పంపిణీ, వైద్య సామగ్రి సమకూర్చడం, పరీక్షల నిర్వహణలో సహకరించిన కేమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ సభ్యులకు, డయాగ్నస్టిక్ కేంద్రాల నిర్వాహకులకు సంఘం ప్రత్యేక అభినందనలు తెలియజేస్తోంది.ఈ మహోన్నత సేవా కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరి సేవలను కమ్మ మహాజన సంఘం ఎల్లప్పుడూ స్మరించుకుంటుంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజోపయోగ కార్యక్రమాలకు మీ సహకారం కొనసాగాలని ఆకాంక్షిస్తూ మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని కమ్మ మహాజన సంఘం, ఖమ్మం తెలిపింది.

## ఎర్ర మట్టి తరలిస్తుండగా....

**లారీలను -సీజ్ చేసిన పోలీసులు...!**

హనుమకొండ జిల్లా ప్రతినిధి ( మౌళి అర్షం)నేటి శుభోదయ(మే 31); హనుమకొండ జిల్లా ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నీరుకుల్లా క్రాస్ రోడ్ వద్ద ఆదివారం పోలీసులు పెట్రోలింగ్ జరుగుతుండగా 3 లారీలు ఎర్రమట్టితో పట్టుబడినట్లు స్థానిక సీఐ సంతోష్ తెలిపారు. వే బిల్లులు, పర్మిషన్ లేకుండా అక్రమంగా దొంగ చాటుగా మల్లంపల్లి నుండి హనుమకొండ, , సంగం ప్రాంతాలకు ఎర్రమట్టిని టిప్పర్లు లారీలలో తరలిస్తుండగా స్థానిక పోలీసులు పట్టుకున్నట్టు పేర్కొన్నారు. టిప్పర్ లారీ నంబర్ ఏపీ 36 టీబి 5577 లారీ నంబర్ డ్రైవర్ పేరు మదువత్ రవి(45 )సం; మహబూబాబాద్ జిల్లా, నరసింహులుపేటగ్రామం చెందిన వాడు, దీని ఓనర్ వైనాల వేణు ములుగు జిల్లా జంగాలపల్లి గ్రామ నివాసి, అలాగే రెండవ టిప్పర్ లారీ నంబర్ టీ 71 93 దీని డ్రైవర్ బెల్లి సురేందర్ ( 45 )సం; ఇతను ములుగు జిల్లా పందికుంట గ్రామం నివాసం, ఈ లారీ ఓనర్ గూగుల్లోతు శ్రీను ములుగు జిల్లా మల్లంపల్లి, ఇతనికి మరొక లారీ కూడా ఉంది. దీని నెంబర్ టీజీ 37టీ 0 508 డ్రైవర్ అంకం నితిన్, ములుగు జిల్లా మల్లంపల్లి మండలానికి చెందిన వాడని సి. ఐ. సంతోష్ తెలిపారు. ఇట్టి వ్యక్తులు ఎర్ర మట్టి టిప్పర్ లారీల ద్వారా తీసుకెళ్లి అధిక ధరలకు మట్టిని అమ్ముకుంటున్నారని చెప్పారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా తరలిస్తున్న వీరందరిపై క్రైమ్ నెంబర్: 110/2 026. సెక్షన్ యు/స్ 303(2), బి.ఎన్. స్. మరియు సెక్షన 21(2) ఎం ఎం యాక్ట్ ప్రకారంగా కేసు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## జిల్లా ప్రజల సెంటిమెంట్‌కు గౌరవం..

**అందుకే పార్టీ జెండాలో పసుపు రంగు**

**తెలంగాణ రక్షణ సేన చీఫ్ కవిత**



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి) నిజామాబాద్ జిల్లా ప్రజల ఆకాంక్షలు, వారి సెంటిమెంట్‌కు విలువనిస్తూనే తన పార్టీ జెండాలో పసుపు రంగును చేర్చినట్లు తెలంగాణ రక్షణ సేన అధినేత్రి (చీఫ్) కవిత స్పష్టం చేశారు. ఇటీవల ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయాలను వెల్లడించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా ప్రజలకు, ముఖ్యంగా ఇక్కడి రైతులకు 'పసుపు' అనేది కేవలం ఒక పంట మాత్రమే కాదని, అది వారి జీవితాలతో ముడిపడి ఉన్న ఒక గొప్ప సెంటిమెంట్ అని అన్నారు. జిల్లాలో అత్యధికంగా పసుపు పంటను పండిస్తారని ఆమె గుర్తు చేశారు.

ఆడబిడ్డల సెంటిమెంట్, తెలంగాణ సౌభాగ్యం:

"మన సంస్కృతిలో ప్రతి ఆడబిడ్డకు పసుపు అనేది అత్యంత పవిత్రమైన సెంటిమెంట్. తెలంగాణ రాష్ట్రం ఎల్లప్పుడూ సమున్నతంగా, సౌభాగ్యంతో వర్ధిల్లాలనే ఉద్దేశంతోనే మా పార్టీ జెండాలో పసుపు రంగును ప్రత్యేకంగా చేర్చడం జరిగింది," అని కవిత వివరించారు.తెలంగాణ రక్షణ సేన ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని, జిల్లా రైతాంగం మరియు ప్రజల ప్రయోజనాల కోసం నిరంతరం పోరాడుతుందని ఈ సందర్భంగా తెలియజేసారు

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

**: జిల్లా కలెక్టర్ అంకిత్.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 31 (నేటి శుభోదయ),సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు.ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, మరియు ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# మంథని, కాళేశ్వరం బస్టాండ్ల అభివృద్ధితో ప్రజా రవాణా సేవలు మరింత మెరుగుపడతాయి

**. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**గోదావరి పుష్కరాలు--2027కు భారీ స్థాయిలో ప్రత్యేక రవాణా సదుపాయాలు కల్పిస్తాం**

**మహిళలకు 310 కోట్లకు పైగా జీరో టికెట్లు జారీ చేశాం.. త్వరలో పెద్దపల్లి బస్ డిపో ప్రారంభం...**

**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు..మంథని బస్టాండ్‌లో రూ.93 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు**



మంథని, మే-31, నేటిశుభోదయ :మంథని, కాళేశ్వరం బస్టాండ్ల అభివృద్ధితో ప్రజా రవాణా సేవలు మరింత మెరుగుపడతాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.మంథని మున్సిపాలిటీ పరిధిలోని మంథని బస్టాండ్‌లో రూ.93 లక్షల వ్యయంతో చేపట్టనున్న అదనపు ప్లాట్‌ఫారాలు, ఇతర అభివృద్ధి పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష లతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, మంత్రి శ్రీధర్ బాబు సూచనల మేరకు మంథని, కాళేశ్వరం బస్టాండ్ల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. గోదావరి పుష్కరాలు--2027 నిర్వహణ కోసం ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని నియమించిందని, కుంభమేళాను తలపించే స్థాయిలో పుష్కరాలు నిర్వహించేందుకు సమగ్ర కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని చెప్పారు.కోట్లాది మంది భక్తులు పుష్కరాలకు తరలి వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి గ్రామం నుంచి పుష్కర క్షేత్రాలకు చేరుకునేలా ప్రత్యేక రవాణా సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. బాసర నుంచి భద్రాచలం వరకు బస్టాండ్లను ఆధునికీకరించడంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. సమ్మక్క--సారలమ్మ జాతరకు ఏర్పాటు చేసిన తరహాలోనే పుష్కరాల సందర్భంగా ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతామని తెలిపారు.గత పదేళ్లలో కొత్త బస్సుల కొనుగోలు, నియామకాలు, డిపోల ఏర్పాటు వంటి అంశాలను విస్మరించారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్టీసీ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యాలకు ప్రాధాన్యతనిస్తూ చర్యలు చేపట్టిందన్నారు. కొత్త బస్సుల కొనుగోలు, సిబ్బంది నియామకాలు, డిపోల ఏర్పాటు కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం కింద ఇప్పటివరకు దాదాపు 310 కోట్ల జీరో టికెట్లు జారీ చేసినట్లు తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలను ఆర్టీసీ అభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నామని పేర్కొన్నారు.ప్రస్తుతం రోజుకు సుమారు 65 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ సేవలను వినియోగిస్తుండగా, బస్సులు దాదాపు 35 లక్షల కిలోమీటర్లు ప్రయాణిస్తున్నాయని తెలిపారు. ప్రతి గ్రామానికి మెరుగైన కనెక్టివిటీ కల్పించే దిశగా బస్సుల ఫ్రీక్వెన్సీ పెంచుతున్నామని చెప్పారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, గుర్తింపు సంఘాల ఎన్నికల అనంతరం కార్మిక ప్రతినిధులతో చర్చించి తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు. కార్మికులు అపోహలు నమ్మవద్దని మంత్రి సూచించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మంథని బస్టాండ్‌లో రెండు అదనపు ప్లాట్‌ఫారాల నిర్మాణానికి రూ.74 లక్షలు, ఇతర అభివృద్ధి పనులకు రూ.19 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. కాళేశ్వరం బస్టాండ్ అభివృద్ధికి రూ.3 కోట్లు మంజూరు చేశామని, కాళేశ్వరం దేవస్థాన అభివృద్ధిలో ఆర్టీసీ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.దశాబ్దాలుగా ప్రజల ఆకాంక్షగా ఉన్న పెద్దపల్లి బస్ డిపో ఏర్పాటు త్వరలోనే సాకారం కానుందని, మంథని బస్టాండ్ ఆధునికీకరణతో పాటు పెద్దపల్లి బస్ డిపోను కూడా త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.ఆర్టీసీ కార్మికుల ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో రవాణా శాఖ మంత్రి, ఇతర మంత్రులతో కలిసి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల అనంతరం కార్మిక ప్రతినిధులతో చర్చించి ఆర్టీసీ విలీన ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ , శశిభూషన్ కాచే, తోట్ల తిరుపతి యాదవ్, ప్రసాద్, మంథని సురేష్, రీజనల్ కరీంనగర్ మేనేజర్ రాజు, డిప్యూటీ ఆర్.యం.(ఎం) మల్లేశం, డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్, ఆర్డిఓ సురేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆర్టీసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మూడుచింతలపల్లిలో అర్ధరాత్రి మట్టి దందా కలకలం

**ప్రభుత్వ భూములే లక్ష్యమా.**

**శాలవాని కుంట వద్ద భారీ యంత్రాలతో తవ్వకాల ఆరోపణలు.గ్రామస్థుల సమాచారంతో రెవెన్యూ దాడులు.. 2 జేసీబీలు, 3 టిప్పర్లు స్వాధీనం**



శామీర్‌పేట, మే 31: మూడుచింతలపల్లి గ్రామ పరిధిలోని శాలవాని కుంట సమీపంలో అర్ధరాత్రి వేళ జరిగినట్లు ఆరోపణలు వస్తున్న మట్టి తవ్వకాల వ్యవహారం స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది. ప్రభుత్వ భూములను లక్ష్యంగా చేసుకుని కొందరు వ్యక్తులు భారీ యంత్రాలతో మట్టిని తవ్వి టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారంటూ గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. స్థానికుల సమాచారంతో రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగి మూడు టిప్పర్లు, రెండు జేసీబీలను స్వాధీనం చేసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.స్థానికుల కథనం ప్రకారం, శనివారం అర్ధరాత్రి సమయంలో శాలవాని కుంటకు ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమిలో దాదాపు పది టిప్పర్లు, మూడు జేసీబీలతో మట్టి తవ్వకాలు కొనసాగుతున్నట్లు గుర్తించారు. భారీ వాహనాల రాకపోకలు, యంత్రాల శబ్దాలతో అప్రమత్తమైన గ్రామస్థులు అక్కడికి చేరుకుని తవ్వకాలపై ప్రశ్నించగా వాగ్వాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. తాము ఎవరినీ లెక్కచేయమన్న ధోరణిలో కొందరు వ్యవహరించారని స్థానికులు ఆరోపిస్తున్నారు.చెరువులు, ప్రభుత్వ భూములకు రక్షణ ఎక్కడ శాలవాని కుంటకు ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమిలో ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు ప్రజల్లో ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ బాధ్యత కలిగిన శాఖలు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములపై నిరంతర పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.స్థానికుల సమాచారంతో రంగంలోకి అధికారులుగ్రామస్థుల ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న రెవెన్యూ అధికారులు పరిస్థితిని పరిశీలించారు. తనిఖీల సందర్భంగా మట్టి తరలింపునకు వినియోగిస్తున్నట్లు గుర్తించిన మూడు టిప్పర్లు, రెండు జేసీబీలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. మిగిలిన వాహనాల వివరాలను సేకరించే ప్రక్రియ కొనసాగుతోందని తెలిసింది.తవ్వకాల వెనుక ఉన్నవారెవరుప్రభుత్వ భూమిలో మట్టి తవ్వకాల కోసం అవసరమైన అనుమతులు ఉన్నాయా నిబంధనలు పాటించారా తవ్వకాల వెనుక ఉన్న వ్యక్తులు ఎవరు అనే అంశాలపై అధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం. విచారణలో వాస్తవాలు వెలుగులోకి వచ్చిన తర్వాత తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.మూడుచింతలపల్లిలో చోటుచేసుకున్న ఈ ఘటనతో ప్రభుత్వ భూముల సంరక్షణ, అక్రమ తవ్వకాల నియంత్రణపై మరోసారి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రజా ఆస్తుల పరిరక్షణ విషయంలో అధికారులు ఎంత మేరకు కఠినంగా వ్యవహరిస్తారన్నది ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.







## గీసుగొండ పోలీసుల సక్సెస్

**-వరుస చోరీలకు పాల్పడిన ఇద్దరు దొంగలు అరెస్ట్ :**



వరంగల్ ప్రతినిధి : మే 31 (నేటి శుభోదయ) వరుస చోరీలకు పాల్పడుతూ ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్న ఇద్దరు నిందితులను గీసుకొండ పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయాన్ని గీసుకొండ సీఐ విశ్వేశ్వర్ శనివారం పోలీస్ స్టేషన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు.సిఐ తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్సై అనిల్ తన సిబ్బందితో కలిసి కోనాయమాకుల ఎస్ఆర్ఎస్పీ కాలువ సమీపంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో ద్విచక్ర వాహనంపై అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. వారు కరీంనగర్‌కు చెందిన సూర రవి, మహబూబాబాద్‌కు చెందిన ఎండీ ఇమ్రాన్‌గా గుర్తించారు.పోలీసుల విచారణలో ఇద్దరూ పలు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడినట్లు అంగీకరించారు. వారి వద్ద నుంచి చోరీ చేసిన వివిధ వస్తువులతో పాటు ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తు మొత్తం విలువ సుమారు 35 వేల వరకు ఉంటుంది అని పోలీసులు తెలిపారు. నిందితుల నేర చరిత్ర కూడా ఉన్నట్టు విచారణలో వెల్లడయింది.సూర రవిపై కరీంనగర్, కేశవపట్నం, బోయినపల్లి, మానకొండూరు, మిల్స్ కాలనీ, ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 24 చోరీ కేసులు నమోదయ్యాయి. అలాగే ఎండి ఇమ్రాన్ పై వరంగల్ మిల్స్ కాలనీ, నర్సంపేట ఖానాపూర్ ,మహబూబాబాద్ నగర్ , గీసుకొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో తొమ్మిది చోరీ కేసును నమోదైనట్లు సీఐ వెల్లడించారు.ఇద్దరు నిందితులపై ఇప్పటికే సస్పెక్ట్ షీట్లు కొనసాగుతున్నాయని వారిని అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరచగా రిమాండ్ కు తరలించినట్లు సీఐ విశ్వేశ్వర్ తెలిపారు. కేసు ఛేదనలో కీలకంగా పనిచేసిన పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు

## చిలువేరు శ్రీనివాస్ ను సన్మానించిన డివిజన్ కాంగ్రెస్ నాయకులు



వరంగల్ ప్రతినిధి : మే 31 (నేటి శుభోదయ)తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) ఎస్సీ సెల్‌ను పునర్వ్యవస్థీకరిస్తూ, రాష్ట్రంలోని 27 జిల్లాలకు నూతన చైర్మన్లను మరియు కొత్త రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రకటించారు. ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఈ నియామకాలను అధికారికంగా వెల్లడించారు. ఈ నేపథ్యంలో వరంగల్ జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా చిలువేరు శ్రీనివాస్ ను ప్రకటించారు.ఇందులో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ మధుర నగర్ కాలనీకి చెందిన చిలువేరు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనందున డివిజన్ లోని కాంగ్రెస్ పార్టీ గ్రామ ఎస్సీ సెల్,నాయకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు,డివిజన్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున,14వ డివిజన్ బాలాజీ నగర్ జంక్షన్ లో ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి సరైన గుర్తింపు, తగిన ఫలితాలు లభిస్తాయని చెప్పడానికి పార్టీలో వివిధ స్థాయిల్లో పనిచేసిన సీనియర్లకు, యువనాయకులకు లభించిన అవకాశాలే నిదర్శనం. పైన అంశాల ద్వారా పార్టీలో కష్టానికి తగిన ప్రతిఫలం ఎలా అందుతుందో స్పష్టమవుతుందని శ్రీనివాస్ యొక్క సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం యొక్క బాధ్యతను అప్పగించడం హర్షణీయమని పేర్కొన్నారు.

పార్టీలో కష్టపడ్డ ప్రతి వారికి ఫలితాలు లభిస్తాయి కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన కార్యకర్తలు మరియు నాయకులకు సరైన గుర్తింపు, తగిన ఫలితాలు అందడం పార్టీ అంతర్గత విధానాలు, నాయకత్వ నిర్ణయాలు మరియు ప్రాంతీయ రాజకీయ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. గతంలో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన వారికి ప్రాధాన్యత లభించింది.కింది స్థాయి నుంచి పార్టీని నమ్ముకుని పనిచేసే కార్యకర్తలకు మండల, జిల్లా స్థాయి కమిటీల్లో పదవులు, కార్పొరేషన్ చైర్మన్ పదవులు, మరియు ప్రభుత్వ నామినేటెడ్ పదవులు దక్కే అవకాశం ఉంటుందన్నారు.సామాజిక న్యాయం: పార్టీ అధిష్టానం సామాజిక సమీకరణాలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రాతినిధ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కష్టపడేవారికి గుర్తింపునిచ్చే ప్రయత్నం చేస్తుందని చిలువేరు శ్రీనివాస్ అన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ,అధ్యక్షులు సయ్యద్ ఇంతియాజ్, వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు, ఈర్ల రాజేందర్,సౌరం చిన్నయ్య,ముచ్చర్ల స్టాలిన్, కంచ శ్రీను,కడెం కుమార్,ఎల్లయ్య ప్రకాశం,లింగస్వామి,బూస మహేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో పాల్గొనాలి..!

**రిటైర్డ్ పోలీస్ అధికారులకు వీడ్కోలు:**

**--అదనపు డిసిపి : రవి --**



హనుమకొండ జిల్లా ప్రతినిధి (మౌళి అర్షం) నేటి శుభోదయ (మే 31); ఉద్యోగులు పదవి విరమణ అనంతరం సామాజిక సేవలో చురుకుగా పాల్గొనాలని, ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక ప్రయోజనాలను జాగ్రత్తగా, కుటుంబ భవిష్యత్తుకు ఉపయోగపడునట్లు వాటిని వాడుకోవాలని పోలీస్ పరిపాలన విభాగం అదనపు డీసీపీ రవి అన్నారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగం ద్వారా సేవలందించిన పలువురు పోలీసు అధికారులు ఆదివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా హనుమకొండ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో వారికి ఘనంగా వీడ్కోలు పలికి సన్మానించారు.పరిపాలన విభాగం అదనపు డీసీపీ రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎం.డి. నజీర్, ఆర్ఎస్ఐ రవికుమార్, ఏఆర్ఎస్ఐలు రమేష్, మల్లారెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు నారాయణ, అశోక్‌లను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.కార్యక్రమంలో ఏఆర్ అదనపు డీసీపీ సురేష్ కుమార్, శ్రీనివాస్, ఏసీపీలు నాగయ్య, అంతయ్య, ఆర్ఐలు సతీష్, శ్రీధర్, ఆర్ఎస్ఐ శ్రావణ్ కుమార్‌తో పాటు కుటుంబ సభ్యులు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు..

## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంలో పొగాకు నిర్మూలనపై అవగాహన కల్పించిన డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి




వికారాబాద్ మే 31నేటి శుభోదయ:హైదరాబాద్‌లో నిర్వహించిన భారత దంత వైద్య నిపుణుల మహాసభ--2026 ఆధ్వర్యంలోని ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ శస్త్రచికిత్స నిపుణుడు, భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర వైద్య విభాగం కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వైద్యులు, దంత వైద్య నిపుణులు, ఆరోగ్య రంగ ప్రతినిధులతో కలిసి ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు.కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, పొగాకు వినియోగం ప్రపంచవ్యాప్తంగా నివారించగలిగే మరణాలకు ప్రధాన కారణాల్లో ఒకటని తెలిపారు. సిగరెట్లు, బీడీలు, గుట్కా, ఖైనీ, పాన్ మసాలా వంటి పొగాకు ఉత్పత్తులు నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండె జబ్బులు, పక్షవాతం వంటి అనేక ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తాయని హెచ్చరించారు.యువత, విద్యార్థులు పొగాకు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించిన ఆయన, తల్లిదండ్రులు కూడా పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. పొగాకు వినియోగించే వ్యక్తులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా పరోక్ష ధూమపానం కారణంగా ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని పేర్కొన్నారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో వైద్య రంగ అభివృద్ధి,



ఆధునిక చికిత్సా విధానాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ప్రజారోగ్య సేవల విస్తరణ, రోగులకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందించే మార్గాలపై విస్తృతంగా చర్చించారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వైద్య నిపుణులతో అభిప్రాయాలు పంచుకోవడం ద్వారా విలువైన అనుభవాలు, కొత్త విషయాలు తెలుసుకునే అవకాశం లభించిందని తెలిపారు.సమాజాన్ని పొగాకు ప్రమాదాలపై మరింత చైతన్యవంతం చేస్తూ పొగాకు వ్యతిరేక ఉద్యమాన్ని బలోపేతం చేయాలని, పొగాకు రహిత తెలంగాణ -- పొగాకు రహిత భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. “పొగాకును మానండి -- ఆరోగ్యాన్ని కాపాడండి, కుటుంబాన్ని రక్షించండి” అనే సందేశాన్ని ప్రతి ఇంటికీ చేరవేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

: రాజశేఖర్ ఆవుటి



వికారాబాద్ మే 31నేటి శుభోదయ:వికారాబాద్ జిల్లా రాజకీయాల్లో విశేష అనుభవం కలిగిన నాయకుడు, మాజీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి రాజశేఖర్ ఆవుటి తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌ను రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకుని సముచితమైన మంత్రి పదవిని కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విజ్ఞప్తి చేశారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన, గడ్డం ప్రసాద్ కుమార్‌కు మంత్రి పదవి కల్పించడం ద్వారా సామాజిక న్యాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.దళితులు, బలహీన వర్గాలకు రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతో గడ్డం ప్రసాద్ కుమార్‌కు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని రాజశేఖర్ ఆవుటి అభిప్రాయపడ్డారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో చేనేత, జౌళి శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవంతో పాటు ప్రజా సమస్యలపై ఆయనకు ఉన్న అవగాహన రాష్ట్రానికి ఉపయోగపడుతుందని తెలిపారు.రాజకీయ జీవితంలో ఎన్నో అవకాశాలు, ఆహ్వానాలు వచ్చినప్పటికీ గడ్డం ప్రసాద్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేశారని, ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా పార్టీ పట్ల విశ్వాసం నిలబెట్టుకున్నారని అన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేల నాయకత్వంపై ఆయనకు ఉన్న నమ్మకం, పార్టీ సిద్ధాంతాల పట్ల ఉన్న నిబద్ధత ఆయన ప్రత్యేకతగా నిలిచాయని పేర్కొన్నారు.ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుకు గడ్డం ప్రసాద్ కుమార్ చేసిన కృషి విశేషమని రాజశేఖర్ ఆవుటి గుర్తుచేశారు. ప్రజలతో నిరంతరం మమేకమై పార్టీ అభివృద్ధికి సేవలందించిన నాయకుడిగా ఆయనకు మంచి గుర్తింపు ఉందన్నారు.గడ్డం ప్రసాద్ కుమార్‌కు కీలకమైన శాఖతో కూడిన మంత్రి పదవి అప్పగించడం ద్వారా పార్టీలోని అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం లభిస్తుందని, అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందనే సందేశం ప్రజల్లోకి వెళ్తుందని రాజశేఖర్ ఆవుటి అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం సానుకూలంగా స్పందించి తగిన నిర్ణయం తీసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## పదవి విరమణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



మంథని, మే -31, నేటిశుభోదయ : మంథని నియోజకవర్గం రామగిరి మండలం సెంటనరీ కాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్ ఆర్ జీ -3, ఓసీపీ -2 ఈపీ ఆపరేటర్ సబ్బని తిరుపతి పదవీ విరమణ మహోత్సవంలో మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధూకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుపతి సింగరేణి సంస్థకు చేసిన సేవలను మధూకర్ కొనియాడారు. రెండవ ఇన్నింగ్స్ సంతోషంగా, ఆరోగ్యంగా సాగాలని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. పదవీ విరమణ అనేది కొత్త జీవితానికి నాంది అని, సమాజ సేవలో కొనసాగాలని సూచించారు.

## ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ లో

### ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం



ఖమ్మం, నేటి శుభోదయ ::: మానవాళి అభివృద్ధికి గొడ్డలి పెట్టు పొగాకు అంటూ ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ కమిటీ సభ్యులు ఆదివారం ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ లో వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వడ్డె రామనాథం, రాకం శ్యామ్ బాబు మాట్లాడుతూ సొలవేసికు చెందిన ఒక చిన్న మొక్క ద్వారా తయారీ వల్ల పొగ విడుదల అవుతున్నందువల్ల దీనికి పొగాకు అనే పేరు వచ్చిందని దీని ఆకుల నుండి సిగరెట్లు తయారు చేస్తారని, దీన్ని కొన్ని తరాలు తాంబూలాల్లో కూడా ఉపయో గిస్తున్నారని క్రీస్తు పూర్వం 1400 ఏళ్ల నాడే పూర్వీకులు ఎంతగానో అభిమానించే వారని, కానీ అది మనుషుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని గ్రహించ లేదన్నారు. ఇప్పుడు ఆ పొగాకు ప్రాణాంతకంగా తయారైందని అన్నారు. పౌర సమాజం పొగాకును వ్యతిరేకిస్తుందని తెలియజేస్తూ ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు 10 అడుగుల బాహుబలి సిగరేట్ ను తయారుచేసి దహనం చేశారు. పొగాకు ద్వారా ఉత్పత్తియ్యే పదార్థాలను వ్యతిరేకిస్తున్నామని తెలియజేశారు. పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ సభ్యులు యువత నడక సాదకులు, మహిళలు పొగాకును వ్యతిరేకాస్తున్నట్లు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ కమిటీ సభ్యులు ఇకనుంచి మేము మా కుటుంబం సభ్యులు, స్నేహితులు, బంధువులు ఎవరైనా పొగాకు పదార్దాలకు దూరంగా ఉంటామని ప్రమాణం చేశారు. ప్రమాణం చేయడమే కాకుండా పొగాకు మత్తు పదార్థాలకు యువత బానిసలుగా మారి ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. సగటున దేశంలో కరోనా లాంటి మహమ్మారి వల్ల మరణించింది తక్కువే కానీ, పొగాకు వల్ల అనేక రోగాలు ఎదుర్కొంటు సుమారు 10 లక్షల మంది కుటుంబాలు రోడ్డున పడుతున్నారని, ప్రభుత్వాలు వెంటనే పొగాకు ఉత్పత్తులు నిషేదించాలని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు సీనియర్ నడక సాదకులు మందా వెంకటేశ్వర్లు,విజయ్, శ్రీనివాస్, నరసింహారావు, మురళి, రిటైర్డ్ ఉపాధ్యాయులు తాళ్ళూరి వేణు, వీరబాబు,డాక్టర్ రామకృష్ణ,పాషా,సత్యం,శంకర్,వెంకట్, రమ,రమ శేఖరం,మాధవి,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇహెచ్ఎస్ కోతలను తీవ్రంగా ఖండించిన టిఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ

- ఇహెచ్ఎస్ కోతలను రద్దు చేయాలి

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఇహెచ్ఎస్) విధివిధానాలు ఖరారు కాలేదు. హాస్పిటల్స్ తో ఒప్పందం కుదిరింది లేదు. ప్యాకేజి రేట్లు నిర్ణయించలేదు. డిజిటల్ హెల్త్ కార్డులు ఇవ్వనేలేదు. ఈహెచ్ఎస్ చందా 1.5 శాతం మినహాయింపు పై జిఒ ఇవ్వలేదు. కానీ ఆర్థిక శాఖ అత్యుత్సాహంతో ఈహెచ్ఎస్ చందా పేరిట ఉద్యోగుల మే నెల వేతనాల్లో 1.5 శాతం కోత విధించటాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. విధివిధానాలు లేకుండానే వేతనాల్లో కోత ఎలా పెడతారని ప్రశ్నించింది. ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబ సభ్యుల వివరాలు ఐఎఫ్ఎంఐఎస్ సైట్ లో ఈరోజు వరకు నమోదు చేయాలని గడువు విధించి, నిన్నటిదాకా వెబ్ సైట్ లో మార్పులు చేస్తూనే ఉన్నారు. వివరాలు పూర్తిగా తీసుకోనే లేదు. పాత నిబంధనల ప్రకారం భార్యాభర్తలు ఉద్యోగులైతే ఒక్కరే చందా చెల్లించాలి. ఇప్పుడు ఇద్దరి నుంచి మినహాయించారు. ఆధారిత కుటుంబ సభ్యులపై స్పష్టత రానేలేదు. నిజానికి ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య సంరక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. కానీ కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం ఖరీదైన సమయంలో ఉద్యోగులు కూడా కొంత భరించాలని ప్రభుత్వం కోరినప్పుడు సంఘాలు అంగీకరించాయి. అయినా వేతనంలో 1.5 శాతం కోత నిర్ణయం పట్ల ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారు. వారిలో ఉన్న సందేహాలను తొలగించి ఆరోగ్య పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాల్సిన సమయంలో అందుకు తగిన చర్యలు తీసుకోకుండా ఇంత హడావుడిగా వేతనాల్లో కోత విధించడం ఉద్యోగుల్లో పలు అనుమానాలకు తావిస్తున్నది.రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక మంత్రి వెంటనే జోక్యం చేసుకొని వేతనాల్లో కోతలు నిలివేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ రంజాన్, పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆర్థిక శాఖ తీసుకున్న ఏకపక్ష నియంతృత్వ నిర్ణయాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం అభాసుపాలవుతుందని వారు తెలియజేశారు.

## బిజెపికి వేణుమాధవ్ రాజీనామా...

నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి : భారతీయ జనతా పార్టీ క్రియాశీల సభ్యత్వానికి ఆ పార్టీ రాష్ట్ర నాయకులు నెమలికొండ వేణుమాధవ్ రాజీనామా సమర్పించారు. ఈ సందర్భంగా వేణుమాధవ్ బిజెపి రాజీనామా చేసినట్లు ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గడిచిన పది సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీలో రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా, ముషీరాబాద్, కామారెడ్డి నియోజకవర్గాల ఇన్చార్జిగా, బండి సంజయ్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్ర రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ గా నెమలికొండ వేణుమాధవ్ పార్టీకి సేవలు అందించారు. త్వరలోనే తన రాజకీయ భవిష్యత్తు కార్యక్రమాలను వెల్లడిస్తానని వేణుమాధవ్ ఈ సందర్భంగా తెలిపారు. గడిచిన పది సంవత్సరాల బిజెపి సమయంలో తనకు సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, బండి సంజయ్, రామచంద్రరావు, పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావులకు నెమలికొండ వేణుమాధవ్ ధన్యవాదాలు తెలిపారు. ఆర్ఎస్ఎస్, హిందు వాహిని నేపథ్యం కలిగిన నెమలికొండ వేణుమాధవ్ బిజెపికి రాజీనామా చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ.


-వైస్ చైర్మన్ రేణుక చిరు.

నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి :సదాశివపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రేణుక చిరు 3వ వార్డులో ఇందిరా శక్తి చీరల పంపిణీ చేయడం జరిగింది. ఇందిరా చీరను కట్టుకున్న వైస్ చైర్ పర్సన్ రేణుక చిరు.ఈ సందర్భంగా రేణుక చిరు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని, డ్వాక్రా మహిళల కోసమై రుణాలను పెంచడం జరిగిందన్నారు. ఇందిరా చీరలు చాలా చక్కగా ఉన్నాయని తాను కూడా కట్టుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, ఆర్పీలు, వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.


## ఏంఆర్ఎఫ్ లిమిటెడ్ మరియు తెలంగాణ ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ డిపార్ట్‌మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో

నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి : సివిల్ డిఫెన్స్ వాలంటీర్ శిక్షణా కార్యక్రమం అధికారిక రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకునేలోపే, అత్యవసర సమయాల్లో మొదటి స్పందనదారులుగా (ఫస్ట్ రెస్పాండర్స్) యువతను సిద్ధం చేయడం కోసం తెలంగాణ ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ డిపార్ట్‌మెంట్ “సివిల్ డిఫెన్స్ వాలంటీర్ ట్రైనింగ్” అనే సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ ఏడు రోజుల శిక్షణా కార్యక్రమం సంగారెడ్డి జిల్లా సదాశివపేటలోని ఎమ్ఆర్ఎఫ్ లిమిటెడ్ అంకెన్‌పల్లి ప్లాంట్‌లో 2026 మే 27 నుండి జూన్ 2 వరకు నిర్వహించబడుతోంది.ఈ కార్యక్రమాన్ని మే 27న ఎమ్ఆర్ఎఫ్ లిమిటెడ్,(సదాశివపేట) డిజిఎమ్ అకౌంట్స్ అవినాష్ కుమార్ సహాయ్, హెచ్ఓడి క్యూఏడి షెబిన్ జోస్ మరియు సంగారెడ్డి జిల్లా ఫైర్ ఆఫీసర్ బి. నాగేశ్వరరావు అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విపత్తులు మరియు అత్యవసర పరిస్థితుల్లో అధికారులకు అండగా నిలిచే బలమైన వాలంటీర్ల నెట్‌వర్క్‌ను నిర్మించాల్సిన అవశ్యకతను గురించి చెప్పారు.శిక్షణ పొందిన వాలంటీర్లు వైమానిక దాడులు, రసాయన ప్రమాదాలు, అణు అత్యవసర పరిస్థితులు మరియు ఇతర విపత్తుల సమయంలో కీలకమైన సహాయాన్ని అందించగలరని, ఈ చొరవ వివిధ ప్రభుత్వ విభాగాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ శిక్షణలో భాగంగా పాల్గొనేవారికి రెస్క్యూ ఆపరేషన్లు, అగ్నిమాపక పద్ధతులు, ప్రథమ చికిత్స, జనసమూహ నియంత్రణ (క్రౌడ్ మేనేజ్‌మెంట్) మరియు ఉపశమన సామగ్రి పంపిణీపై ఆచరణాత్మక శిక్షణ ఇస్తారు.సంక్షోభ సమయాల్లో వ్యవస్థీకృత మరియు సమర్థవంతమైన స్పందనను నిర్ధారించడానికి వాలంటీర్లు పోలీస్ శాఖ, ఫైర్ సర్వీసెస్, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ మరియు ఇతర అత్యవసర సహాయక విభాగాలతో ఎలా సమన్వయం చేసుకోవాలో కూడా నేర్చుకుంటారు.మరోవైపు, ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ జనరల్ శ్రీ విక్రమ్ సింగ్ మాన్ ఈ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేయాలని అధికారులను కోరారు. ఇలాంటి కార్యక్రమాలు శిక్షణ పొందిన వాలంటీర్ల బలమైన కమ్యూనిటీ నెట్‌వర్క్‌ను నిర్మించడంలో సహాయపడతాయని, అత్యవసర సమయాల్లో వారు అందించే సమయానుకూల సహాయం ప్రాణాలను రక్షించడంలో, నష్టాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన హైలైట్ చేశారు.ఈ ప్రారంభోత్సవంలో సదాశివపేట స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శ్రీ ఎస్. భిక్షపతి, సంగారెడ్డి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎస్. శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ సేఫ్టీ మేనేజర్ విజయ్ కుమార్, హెచ్ఆర్ డిపార్ట్‌మెంట్ విజయ్ పార్థసారథి, అగ్నిమాపక శాఖకు చెందిన ఇతర అధికారులు, ఎమ్ఆర్ఎఫ్ లిమిటెడ్ అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.ఈ శిక్షణా కార్యక్రమం దేశవ్యాప్తంగా విపత్తు నిర్వహణలో కమ్యూనిటీ సంసిద్ధతను బలోపేతం చేయడానికి మరియు స్వచ్ఛంద సేవను ప్రోత్సహించడానికి చేసిన ఉమ్మడి ప్రయత్నాన్ని ప్రతిబింబిస్తుంది.

## ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి :సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ని ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కేసీఆర్ గారు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ని ఆప్యాయంగా పలకరించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న చింత ప్రభాకర్ ని అభినందించారు.రానున్న రోజుల్లో ప్రజల



ఆశీర్వాదంతో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని కేసీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ భేటీలో మాజీ సిడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి గారు, మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ను నిషేదిద్దాం పర్యావరణాన్ని కాపాడదాం

మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురలీకృష్ణ

- ఘనంగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ పుట్టినరోజు వేడుకలు
- వేడుకల్లో పాల్గొన్న లయన్స్ క్లబ్ సభ్యులు బంధుమిత్రులు
- ఘనంగా సన్మానం శుభాకాంక్షలు



వైరా, నేటి శుభోదయ ::: వైరా లో లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో వైరా లోని మురలీకృష్ణ హాస్పిటల్ నందు వైరా మున్సిపల్ తొలి చైర్ పర్సన్ లయన్ డాక్టర్ కాపా చంద్రకళ ఎం జి ఎఫ్ పుట్టినరోజు వేడుకలు లయన్స్ క్లబ్ ల సభ్యులు, హాస్పిటల్స్ సిబ్బంది అత్యంత ఘనంగా నిర్వహించారు. లయన్స్ సభ్యులు శ్రేయోభిలాషులు మిత్రులు బంధుమిత్రులు కేక్ కటింగ్ చేసి దుశ్యాలువాలతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గండగల పాడు సాయిబాబా మందిరంనందు 500 స్టీల్ కంచాలు, 500 స్టీలు గ్లాసులను మందిరం నిర్వాహకులకు అందించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా డిస్పోజబుల్ ప్లేట్స్ గ్లాసులను నిషేధించాలని ఉద్దేశంతో ఆదివారం అందించామని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురలీకృష్ణ తెలిపారు. పర్యావరణ పర్యటక శాఖ కూడా జూలై ఫస్ట్ నుండి ఒక్కసారి వాడి పారేసిన




డిస్పోజబుల్ ప్లేట్స్ గ్లాసులను నిషేధించుతుందని కావున ప్రజలందరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. అనంతరం సాయిబాబా మందిరంలో మురలీకృష్ణ దంపతులను మందిర నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు, జిల్లా ఐ కేర్ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, జోన్ చైర్మన్ ఈ తోటకూర శ్రీకాంత్, రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేంద్రరావు, ఎల్సిఐఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు, క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ 12వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, జిల్లా మహిళా సెలబ్రేషన్ కోఆర్డినేటర్ 20 వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి, వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు, జాల పుల్లారావు, సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు, గంగవరపు కిషన్ రాయి, కోశాధికారి ఉయ్యూరి రామకృష్ణ, క్లబ్బు వైస్ ప్రెసిడెంట్ ఏపూరి రాజారావు, క్లబ్ సభ్యులు మరికంటి రాంగోపాల్, అబ్బూరి రమేష్, సుగ్గల మాధవి, లగడపాటి శ్రీ చరిత, లగడపాటి రాజ్యలక్ష్మి, తోటకూర గోపి, నాగేశ్వరరావు, పువ్వాళ్ళ రాము, సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు బండారుపల్లి భాస్కరరావు, దొంతె బోయిన చింతయ్య, నల్లమోతు వెంకటేశ్వరరావు, మోరిసెట్టి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత త్రాగునీటి బోర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్



వైరా, నేటి శుభోదయ ::: వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పర్మినెంట్ ప్రాజెక్ట్ గా లక్ష రూపాయలతో వైరా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఎమ్మెల్యే రాందాస్ నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురలీకృష్ణతో కలిసి ఆయన ప్రారంభించారు. రైతులు, రైతు కూలీలు గ్రామీణ ప్రజల త్రాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని పుణ్యపురం గ్రామ పరిధిలో ఉచిత త్రాగునీటి బోర్‌ను ఏర్పాటు చేశారు. ఈ బోర్ ద్వారా పుణ్యపురం, ముద్దునూరు, కేశవాపురం తదితర గ్రామాల పరిసర ప్రాంతాల్లోని పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు మరియు ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటి సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. త్రాగునీటి బోరును ప్రారంభించి అనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆయన మాట్లాడుతూ పుట్టినరోజుల పేరుతో అనేక మంది అనవసర ఖర్చులు చేస్తుంటారని, అయితే డాక్టర్ కాపా చంద్రకళ ప్రజలకు ప్రత్యక్షంగాఉపయోగపడే విధంగా త్రాగునీటి బోర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఇటువంటి సేవా కార్యక్రమాలను చేపట్టడం సమాజానికి ఆదర్శప్రాయమని పేర్కొంటూ, ప్రజా ప్రతినిధులు సేవాభావం కలిగిన ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.అనంతరం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ , చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, మురలీకృష్ణ దంపతులను ఘనంగా శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దంపతులు మరియమ్మ కృష్ణ, నాగేశ్వరరావు, మచ్చా బుజ్జి,మట్టూరు నాగేశ్వరరావు లగడపాటి ప్రభాకరరావు, ఉండ్రు శ్యాంబాబు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, రామకృష్ణ, పుల్లారావు లగడపాటి శ్రీచరిత తదితరులు పాల్గొన్నారు.

## బాసరా ఐ ఐ టీ సెలక్ట్ అయిన ఎస్కె ఉమర్ ఫారుక్



వైరా, నేటి శుభోదయ ::: బాసర ఐ.ఐ.టి.లో నిన్న ప్రకటించిన ప్రథమ సంవత్సరపు ట్రిపుల్ ఐ.టి అడ్మిషన్స్ లో వైరా మండలం నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (కేజీ )సిరిపురం నుంచి ఖమ్మం పాటి ఆదిత్య , గవర్నమెంట్ హైస్కూల్ వైరా నుంచి ఎస్.కె. ఉమర్ ఫారూక్ లు మొదటి సంవత్సరం అడ్మిషన్ కోసం సెలెక్ట్ అయ్యారని, మండల విద్యాశాఖా ధికారి చావా శ్రీనివాస రావు ఒక ప్రకటన లో తెలిపారు . సీట్లు సాధించిన విద్యార్థినీ విద్యార్థుల ను మండల విద్యాశా ఖాధికారి చావా శ్రీనివాసరావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. మాధవరావు అదే విధంగా సిరిపురం పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఇంటూరి సూర్యకుమారి అభినందించారు .అదేవిధంగా స్పోర్ట్స్ కోటాలో రెబ్బవరం హై స్కూల్ నుంచి ఎం. మణి తేజశ్వని గన్నవరం ఉన్నత పాఠశాల నుంచి ఎస్. కె.సనా ఇంటర్వ్యూ కి హాజరైనారు. ఫైనల్ లిస్టు ప్రకటించవలసి ఉన్నది.

## ఉన్నత చదువు ద్వారానే గుర్తింపు, గౌరవం లభిస్తాయి

- తల్లిదండ్రులు గర్వపడే విధంగా రాణించాలి
- కే.ఎస్.పి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గుమ్మడిదల వెంకటనారాయణ
- అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సత్కారం



వైరా, నేటి శుభోదయ ::: ఉన్నత చదువు ద్వారానే సమాజంలో గుర్తింపు, గౌరవం లభిస్తాయని, జన్మనిచ్చిన తల్లిదండ్రులు పుట్టిన ఊరు గర్వపడే విధంగా జీవితంలో రాణించాలని కె.ఎస్.పి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుమ్మడిదల వెంకట నారాయణ అన్నారు. ఆదివారం వైరా పట్టణంలో కుమ్మర శాలివాహన ప్రజాపతి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుమ్మడిదల వెంకట నారాయణ అధ్యక్షతన 2025-26 విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించిన 30 మంది విద్యార్థులను విద్యార్థులను ఘనంగా సత్కరించారు. శాలువాతో సన్మానించి, షీల్డ్ బహుకరించారు. కొంత నగదు బహుమతి కూడా అందించారు. ఈ సందర్భంగా గుమ్మడిదల వెంకట నారాయణ మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం అడ్డుకాకూడదని, అవరోధాలను అధిగమిస్తూ శ్రద్ధగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉన్నత చదువు ద్వారానే సమాజంలో గుర్తింపు, గౌరవం లభిస్తాయని తెలిపారు. ఇష్టపడి శ్రద్ధగా చదువుకొని తలరాతను మార్చుకోవాలని తెలిపారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులు, పుట్టిన ఊరు గర్వపడే విధంగా జీవితంలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మల్లెల వెంకటనారాయణ, కెఎస్.పి అశ్వరావుపేట ఇంచార్జ్ దరిపెల్లి వెంకటనారాయణ, సత్తుపల్లి ఇంచార్జ్ పాటిబండ్ల రామకృష్ణ, కె.ఎస్.పి నాయకులు కొలిచలం బ్రహ్మయ్య, కొలిచలం గీత,మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, ఇలాసాగరం నరేష్, ఎల్ఐసి వెంకటేశ్వరరావు, దరిపెల్లి శ్రీను, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, కొత్తపల్లి నవీన్, ఇనగంటి ప్రసాద్, దండు కృష్ణ, పొనుగోటి లక్ష్మణ్, విలాసాగరం వెంకటేశ్వరరావు, శాదరాసిపల్లి జానీబాబు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## 27.70 కోట్ల నిధులతో నిర్మిస్తున్న హై లెవెల్ ల్ వంతెనను పరిశీలిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ



నేటి శుభోదయ సంగారెడ్డి ప్రతినిధి:దామోదర్ రాజానరసింహ గారు ఈరోజు అందోల్



నియోజకవర్గంలోని మునిపల్లి మండలం గార్లపల్లి గ్రామం వద్ద సింగూర్ బ్యాక్ వాటర్ పై రూ. 17.70 కోట్ల నిధులతో నిర్మిస్తున్న హై లెవెల్ వంతెన పనులను పరిశీలించారు.నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న మంత్రి, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ వేగవంతంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే గార్లపల్లి గ్రామం నుండి మండల కేంద్రానికి సుమారు 20 కిలోమీటర్ల దూరం తగ్గి ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. అలాగే ఈ ప్రాజెక్టు ప్రాంతీయ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని మంత్రి పేర్కొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

పంపిణీ చేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి



వికారాబాద్ మే 31నేటి శుభోదయ:తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు వికారాబాద్ పట్టణంలోని 25వ వార్డుకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యక్షుడు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులను 25వ వార్డు కౌన్సిలర్ బి. వినోద్ కుమార్ లబ్ధిదారులకు అందజేశారు.ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జగదీష్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. ప్రజా సేవలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని నాయకులు పేర్కొన్నారు. జై కాంగ్రెస్, జై జై ప్రసాద్ అన్న నినాదాలతో కార్యక్రమం ముగిసింది.

## మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గ పర్యటన


మునిపల్లి, రాయికోడ్ మండలాలలో సుడిగాలి పర్యటన.



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: బుధేర లోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల లలో అకడమిక్ బ్లాక్ బిల్డింగ్ నిర్మాణం పై స్థల పరిశీలన. లింగంపల్లి లోని రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ లో నూతనంగా నిర్మించే ప్రతిపాదిత స్కూలు భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలన . కంకోల్ రోడ్డు టోల్ గేట్ దగ్గర తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో ప్రతిపాదిత టూరిజం హోటల్ , కన్వెన్షన్ సెంటర్ నిర్మాణ స్థల పరిశీలన. అనంతరం మునిపల్లి మండలం గార్లపల్లి - తక్కలపల్లి గ్రామాల మధ్య నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జి పనులను మంత్రి పరిశీలించారు. పర్యటనలో భాగంగా సింగూరు ప్రాజెక్టు డ్యాం బ్యాక్ వాటర్ గ్రామాలను అనుసంధానం చేసే రోడ్డు, బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ పర్యటనలో మక్త క్యాసారం నుండి రాయికోడు మండలం లోని హస్నాబాద్, మొగుడంపల్లి, కర్చల్ , సంగీతం గ్రామాల మీదుగా నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గ పర్యటన.ఈ పర్యటనలో మునిపల్లి మండలం బుధేర గ్రామంలో సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో సుమారు 6 కోట్ల 80 లక్షలతో నూతనంగా నిర్మించ తలపెట్టిన అకడమిక్ బ్లాక్ (24 తరగతి గదులు) నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం కాలేజీ ప్రాంగణం లో క్షేత్ర స్థాయిలో పర్యటించారు. గురుకుల మహిళా డిగ్రీ కళాశాల లలో మౌలిక సదుపాయాల కల్పన పై కాలేజీ ప్రిన్సిపాల్, ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. సాంఘీక సంక్షేమ శాఖ గురుకుల సొసైటీ నిధులతో పాటు వీ=ఖీ సంస్థ జూ= నిధులతో ఈ అకడమిక్ బ్లాక్ ను నిర్మిస్తున్నామన్నారు మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ గారు.అనంతరం, మునిపల్లి మండలం లింగంపల్లి గ్రామంలో ఉన్న తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ సొసైట్ సంస్థ స్కూల్, రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ లో గత సంవత్సరం కూలిపోయిన పాత భవన స్థలం లో సుమారు 11 కోట్ల రూపాయల నిధులతో నిర్మించ తలపెట్టిన అకడమిక్ బ్లాక్ నిర్మాణ స్థలాన్ని పరిశీంచారు. పర్యటన లో బాగంగా కంకోల్ రోడ్డు టోల్ గేట్ వద్ద తెలంగాణ టూరిజం ఆధ్వర్యం లో 3 ఎకరాల విస్తీర్ణం లో సుమారు 25 కోట్ల రూపాయలతో నిర్మించ తలపెట్టిన ప్రతిపాదిత హరిత హోటల్, కన్వెన్షన్ సెంటర్ స్థలాన్ని పరిశీలించారు. మునిపల్లి మండలం లోని గార్లపల్లి - తక్కడపల్లి గ్రామాల మధ్య నిర్మిస్తున్న హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం హస్నాబాద్, ఇందురు, కర్చల్, బుధేర, సీలూర్ రోడ్డు పరిశీలించారు. ముక్త క్యాసారం - తాటిపల్లి, రాయికోడ్ మండలం కోడూరు నుండి సింగీతం గ్రామం వరకు నిర్మిస్తున్న డబుల్ రోడ్డు ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ గిరిధర్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ పాండు, ఇంజనీరింగ్ అధికారులు, మునిపల్లి, రాయికోడ్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతీష్ కుమార్, బాలాజీ నరసింహులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్ లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గంధసిరిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవరపల్లి అనంతరెడ్డి మాతృమూర్తికి నివాళులర్పించిన ఖమ్మం ఎంపీ

- స్థానిక పాఠశాలలో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం




ఖమ్మం, ముదిగొండ, నేటి శుభోదయ ::: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవరపల్లి అనంతరెడ్డి మాతృమూర్తి మహాలక్ష్మమ్మ ఇటీవల మరణించగా ఆదివారం వారి స్వగ్రామం గంధసిరిలో దశదినకర్మ నిర్వహించగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరై మహాలక్ష్మమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవరపల్లి అనంతరెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అందరూ ధైర్యంగా ఉండాలని సూచించారు.



- వాటర్ ప్లాంట్ ప్రారంభం

గంధసిరి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో వాటర్ ప్లాంట్ ను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రారంభించారు. దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీకి స్థానిక విద్యార్థులు, గ్రామస్తులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ కోటా రాంబాబు, నాయకులు కిలారు మనోహర్, వట్టికూటి సైదులు, ఏనుగు మహేష్, కన్నెబోయిన సీతారామయ్య, మందడపు శ్రీను, పలువురు సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనారిటీ విద్యార్థులకు విదేశీ విద్యకు ఆర్థిక తోడ్పాటు



వికారాబాద్ మే 31నేటి శుభోదయ:విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే మైనారిటీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి విదేశీ విద్యా సహాయ పథకం కింద దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ వెల్లడించింది. ఈ పథకం ద్వారా అర్హులైన విద్యార్థులకు విదేశీ విశ్వవిద్యాలయాల్లో స్నాతకోత్తర, పరిశోధనా విద్యాభ్యాసం కోసం ఆర్థిక సహాయం అందించనున్నారు.దరఖాస్తుల స్వీకరణ జూన్ 1 నుంచి జూన్ 30, 2026 సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది. అమెరికా, బ్రిటన్, కెనడా, జర్మనీ, జపాన్ తదితర దేశాల్లో గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం పొందిన మైనారిటీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.ఈ పథకం కింద ఎంపికైన విద్యార్థులకు రూ.20 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు విదేశీ ప్రయాణానికి ఒకవైపు విమాన ప్రయాణ ఖర్చుల కోసం రూ.60 వేల వరకు మంజూరు చేయనున్నారు.ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసిన అభ్యర్థులు తమ దరఖాస్తు ప్రతితో పాటు అవసరమైన ధృవపత్రాలను జూలై 31, 2026 సాయంత్రం 5 గంటలలోపు వికారాబాద్ జిల్లా మైనారిటీ సంక్షేమ కార్యాలయానికి సమర్పించాల్సి ఉంటుంది. తప్పుడు లేదా నకిలీ పత్రాలు సమర్పించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అధికారులు హెచ్చరించారు.అర్హత కలిగిన మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విదేశీ విద్య లక్ష్యాలను సాధించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కోరింది.

## మియాపూర్‌లో ఘనంగా నిర్వహించిన ఈ పి ఎల్ సీజన్--3 బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ..:సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ క్రికెట్ అకాడమీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో మియాపూర్‌లోని నీలిమా గ్రీన్స్‌లో నిర్వహించిన ఈ పి ఎల్ సీజన్--3 బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెట్టి కుసుమకుమార్ , ఏ ఐ సి సి కార్యదర్శి, కె జి ఎఫ్ వ్యవస్థాపకులు ,అధ్యక్షులు, ఒడిశా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, వి.జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ , టి పి సి సి ప్రధాన కార్యదర్శి, చందన్‌ఇండియన్ క్రికెట్ ప్లేయర్ హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన జట్లు, రన్నరప్ జట్లు మరియు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లకు ట్రోఫీలు, మెడల్స్ , ప్రశంసా పురస్కారాలను అందజేశారు. అలాగే మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, బెస్ట్ బ్యాట్స్‌మన్, బెస్ట్ బౌలర్, బెస్ట్ ఫీల్డర్, ఎమర్జింగ్ ప్లేయర్ అవార్డులను విశేష ప్రతిభ, క్రమశిక్షణ , క్రీడాస్ఫూర్తి ప్రదర్శించిన క్రీడాకారులకు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం మరియు పోటీతత్వ స్ఫూర్తిని పెంపొందించడంలో క్రీడల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. యువ క్రికెటర్లకు ఉత్తమ వేదికను కల్పిస్తూ క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ క్రికెట్ అకాడమీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో విశేష కృషి చేసిన యలమంచి ఉదయ్ కిరణ్ , యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్, మనస్ ముత్తవరపు , సి వో ఈ సి క్రికెట్ అకాడమీ వ్యవస్థాపకులు, అలాగే కోచ్‌లు దివాకర్ , విష్ణు లకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అభిషేక్ గౌడ్ , కావూరి ప్రసాద్ , కట్ల శేఖర్ రెడ్డి , రవీందర్ రెడ్డి , నడిమింటి కృష్ణ , అశోక్ , శ్రీ మూర్తి , రావిపాటి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, బాబ్జీ , సత్యనారాయణ , సాంబయ్య , సాయి కృష్ణ , రవి కుమార్, బాల సరస్వతి , నర్సింలు , విజయలక్ష్మి, నరేందర్ , చంద్రమౌళి , రావిపాటి కోటేశ్వరరావు, రఘునాథ్ , గోపీనాథ్ , సుబ్బారాయుడు , రమణ , శరత్ , సంజయ్ , వినోద్ , కృష్ణ , వాసు , భార్గవ్ , ఉదయ్, తేజ, రామ్, నాని , సుబ్బారావు , రామ్మోహన్, వైభవ్, నవీన్ , నిశాంత్, దివాకర్ , గిరి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.అలాగే పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు, తల్లిదండ్రులు, క్రీడాకారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, క్రీడాభిమానులు, శ్రేయోభిలాషులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అందరి సహకారం, భాగస్వామ్యం ఈ కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకువచ్చింది.చివరగా విజేతలకు ట్రోఫీలు, బహుమతులు అందజేయడంతో పాటు ఘనమైన సంబరాల మధ్య కార్యక్రమం ముగిసింది.

## కాంగ్రెస్ ముదిరాజులకు ఇచ్చిన హామీని నిలబెడుతుంది..

ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర జ్ఞానేశ్వర్ ..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. :కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులకు ఇచ్చిన హామీని నిలబెడుతుందని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బోర జ్ఞానేశ్వర్ అన్నారు. తెలంగాణ ఐక్య ముదిరాజ్ శేర్లింగంపల్లి నియోజకవర్గం ఖానా మెట్ శాఖ పదవి వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో ముదిరాజులకు బిసి - డి నుండి బిసి ఏలో చేర్చే ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ బిసి సమాజంలో మొదటి వరుసలో ఉన్న ముదిరాజులు రాజకీయంగా ఇంకా వెనుకబడి ఉన్నారని ముదిరాజులకు మంచి అవకాశం కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం ముదిరాజులకు ఎలాంటి మేలు చేయలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ కుటుంబ సర్వే నిర్వహించి తెలంగాణలో ఉన్న వివిధ సామాజిక వర్గాల స్థితిగతులపై సమగ్ర నివేదిక ఇచ్చిందని ఆయన తెలిపారు. ఆ నివేదిక ప్రకారం సామాజిక వర్గాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివయ్య ముదిరాజ్ మాట్లాడుతూ జనాభా లెక్కల ప్రాతిపదికన తెలంగాణ ప్రభుత్వం ముదిరాజు లెక్కన చూపించడం చాలా సంతోషకరమైన విషయమని అదే విధంగా ముదిరాజ్ వెనుకబడిన వర్గానికి చెందిన వ్యక్తులకు ప్రభుత్వం వెనువెంటనే పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్, శేర్లింగంపల్లి కాంగ్రెస్ ఇన్చార్జి జగదీష్ గౌడ్,ఖానా మెట్ శాఖ అధ్యక్షులు కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి సుధాకర్, ఆలయ కమిటీ అధ్యక్షులు సతీష్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు వివిధ ముదిరాజ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మంథనిలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

విద్యార్థులకు క్రీడా, సంగీత విద్యా వసతులు అందుబాటులోకి తీసుకురావాలి

రాబోయే విద్యా సంవత్సరం నాటికి సంగీత పాఠశాల ప్రారంభానికి చర్యలు

గంగపురి ఎంపీపీ ఎస్ పాఠశాల, రావులచెరువు, అయ్యగారి చెరువులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని, మే-31, నేటిశుభోదయ :విద్యార్థులకు మెరుగైన క్రీడా, సంగీత విద్యా వసతులు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.మంథని పట్టణంలోని గంగపురి ప్రాంతంలో ఉన్న ఎంపీపీ ఎస్ పాఠశాల, పాఠశాల క్రీడా మైదానం, సంగీత పాఠశాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదివారం పరిశీలించారు. అనంతరం మంథని మున్సిపల్ పరిధిలోని రావులచెరువు, అయ్యగారి చెరువులను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గంగపురి ఎంపీపీ ఎస్ పాఠశాల క్రీడా మైదాన అభివృద్ధికి అవసరమైన అంచనాలను సిద్ధం చేసి త్వరితగతిన సమర్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన క్రీడా సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు.సంగీత పాఠశాల కు అవసరమైన రెన్యువేషన్ వర్క్స్ పూర్తిచేసి రాబోయే విద్యా సంవత్సరం నాటికి సంగీత పాఠశాల ప్రారంభించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం రావులచెరువు, అయ్యగారి చెరువులను పరిశీలించిన కలెక్టర్, రావులచెరువు సమీపంలో ప్రజల రాకపోకలకు అనుకూలంగా రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ పర్యటనలో మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత శాఖల అధికారులు జిల్లా కలెక్టర్ వెంట పాల్గొన్నారు.



## వడదెబ్బ కు వానరం మృతి



ఘనంగా అంత్యక్రియలు నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ఎండ తీవ్రత కు వానరం మృతి చెందటంతో గ్రామస్తులు అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు. మండలం లోని మంగాపురంతండా లో ఆదివారం ఓ వానరం ఎండ తీవ్రత కు గ్రామస్తులు చూస్తుండుగానే ప్రధాన సెంటర్ లో కుప్పకూలింది. గత కొంత కాలం నుంచి గ్రామంలో రామాలయం దగ్గర నిత్యం సంచరిస్తుంది. రామాలయం వద్ద ఎండ దెబ్బకు మృతి చెందటంతో గ్రామస్తులు వానరంకు కుంకమ్మ చల్లి, డప్పు వాయిద్యాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహాకార సంఘం ఉపాధ్యాక్షుడు దీర్ఘావత్ రాధాకృష్ణమూర్తి, కోటేశ్వరరావు, నాగరాజు, తేజావత్ శంకర్, బీ.వెంకటేశ్వర్లు, తేజావత్ మల్లిఖార్జున్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.




## 3 నుంచి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు




నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: కానిస్టేబుల్ బాణోత్ ప్రసాద్ జ్ఞాపకార్థం ఈ నెల 3 నుంచి జిల్లా స్థాయి. క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆజ్వండా యూత్ ప్రతినిధులు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు....కానిస్టేబుల్ ప్రసాద్ ను స్మరించకుంటూ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో యువత లో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికితీసేందుకు తండా యూత్ కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 3 నుంచి జిల్లా స్థాయి లో క్రికెట్ టోర్నమెంట్ కి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కావునా ఆసక్తి గల క్రీడాకారులు పోటీలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. విజేతలకు షీల్డ్, నగదు బహుమతులను అందించనున్నట్లు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో ఆజయతండా యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశ్వీరదించిన రాయల



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: మండలం లోని కోరట్లగూడెం లో ఆదివారం చిన్నారులను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు ఆశ్వీరదించారు. గ్రామం లోని బచ్చలకూరి నాగేశ్వరరావు-సునీత కుమారుడు, కుమార్తె కార్తీక్, కార్తీక ల పుష్పాలంకరణ, పంచెకట్టు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామ్ నగర్, 22 వ వార్డులో గ్రామైక్య సంఘ మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:సంగారెడ్డి పట్టణం లోని 22 వ వార్డ్ రామ్ నగర్ లో గ్రామైక్య మహిళా సంఘ సభ్యులకు నిర్మలా జగ్గారెడ్డి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. రామ్ నగర్, రామ్ మంధిర్ లోని ఆమె స్వగృహం లో , స్థానిక కౌన్సిలర్ శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యం లో ఈ చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతిగా ఉందని, ఏ ప్రభుత్వ కార్యక్రమం మొదలుపెట్టినా మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. మహిళలకు నాణ్యమైన చీరలను పంపిణీ చేస్తుందని, గత ప్రభుత్వం లో పంపిణీ చేసిన చీరలను పొలాల వద్ద బెదురు కోసం వాడిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అశోక్ రెడ్డి, వార్డు పెద్దలు కల్పన తదితరులు పాల్గొన్నారు.



## నిజాయితీని చాటుకున్న ఆర్టీసీ కండక్టర్

**-మహేశ్వరం డిపోకు చెందిన కండక్టర్ ఎం రాజు. డ్రైవర్ కృష్ణయ్య**




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి మే 31:మహేశ్వరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు టిఎస్08జి0165 గల బస్సు అఫ్జల్గంజ్ నుండి రాణి పేటకు వస్తుండగా ఒక ప్యాసింజరు పెద్ద ఆదిరాల్లో బస్సు ఎక్కాడు అతను తిరుగు ప్రయాణంలో రాణి పేటలో ఫోన్ ఇవ్వడం జరిగింది. కండక్టర్ బస్సులో ఫోను గుర్తించి దగ్గర ఉంచుకున్నాడు రిటన్ లో వచ్చేటప్పుడు ప్యాసింజర్ నా ఫోను పోయింది సార్ బస్సులో మర్చిపోయాను మీకు ఏమైనా దొరికిందా అని అడిగాడు. ఆ ప్యాసింజర్ కండక్టర్ ని ఉంది,కానీ అది నీది అని గ్యారెంటీ ఏంది అని అడిగాడు సార్ నా ఫోను పాస్వర్డ్ నాకు తెలుసు కావాలంటే నా పాస్వర్డ్ కొడతాను ఓపెన్ అయితే నాది అనుకోండి స్మార్ట్ ఫోన్ ఫ్లాష్ వన్ ఫోన్ దాని ఖరీదు 21 వేల రూపాయలు ఉంటుంది కాకపోతే కాదు అనుకోండి అని చెప్పడం జరిగింది వెంటనే స్పందించిన కండక్టర్ సరే కొట్టు అని అన్నాడు ఆ వెంటనే కొట్టాడు ప్యాసింజర్ పాస్వర్డ్ అది ఓపెన్ అయింది అది అతనిదే అని గుర్తించి కండక్టర్ రాజు డ్రైవర్ కృష్ణ అతనికి ఇచ్చి మానవత్వం చాటుకున్నారు దీనికి డిపో మేనేజర్ డిపో సిబ్బంది ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

## టీడీపీ కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే ఏలూరి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇటీవల నిర్వహించిన డిజిటల్ మహానాడు కార్యక్రమం తొలి రోజు (మే 27) ప్రమాదవశాత్తు గాయపడి ఖమ్మంలోని స్తంభాద్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్త బైరు అప్పారావును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పర్చూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదివారం పరామర్శించారు. ఆసుపత్రికి వెళ్లిన ఎమ్మెల్యే అప్పారావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలు తెలుసుకుని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఏలూరి తో పాటు ఖమ్మం జిల్లా తెలుగు యువత నాయకులు వక్కంతుల వంశీ, కన్నీటి పృథ్వి, మల్లెంపాటి రాము, నాగండ్ల లక్ష్మణ్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## 11 ఏళ్ల కలయిక ... అవదుల్లేని ఆనందం

**-గతాన్ని నెమరేసుకొని... ఆనందాన్ని పంచుకొని**

**-ఆప్యాయ పలకరింపులు.. ఆత్మీయ కరచాలనాలు**

**-చదువులమ్మ బడి - అమ్మ ఒడి**

**-ఘనంగా 2014 -15 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం**




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మే 31: ఆనాటి జ్ఞాపకాలు ఎప్పటికీ మధురస్మృతులే. ఆప్యాయ పలకరింపులు.. ఆత్మీయ కరచాలనాలు.. భావోద్వేగ సన్నివేశాలు వెరసి పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి వేదికయ్యింది. యాచారం మండలం కురిమిద్ద ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి 2014 - 15వ సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు కురిమిద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం సమావేశమయ్యారు. పూర్వ విద్యార్థులు 11 సంవత్సరాల తర్వాత కలుసుకొని చాలా ఉత్సాహంగా గడిపారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని చేపట్టారు. గతాన్ని నెమరేసుకొనీ.. ఆనందంగా గడిపారు. ఒకరితో ఒకరు గతాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా వారంతా తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. దేశ, విదేశాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో స్థిరపడినవారు ఒక చోట కలుసుకుని పాత జ్ఞాపకాలను తలచుకున్నారు. 11 సంవత్సరాల తర్వాత స్నేహితులంతా ఒకేచోట చేరడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. మానవ జీవితంలో కులమతాలకు అతీత కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్టాలిన్ నగర్ లో నాలా పనులు త్వరగా పూర్తి చేయాలి అదనంగా 160 మీటర్ల నాలా పనులు చేపట్టాలి..

**యంసిపిఐ(యు) నాయకుల డిమాండ్..**



మియాపూర్ నేటి శుభోదయ .. : పిమియాపూర్ సర్కిల్ 48 పరిధిలోని స్టాలిన్ నగర్ లో నిర్మిస్తున్న నాలా పనులు త్వరగా పూర్తిచేయాలని, ఇప్పుడు నిర్మిస్తున్న దానికంటే ఆధారంగా 160 మీటర్ల నాలా పనులు చేయాలని యంసిపిఐ(యు) నాయకులు సిఎంసి మియాపూర్ సర్కిల్ 48 అధికారులకు డిమాండ్ చేశారు. స్టాలిన్ నగర్ లో జరుగుతున్న నాల నిర్మాణ పనులను యంసిపిఐ(యు) సందర్శించారు. స్టాలిన్ నగర్ కు ఆనుకొని ఉన్న దొంగల గుట్ట ఎగువ ప్రాంతం నుండి వర్షం నుంచి వచ్చే వరద నీటితో స్టాలిన్ నగర్ వాసులు ప్రతిసారి అనేక ఇబ్బందులు పడుతున్నారని గత 8 సంవత్సరాలుగా జిహెచ్ఎంసి అధికారులకు అనేకసార్లు విన్నపాలు చేసిన ఫలితంగా నాలా పనులు జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న స్టాలిన్ నగర్ వరదనీటి నాలా పనులు ప్రజలకు ఇబ్బంది కలగకముందే రాబోయే వర్షాకాలం లోపు పూర్తి చేయాలని అలాగే స్టాలిన్ నగర్ కు ఆనుకొని ఉన్న అదనంగా 160 మీటర్ల నాల పనులు కూడా వీటితో పాటు పూర్తి చేయాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. నాలో పనులను సందర్శించిన వారిలో యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్, నాయకులు ఈ భాగ్యమ్మ, ఎన్ నాగభూషణం, డి శ్రీనివాసులు, శంకర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పాత పనులకు కొత్త శిలాఫలకాలు ప్రజలను మోసంచేస్తున్న కాంగ్రెస్

**విలీన గ్రామాలను పూర్తిగా విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం :మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



వరంగల్ ప్రతినిధి,మే 31 (నేటి శుభోదయ) : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విలీన గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులను తమ ఖాతాలో వేసుకునేందుకు కాంగ్రెస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు.ఆదివారం వరంగల్ జీడబ్ల్యూఎంసీ 15వ డివిజన్ పరిధిలోని మొగిలిచెర్ల, గోపాలరెడ్డి నగర్, రెడ్డిపాలెం గ్రామాల్లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలోనే మొగిలిచెర్ల గ్రామానికి సొసైటీ గోదాం, బ్యాంకు, రోడ్లు, సైడ్ కాలువలు, అనుసంధాన రహదారులు వంటి అనేక అభివృద్ధి పనులు జరిగాయని గుర్తుచేశారు. గోపాలరెడ్డి నగర్ ప్రజలకు ఇండ్ల పట్టాలు అందించిన ఘనత కూడా బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు.పాత పనులకు కొత్త శిలాఫలకాలు వేయడం తప్ప ప్రస్తుత ఎమ్మెల్యే సాధించింది ఏమీలేదని ఏద్దేవ చేశారుకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విలీన గ్రామాల అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో మంజూరైన పనులకే శంకుస్థాపనలు చేస్తూ ప్రచార ఆర్భాటం చేస్తున్నారని, కొత్తగా ఒక్క అభివృద్ధి కార్యక్రమాన్నైనా చూపించాలని సవాల్ విసిరారు. రైతులకు అవసరమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలు కూడా మంజూరు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుంచాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామాల్లో ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని సూచించారు.త్వరలో చేపట్టనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసి, గ్రామ మరియు బూత్ స్థాయి కమిటీలను బలోపేతం చేయాలని కోరారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకే గుర్తింపు, ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు.అలాగే ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఓటును కాపాడేందుకు కృషి చేయాలని ధర్మారెడ్డి సూచించారు.ఈ సమావేశంలో ఏనుమాముల మార్కెట్ మాజీ చైర్మన్ చింత సదానందం,15,16 17వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్‌ఫీల్డ్ హైవే పై సర్వీస్ రోడ్ ఏర్పాటు చేయండి

**- ఎస్సీ, ఎస్టీలకు స్వయం ఉపాధి రుణాలు, ఉచిత బోరుబావులు మంజూరు చేయాలి**

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు వినతి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ హైవే, రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలతో పాటు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని హైదరాబాద్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఒక సమగ్ర వినతిపత్రం సమర్పించారు. ఖమ్మం - దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంతో ఇబ్బందులు పడుతున్న జిల్లా ప్రజలకు సర్వీసు రోడ్లు నిర్మించడంతో పాటు, దళిత, గిరిజన నిరుద్యోగులకు ఉపాధి రుణాలు, పేద రైతులకు వ్యవసాయ బోరుబావులు మంజూరు చేయాలని ఆయన ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.ఖమ్మం నుంచి దేవరపల్లి వరకు నూతనంగా నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే పై సర్వీస్ రోడ్డు లేకపోవడం వల్ల జిల్లా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నెల్లూరి కోటేశ్వరరావు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నాగ్పూర్ - అమరావతి క్రాస్ నుంచి వైరా ఎగ్జిట్ వరకు ఉన్న 19.600 కిలోమీటర్ల నుంచి 33.200 కిలోమీటర్ల మార్గంలో రైతుల భూముల మధ్యలోంచి రోడ్డు నిర్మాణం జరిగిందని వివరించారు. దీనివల్ల పొలాలు రెండు భాగాలుగా విడిపోయి, వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాక్టర్లు, హార్వెస్టర్లు వెళ్లేందుకు, పండిన ధాన్యాన్ని ఇళ్లకు చేర్చేందుకు దారి లేకుండా పోయిందని , అదేవిధంగా జిల్లా ప్రజలు కూడా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ భూములన్నీ నాగార్జున సాగర్ ప్రాజెక్టు కమాండ్ ఏరియా కింద ఉన్నాయని, రోడ్డు నిర్మాణంతో వాగులు, కాలువలు దాటి పశువులను మేతకు తీసుకెళ్లడం ప్రజలకు, రైతులకు కత్తిమీద సాములా మారిందని పేర్కొన్నారు. ఈ సమస్యకు తక్షణ పరిష్కారంగా హైవేకు ఇరువైపులా సర్వీసు రోడ్లు నిర్మించి జిల్లా ప్రజలను ఆదుకోవాలని ఆయన కోరారు.నిరుపేద దళిత, గిరిజన కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం కోసం కేంద్ర బడ్జెట్ నుంచి పత్యేక రుణాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. దినసరి కూలీలుగా ఉంటూ ఆర్థికంగా వెనుకబడిన యువత స్వయం ఉపాధి పొందేలా కేంద్ర ప్రభుత్వ పథకాలను వారికి వర్తింపజేయాలని కోరారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లా సింగరేణి మండలం మాధారం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం ఒడ్డుగూడెం, మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం బాలాజీ తండా గ్రామాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ అభ్యర్థులకు ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల చొప్పున స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తులను మంత్రికి అందజేశారు.అలాగే, సింగరేణి మండలం మాధారం గ్రామానికి చెందిన పేద ఎస్సీ, ఎస్టీ రైతుల వ్యవసాయ భూములకు సాగునీటి సదుపాయం కల్పించాలని మంత్రిని కోరారు. సరైన నీటి వసతి లేక, సొంతంగా బోరుబావులు తవ్వించుకునే స్థోమత లేక ఎంతోమంది పేద రైతుల భూములు బీడువారుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక సాగునీటి పథకాలైన పీఎం-కుసుమ్ , పీఎంకేఎస్‌వై ద్వారా ఈ గ్రామంలోని అర్హులైన రైతులకు ఉచితంగా బోరుబావులు, పంపుసెట్లు మంజూరు చేయాలని విన్నవించారు. తాను స్వయంగా క్షేత్రస్థాయిలో రైతుల దరఖాస్తులను పరిశీలించానని, కేంద్రం ఆదుకుంటే ఆయా కుటుంబాల సామాజిక, ఆర్థిక స్థితిగతులు అనూహ్యంగా మెరుగుపడతాయని నెల్లూరి కోటేశ్వరరావు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వివరించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.

## నిజమైన తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపుతో పాటు సంక్షేమం అందాలి

ఖమ్మం, నేటి శుభోదయ ::: అర్హులైన తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపుతో పాటు సంక్షేమం అందించాలని నిర్ణయించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని టిఎన్ జి ఓ (ఈ) బ్లాక్ కాలనీ 22వ వార్డు లో ఉంటున్న నేను అనగా తెలగమళ్ళ గోవింద రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కొరకు రెవెన్యూ డిపార్ట్మెంట్లో ఉద్యోగం చేస్తూ తిరుమ లాయపాలెం మండలంలో ఆటో కి మైకులు కట్టుకొని తెలంగాణ రాష్ట్రం అవసరాన్ని గురించి గ్రామ గ్రామాన వీధి వీధిన ప్రచారం చేశాను .2002 ప్రాంతంలో తిరుమలాయ పాలెం మండలం తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్స్ జేఏసీ పక్షాన ఎం. స్వామిగౌడ్, దేవి ప్రసాద్, ఖమ్మం జిల్లా జేఏసీ నాయకులు కూరపాటి రంగరాజు, ఏలూరి శ్రీనివాసరావు, ప్రొఫెసర్ కనకచారి, తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ గా ఉన్న ప్రొఫెసర్ కోదండరాం సార్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో సకల జనుల సమ్మె, వంటావార్పు మానవహారం సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు వంటి అనేక కార్యక్రమాలు నాయకత్వం వహించి నిర్వహించడం జరిగింది. అక్కడి నుండి ట్రాన్స్ఫర్ లో ఇల్లేందు, సత్తుపల్లి తదితర మండలాల్లో ఉద్యోగ నిర్వహణ నిమిత్తం వెళ్లడం వల్ల ఆయా మండలాల్లో కూడ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం లో చాలా చురుకుగా పాల్గొన్నాను. వాస్తవానికి సత్తుపల్లి పరిసర ప్రాంతాలు మొత్తం పక్కనే ఉన్న ఆంధ్ర ప్రాంత సంస్కృతి కలిగిన వాళ్లు ఎక్కువగా ఉంటారు, అటువంటి క్లిష్టమైన ప్రదేశంలో కూడా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని భుజానే వేసుకొని కీలకంగా పని చేశాను. 2014లో తెలంగాణ సంబరాల కమిటీ అధ్యక్షులుగా భద్రాచలం మొబైల్ కోర్టు జడ్జి, సత్తుపల్లి నియోజకవర్గ ఎన్నికల అధికారిగా ఉన్న వి. వెంకటాచారి చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర సాధన ప్రశంసా పత్రాన్ని నాకు బహూకరించారు. నేను రెవెన్యూ డిపార్ట్మెంట్లో ఒక చిన్న ఉద్యోగాన్ని చేసుకుంటూ కూడ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి నా వంతు సహాయ సహకారాన్ని అందించడం జరిగింది. ఇప్పుడు నా వయసు 66 సంవత్సరాలు నేను రిటైర్డ్ అయి దాదాపుగా ఎనిమిది సంవత్సరాలు అవుతుంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసి నటువంటి తెలంగాణ ఉద్యమకారులకు మన



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయుటకు లేదా కొన్ని సంక్షేమ పథకాలను ఇవ్వడానికి నిర్ణయించడం చాలా సంతోషదాయకం అందుకు ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నిర్ణయించిన మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి అభినందనలు ధన్యవాదాలు . 2014 వరకు జరిగినటువంటి తెలంగాణ ఉద్యమంలో నిజంగా పని చేసినటువంటి వారికి మాత్రమే తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చే సంక్షేమ పథకాలు అందాలని అందుకు తగిన విధంగా రూపకల్పన చేయాలని కోరుతున్నాం. మొదటి కేటగిరి తెలంగాణ ఉద్యమంలో తమ ప్రాణాలను త్యాగం చేసినటువంటి వారి కుటుంబాలకు ఇవ్వాలి రెండోది తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేస్తున్న క్రమంలో అక్రమ కేసులు నిర్బంధాలకు గురైనటువంటి వారికి అంగవైకల్యానికి అనారోగ్యానికి ఆర్థిక ఇబ్బందులకు గురైన వారికి ప్రాధాన్యమివ్వాలి. తెలంగాణ ఉద్యమంలో పనిచేస్తున్నప్పటికీ ఎటువంటి కేసులు లేకపోయినప్పటికీ వారి కార్యక్రమాలకు సంబంధించి తెలంగాణ పోలీస్ ఇంటలిజెన్స్ డిపార్ట్మెంట్ల దగ్గర వారికి సంబంధించిన సమాచారం ఉండి ఉంటుంది. దాని ప్రకారంగా కూడ వారు తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తించబడాలని ఆ విధంగా చేసినట్లయితే తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేసినటువంటి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కార్మికులు, పెన్షనర్స్, మహిళలు కూడా తగిన గౌరవాన్ని గుర్తింపుని పొందడానికి అవకాశం కల్పించినవారు అవుతారని తెలుపుచున్నాను. ఎందుకంటే నేను తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేసినప్పటికీ కొన్ని సందర్భాల్లో పోలీస్ స్టేషన్ లోకి తీసుకు పోయినప్పటికీ అక్కడ ఉన్నటువంటి పోలీస్ అధికారులు మానవతా దృక్పథంతోనే ఉద్యోగుల మీద కేసులు అయితే ఉద్యోగానికి ఇబ్బంది వస్తుందని చెప్పి కేసులు పెట్టకుండ మమ్మల్ని కాపాడారు, కాబట్టి తెలంగాణ ఉద్యమంలో అంతకంటే ముందు 610 జీవో అమలు చేయాలని తెలంగాణ 10 జిల్లాలలో ప్రచార జాత కార్యక్రమం జరిగింది. అప్పటినుండి తెలంగాణ వచ్చేవరకు అనేకమంది ఉద్యోగ" నిజమైన తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు -- సంక్షేమం అందాలి" ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్రం కోసం సకల జనుల సమ్మె,సాగరహారం,మిలీనియం మార్చ్ వంటి అనేక కార్యక్రమాలలో అహర్నిశలు కృషి చేశారు వారికి సాధించిన తెలంగాణలో తగిన విధంగా గౌరవం ప్రతిఫలాలు అందించాలని కోరుకుంటున్నాను అని తెలగమళ్ళ గోవిందు, రిటైర్డ్ ఉద్యోగి రెవెన్యూ డిపార్ట్మెంట్. తెలంగాణ రాష్ట్ర సాధన ప్రశంస పాత్ర గ్రహీత, ఖమ్మం వారు తెలియజేశారు.

## ఇక నుంచి వారి సిలిండర్ కనెక్షన్లు కట్



హైదరాబాద్, నేటి శుభోదయ ::: దేశంలో ఎల్పీజీ కొరతను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం 'ఒక ఇంటికి ఒకే కనెక్షన్' నిబంధనను కఠినతరం చేసింది. ఇప్పటికే పీఎన్జీ సౌకర్యం ఉన్నవారు ఎల్పీజీని వదులుకోవాలని కోరిన ప్రభుత్వం, జూన్ 1 నుంచి ఆ నిబంధనను అమలు చేయనుంది. ఈ గడువు ముగియగానే పీఎన్జీ ఉన్నవారి ఎల్పీజీ కనెక్షన్లు ఆటోమేటిక్ గా రద్దవుతాయి. ఆయిల్ కంపెనీలు ఇప్పటికే డేటాబేస్ ను అనుసంధానించాయి, కాబట్టి వీరు ఇకపై సిలిండర్ రీఫిల్లింగ్కు బుక్ చేసుకోలేరు.

## నేడు చలో కలెక్టరేట్ యాత్రను విజయవంతం చేయాలి

### షాద్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పిలుపు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 31 : షాద్నగర్ నియోజకవర్గం పరిధిలో కొత్తూరు మండలం సిద్దాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ జూన్ 1వ తేదీన నిర్వహించనున్న "చలో కలెక్టరేట్" యాత్రను విజయవంతం చేయాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాల సంక్షేమం కోసం జరుగుతున్న ఈ ఉద్యమంలో పార్టీలకతీతంగా ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. సిద్దాపూర్ గ్రామ హనుమాన్ దేవాలయం వద్ద ఉదయం 7:30 గంటలకు ప్రారంభమయ్యే యాత్ర రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వరకు కొనసాగుతుందని తెలిపారు. డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను ప్రభుత్వం పూర్తిగా ఉపసంహరించుకునే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువత, రైతులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరై యాత్రను విజయవంతం చేయాలని అంజయ్య యాదవ్ కోరారు.

## స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ' ఏర్పాటుతో ఆధ్యాత్మిక కేంద్రంలాగా

### -దేవనాథ రామానుజ జీయర్ స్వామి



ఇబ్రహీంపట్నం(నేటి శుభోదయ)ప్రతినిధి మే 31:ఇబ్రహీంపట్నం కొంగరకలాన్ పరిధిలో అత్యాధునిక వసతులతో నూతనంగా నిర్మించిన 'సుధర్మ విల్లాస్' లాంచింగ్ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామిజీ చేతుల మీదుగా విల్లాస్ బ్రోచర్‌ను ఆవిష్కరించి, వెంచర్‌ను ఘనంగా ప్రారంభించారు.?ఈ సందర్భంగా పూజ్యశ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామిజీ మాట్లాడుతూ . హైదరాబాద్, సికింద్రాబాద్‌తో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలకే కాకుండా, దేశ విదేశాల నుండి వచ్చే వారు కూడా రంగారెడ్డి జిల్లా పరిసర ప్రాంతాలలో స్థిరపడటానికి ప్రస్తుతం చాలామంది ఆసక్తి చూపుతున్నారని ఆయన అన్నారు. అందుకు తగ్గట్టుగానే భాగ్యనగర పరిసరాల్లో అత్యుత్తమ, సౌకర్యవంతమైన వసతులు అందుబాటులోకి వస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు.?ముఖ్యంగా ఈ ప్రాంతంలో సామాజిక సమతా భావనకు ప్రతీక అయినటువంటి శ్రీ చిన్నజీయర్ స్వామివారి 'స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ' (సమతా మూర్తి కేంద్రం) ఏర్పాటైనప్పటి నుండి.. ఈ ప్రాంతమంతా ఒక గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా విరజిల్లుతోందని స్వామీజీ కొనియాడారు.ఈ నేపథ్యంలో, హైదరాబాద్ శరవేగంగా విస్తరిస్తున్న తరుణంలో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటోందని, ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్ ప్రాంతంలో "సుధర్మ గ్రూప్" ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న లగ్జరీ ట్రిప్లెక్స్ విల్లా ప్రాజెక్ట్‌ను వారు ప్రత్యేకంగా అభినందించారు.ఇక్కడ అన్ని రకాల అత్యాధునిక వసతులతో, ఆహ్లాదకరమైన వాతావరణంలో 'సుధర్మ విల్లాస్'ను నిర్మించడం.అభినందనీయమన్నారుప్రకృతి ఒడిలో, ప్రశాంత వాతావరణంలో వెలిసిన ఈ విల్లాస్ సదుపాయాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, నిత్య జీవితంలో ధర్మ మార్గంలో నడవాలని ఈ సందర్భంగా స్వామీజీ పిలుపునిచ్చారు.

## డంపింగ్ యార్డును ఆపండి ప్రజల ప్రాణాలను కాపాడండి

### సిద్దాపూర్ డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా అఖిలపక్షం నేతల పిలుపు.జేఏసీ కమిటీ చైర్మన్ గా అంబటి ప్రభాకర్.అండగా ఉంటామని ప్రజలకు భరోసా భవిష్యత్తు పోరాటానికి ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) ఏర్పాటు

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 31 : షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో చెత్తను ఆపండి..గ్రామాలను రక్షించండి అంటూ సిద్దాపూర్ ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా శనివారం జహంగీర్ పీర్ దర్గాలో చేపట్టిన అఖిలపక్ష సమావేశంలో నేతల నినాదమిది. కాంగ్రెస్,బిజెపి,సిపిఎం, ఎమ్మార్పీఎస్, ఎల్ హెచ్ పిఎస్, వివిధ ప్రజా సంఘాలతో కలిసి చేపట్టిన ఈ సమావేశంలో ముఖ్య నేతలు మాట్లాడారు. పార్టీ జెండాలు, కండువాలు పక్కనపెట్టి.. డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారమే ఎజెండాగా పనిచేసేందుకు నేతలంతా ఐక్యంగా చేతులు కలిపారు. సమస్య పరిష్కారానికి ఎప్పుడైనా.. ఎక్కడికైనా వచ్చేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని ముక్తకంఠంతో భరోసా ఇచ్చారు. సిద్దాపూర్, పరిసర గ్రామాల ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, తామంత అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అనంతరం 75 మందితో జేఏసీ కమిటీని ఏర్పాటు చేశారు. ఇంకా ఈ సమావేశంలో ఎవరెవరు ఏమన్నారంటే..

### శంకర్.. నీ ప్రయత్నం ఆపకు

( బిజెపి రాష్ట్రస్థాయి నేత అందే బాబయ్య)

ఇది సిద్దాపూర్ సమస్య మాత్రమే కాదు, ఇది నియోజకవర్గ సమస్య. ప్రజలకు నష్టం చేకూర్చే ఏకో టౌన్షిప్ వంటి ప్రాజెక్టులు ఏవి వచ్చినా అడ్డుకుంటాం. సోలిపూర్ డంపింగ్ యార్డ్ పరిస్థితి నాకు తెలుసు. అంతకంటే ఎక్కువ ప్రమాదకరమైంది ఈ జవహర్ నగర్ డంపింగ్ యార్డ్. ప్రజలకు వ్యతిరేకంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే లారీలను తగలబెడతాం. డంపు యార్డ్ ఏర్పాటు విషయం ఎమ్మెల్యే శంకర్ కు తెలియదని అనుకుంటున్న. దీనిని అడ్డుకునేందుకు ఎమ్మెల్యే చేస్తున్న ప్రయత్నాలను గమనిస్తున్నా .. శంకర్..! నీ ప్రయత్నం ఆపకు. నీ వెంట నేనున్నా.

### బిఆర్ఎస్ కలిసి వస్తుందని ఆశిస్తున్నా..

(బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి)



ఏ ఎమ్మెల్యే కూడా తన నియోజకవర్గంలో చెత్త ప్రాజెక్టులు రావాలని కోరుకోడు. ఇది రాజకీయ కార్యాచరణ కాదు.. ఉద్యమ కార్యాచరణ. ఈ కమిటీతో బిఆర్ఎస్ కలిసి వస్తుందని ఆశిస్తున్నాను. సభ్యత్వంలో ఒక స్థానాన్ని వారి కోసం ఖాళీగా ఉంచండి. మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాను.

### ప్రమాదంలో దర్గా భవిష్యత్తు

(కాంగ్రెస్ సీనియర్ నేత మామిడి శ్యాంసుందర్ రెడ్డి)

మతసామరస్యానికి ప్రతీక అయిన హజ్రత్ జహంగీర్ పీర్ దర్గాకు కిలోమీటర్ దూరంలో ఈ డంపింగ్ యార్డ్ ప్రతిపాదన ఉంది. ఈ ప్రాజెక్టు వల్ల దర్గా భవిష్యత్తు అంధకారంలో పడనుంది. దుర్వాసన, కాలుష్యం, క్రిమి కీటకాల సంచారంతో భక్తుల రాక సన్నగిల్లుతుంది. ఫలితంగా దర్గా పై ఆధారపడి జీవిస్తున్న వందల కుటుంబాలు రోడ్డున పడుతాయి. పార్టీలతో సంబంధం లేకుండా పోరాటం చేద్దాం.

### రోగాలకు తలుపులు తెరిచినట్టే

(సిపిఎం నేత రాజు)

ప్రపంచంలో ఏ కొత్త రోగం పుట్టుకొచ్చినా దానికి ద్వారాలు తెరిచేది మన దేశంలో కేరళ రాష్ట్రం. కొన్ని దేశాల్లో చెత్తను దంపు చేయకుండా సముద్రాల్లో పారవేస్తారు. అలల ద్వారా కొట్టుకు వచ్చిన ఈ చెత్త సముద్ర తీరాల్లో రోగాలను పుట్టిస్తుంది. అలాగే నియోజకవర్గంలో రోగాలు వ్యాప్తి చెందడానికి సిద్దాపూర్ లో డంపింగ్ యార్డ్ ఒకటి చాలు. నగరంలోని జనం వీకెండ్ లో స్వచ్ఛమైన గాలి పీల్చుకునేందుకు పల్లెల్లోని గ్రామాలకు వస్తారు. ఈ ప్రాజెక్టు వల్ల వారికి అది కూడా లభించదు. విత్తన దశలోనే ఈ ప్రాజెక్టును అడ్డుకుంటేనే అందరికీ మంచిది.

భవిష్యత్తు తరాలకు ముప్పు..

(ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాజేష్ నాయక్)

డంపింగ్ యార్డ్ తో పరిసర ప్రాంతాలు కాలుష్యం అవుతాయి. భూములు బీడువారుతాయి. ప్రజలు తరచూ రోగాలకు గురవుతారు. సమీపంలోని గిరిజన గురుకుల పాఠశాల కనుమరుగవుతుంది. పేద పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుంది. భవిష్యత్తు తరాలకు భరోసా ఇవ్వాలంటే.. డంపింగ్ యార్డ్ ను అడ్డుకోవాల్సిందే.

మనుషులకు విలువ ఉండదు(సిపిఐ నేత ఎండి షకీల్)

జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో రూ. కోట్లు ఖర్చు చేసి కట్టుకున్న ఇల్లను దుర్వాసన భరించలేక చౌకగా అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. అక్కడ నివసించే మనుషులకు సమాజంలో విలువ ఉండదు. యువత పెళ్లిళ్లకు ఆటంకం ఏర్పడుతుంది. జేఏసీ ఏర్పాటు చేసి మంచి పని చేశారు. సిపిఐ తరఫున నిత్య పోరాటంలో పాల్గొంటాం.జేఏసీ కమిటీ చైర్మన్ గా అంబటి ప్రభాకర్కమిటీ చైర్మన్ గా-అంబటి ప్రభాకర్ ముదిరాజ్, ట్రెజరర్ ఎల్లారం శేఖర్ రెడ్డి,కన్వీనర్లు- గన్నేజు శ్రీధర్ చారి, సయ్యద్ సిరాజ్, బీస సాయిబాబా.కో-కన్వీనర్లు -కోళ్ల రవి నాయక్, రాంచందర్ నాయక్, చెన్రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పెంటపల్లి నర్సింహ, రాఖ ఖాజా.జనరల్ సెక్రటరీలు-పల్లావత్ శంకర్ నాయక్ ,పెంటపల్లి రవి, నెనావత్ గోపాల్ నాయక్, కుమ్మరి గూడెం శ్రీశైలం, మామిడి అరవింద్ రెడ్డి, ఎమ్మి ప్రవీణ్, దేసాల రమేష్, పత్లవత్ రాజేష్ నాయక్, జేపాల్ నాయక్, బాలాజీ హరికృష్ణ చారి.లీగల్ అడ్వైజర్- రాఖ నస్రత్ బేగం తదితరులు పాల్గొన్నారు.

### అడ్వైజర్లుగా..

జండాగూడెం సుదర్శన్ గౌడ్, అమలాపురం నరసింహ గౌడ్, రాజు నాయక్, ఆగిరు రవికుమార్ గుప్తా, మల్రెడ్డి మల్లారెడ్డి, ఎర్రోళ్ల జగన్, లింగం నాయక్, బస్సు నాయక్, గోవింద నాయక్, కరోళ్ల సురేందర్, ప్రతాప్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఎన్ మహేందర్ రెడ్డి, అంబటి కృష్ణయ్య, మంగలి రమేష్, బావండ్ల మాణిక్యం, రాశుల జంగయ్య, సయ్యద్ ఖాజా పాషా, అత్తాపూర్ మహేందర్ రెడ్డి. తదితరులను ఎన్నుకున్నారు

## చిన్నారిని ఆశీర్వదించిన మంత్రులు శ్రీధర్ బాబు

### -పొన్నం ప్రభాకర్



మంథని, మే -31, నేటిశుభోదయ :పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జి ఆరెల్లి కిరణ్ గౌడ్, లావణ్య దంపతుల కుమారుడు శ్రీహాన్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిన్నారిని ఆశీర్వదించారు.మంథనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన ఆరెల్లి కిరణ్ గౌడ్, లావణ్య దంపతులు తమ కుమారుడు శ్రీహాన్ పుట్టినరోజు సందర్భంగా ఆశీర్వాదాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రులు చిన్నారి శ్రీహాన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరం ఆరెల్లి కిరణ్ గౌడ్ దంపతులు మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఆయన వెంట కాచే శశిభూషన్, కుడుదుల వెంకన్న తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే స్పందించకుంటే కార్యాలయాన్ని ముట్టడిస్తాం

### :సిపిఐ(ఎం) వైరా నియోజకవర్గ కార్యదర్శి భూక్యా వీరభద్రం.



ఏన్కూర్. నేటి శుభోదయ:మండల కేంద్రంలో వెలుగు విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్ (వివో ఏ) చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి పదో రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కొనసాగుతున్న ఈ సమ్మెకు రోజురోజుకు మద్దతు పెరుగుతుండగా, వివిధ ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు సంఘీభావం ప్రకటించాయి. ఈ సందర్భంగా సమ్మె శిబిరాన్ని సందర్శించిన సిపిఐ(ఎం) వైరా నియోజకవర్గ కార్యదర్శి భూక్యా వీరభద్రం వివోఏలకు పూర్తి మద్దతు ప్రకటిస్తూ సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.......పది రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించిన ప్రభుత్వం, వివోఏల సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. వివోఏల డిమాండ్లు పూర్తిగా



న్యాయసమ్మతమైనవని, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వం స్పందించకపోతే వివోఏల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వైరా ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడించే కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సమ్మె కొనసాగుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలు కూడా వివోఏలకు మద్దతుగా నిలుస్తున్నారని, సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం మరింత ఉధృతం కానుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వైరా నియోజకవర్గ నాయకులు బాదావత్ బాలాజీ, భూక్యా బాలాజీ, సిపిఎం నాయకులు యనమద్ది రామకృష్ణ, వివోఏల సంఘం నాయకులు, కార్మికులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## తెలంగాణలో 'చాలెంజ్'ల రాజకీయం

- ప్రధాన పార్టీల మధ్య హీటెక్కుతున్న డైలాగ్ వార్స్
- కాకరేపుతున్న సీఎం చాలెంజ్
- కేటీఆర్ వర్సెస్ పొంగులేటి
- ఖమ్మం కోటపై కూనంనేని
- సవాళ్లకే పరిమితమా ఆచరణలోకి కూడానా



హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ రాజకీయం రోజు రోజుకు రంజుగా మారుతోంది. ప్రధాన పార్టీల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు మండుటెండల్లో పొలిటికల్ హీటెక్కిస్తోంది. నువ్వొకటంటే నేను రెండు అని చూపిస్తా, నువ్వు సవాల్ చేస్తే నేనూ సవాల్ చేస్తా అంటూ నేతల మధ్య మాటల యుద్ధం స్టేట్ పాలిటిక్స్ ను ఒక ఊపు ఊపుతుంది.నిన్నా మొన్నటి వరకు చర్చకు సిద్ధం వరకే పరిమితమైన చాలెంజ్‌లు ఇప్పుడు ఏకంగా వచ్చే ఎన్నికల్లో పోటీకీ నుంచి తప్పుకోవడం వరకు చేరాయి. ఒకరిపై మరొకరు బహిరంగ సవాళు విసురు కుంటూన్నారు. దీంతో అధికార, ప్రతిపక్షాల మధ్య రోజురోజుకూ ముదురుతున్న మాటల యుద్ధం ఎక్కడి వరకు వెళుతుందో అనే చర్చ ఆసక్తిగా మారింది.

### - కాకరేపుతున్న సీఎం రేవంత్ రెడ్డి చాలెంజ్

రాష్ట్ర ప్రభుత్వంపై చేస్తున్న విమర్శల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ కు సంచలన సవాల్ విసిరారు. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టినా, రైతులకు ఉచిత విద్యుత్ నిలిపివేసినా మేమం వచ్చే ఎన్నికల్లో పోటీ చేయమని మరి పెట్టకుంటే బీఆర్ఎస్ పోటీకి దూరంగా ఉండాలంటూ సవాల్ విసిరారు. స్వయంగా సీఎం విసిరిన సవాలుపై మాజీ మంత్రి హరీశ్ రావు స్పందిస్తూ ముఖ్యమంత్రికి కౌంటర్ చాలెంజ్ విసిరారు. 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తేనే ఓట్లు అడుగుతామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేయగలరా? అని ప్రశ్నించారు. కర్ణాటకలో 8 గంటలకు మించి ఉచిత విద్యుత్ ఇవ్వడం లేదని తెలంగాణలోనూ అదే పరిస్థితి రాబోతోంది అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

### - కేటీఆర్ వర్సెస్ పొంగులేటి

సీఎం చాలెంజ్ ఇలా ఉంటే మరో వైపు అధికార ప్రతిపక్ష నేతలు మధ్య మాటల ఫిరంగులు పేలుతూనే ఉన్నాయి. ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల విషయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వర్సెస్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మధ్య సవాళ్ల పర్వం షురూ అయింది. ఓ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇండ్లు కూల్చుడు తప్ప కట్టుడు లేదని, హైదరాబాద్?లో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు అయినా కట్టింద్రా అని నిలదీసినా నిలదీశారు. ఈ వ్యాఖ్యలకు స్పందిచిన మంత్రి పొంగులేటి కేటీఆర్ పై ఘాటుగా రియాక్ట్ అయ్యారు. బీఆర్ఎస్ మాదిరిగా మేము కాదని మీకంటే ఎక్కువ ఇండ్లు కడినేతే వచ్చే ఎన్నికల్లో నేను పోటీ చేస్తానని లేదంటే పోటీకి దూరంగా ఉంటానని సవాల్ విసిరారు. అంతే కాదు ఇందిరమ్మ ఇండ్లే మా పాలనకు రెఫరెండం అంటూ ఘాటు కౌంటర్లు కూడా ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో విద్యావ్యవస్థను నిర్వీర్యం చేశారంటూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త గురుకుల భవనమైనా నిర్మించారా? అలా నిర్మించినట్లు నిరూపిస్తే నేను దేనికైనా సిద్ధం అంటూ కేటీఆర్‌కు మంత్రి అడ్లూరి బహిరంగ సవాల్ విసిరారు.

### - ఖమ్మం కోటపై కూనంనేని సాంబశివరావు

ఇక కమ్యూనిస్టుల కంచుకోటగా పేరొందిన ఖమ్మం జిల్లా రాజకీయం కూడా హీటెక్కింది.

సీపీఐ శాసనసభ్యులు , రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు బీజేపీని లక్ష్యంగా చేసుకుని సంచలన సవాల్ విసిరారు. ఖమ్మం జిల్లాలో బీజేపీ కనీసం ఒక్క సీటు గెలిచినా తాను రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని సవాల్ విసిరారు. అక్కడ మతతత్వ శక్తులకు తావులేదని స్పష్టం చేశారు.

### -సవాళ్లకే పరిమితమా ఆచరణలోకి కూడానా

మొత్తానికి తెలంగాణ పాలిటిక్స్ ఇప్పుడు కేవలం విమర్శలకే పరిమితం కాకుండా నువ్వా నేనా అన్నట్లు సవాళ్ల వరకు చేరుకుంది.

మరిఅంతిమంగా నేతలు తాము చేస్తున్న చాలెంజ్?లపై నిలబడతారా లేక అంతా తూచ్ అంటూ ప్రజలకు ఎగనామం పెడతారా అనేది కాలమే సమాధానం చెప్పనుంది.

## ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై యువకులు దాడి



వరంగల్ ప్రతినిధి,మే 31 (నేటి శుభోదయ) వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై కొందరు యువకులు దాడి చేసిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం, తొర్రూరు డిపోకు చెందిన బస్సు పెద్ద తండా వద్ద నిలపకపోవడంతో ఆగ్రహించిన యువకులు ద్విచక్ర వాహనాలపై బస్సును వెంబడించారు. అనంతరం అన్నారం గ్రామం వద్ద బస్సును అడ్డగించి డ్రైవర్‌తో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో డ్రైవర్‌పై దాడి చేసి గాయపరిచినట్లు సమాచారం. ఘటన అనంతరం డ్రైవర్ బస్సును అక్కడే నిలిపివేసి పోలీసులకు సమాచారం అందించాడు. ఈ ఘటనపై ఆర్టీసీ అధికారులు, పోలీసులు స్పందించి విచారణ చేపట్టారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు, డ్రైవర్ డిమాండ్ చేస్తున్నారు. దాడి చేసిన యువకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.



# కృష్ణ ఫ్యాన్స్ చే రోగులకు పండ్లు పంపిణీ



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: సూపర్ స్టార్ 83 వ జయంతిని పురస్కరించుకొని రోగులకు పండ్లు,పాలు,బ్రెడ్ లను పంపిణీ చేయడం జరిగింది.ఆదివారం నటశేఖర కృష్ణ 83 వ జయంతి వేడుకలు ఖమ్మంలో ఘనంగా జరిగాయి. మంచితనానికి,మానవతకు,సినీ నిర్మాతల పాలిట దైవంగా కృష్ణ వెలుగొందారని,సాహసోపేతమైన ప్రయోగాలతో తెలుగు చిత్ర పరిశ్రమకు అఖండ ఖ్యాతి తెచ్చిపెట్టారని వక్తలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కృష్ణ ఫ్యాన్స్ జిల్లా గౌరవాధ్యక్షుడు తోట రంగారావు,నగర అధ్యక్షుడు మునగాల బాలు ఆధ్వర్యంలో ఖమ్మం ప్రధాన ఆసుపత్రిలోని రోగులకు పండ్లు,పాలు,రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కన్వీనర్ పులిపాటి సంపత్,రూరల్ మండల అధ్యక్షులు పెరుమాళ్లపల్లి వీరబాబు,సహాయ కార్యదర్శి నల్లబెల్లి గౌతం కరస్పాండెంట్ వెంకన్న,జి.సుధాకర్,చింతమల్ల ఉపేందర్,పిన్నెల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# మంగోల్ గ్రామంలో కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ.

**ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భారం కాకూడదు : సర్పంచ్ కరుణాకర్**

**పేద తల్లిదండ్రులకు కొండంత అండగా నిలుస్తోంది:పిఏసీఎస్ డైరెక్టర్ నర్సింహ చారి**



గజ్వేల్, 31 మే 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి మండలం మంగోల్ గ్రామంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఆదివారం నాడు కార్యక్రమం నిర్వహించారు. మంగోల్ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సర్పంచ్ దమ్మక్క పల్లి కరుణాకర్, ఉప సర్పంచ్ రవి, పిఏసీఎస్ డైరెక్టర్ నర్సింహ చారి చేతుల మీదుగా ఈ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబాల్లోని ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. కల్యాణ లక్ష్మి పథకం ఎంతోమంది పేద తల్లిదండ్రులకు కొండంత అండగా నిలుస్తోందని కొనియాడారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. పార్టీలకు అతీతంగా జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వార్డు సభ్యులు, యువకులు, మహిళలు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గా బద్దుల శివరాజ్ యాదవ్ నియామకం

**నియామక పత్రాన్ని అందజేసిన**
**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 31 :బీసీ సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఫరూఖ్ నగర్ మండలం కిషన్ నగర్ గ్రామానికి చెందిన బద్దుల శివరాజ్ యాదవ్ ను నియమించినట్లు జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు నియామకపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నూతనంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియామకమైన బద్దుల శివరాజ్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం నియమ నిబంధనలకు లోబడి పని చేస్తానని,బీసీ సంఘాల బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మద్దూరు అశోక్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఇస్నాతి నవీన్ కుమార్,ఇస్నాతి జలేందర్,ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు హన్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కేశంపేట గోల్డెన్ క్రస్ట్ బేకరీలో అగ్నిప్రమాదం

**షార్ట్ సర్క్యూట్‌తో మంటలు.. రూ.10 లక్షల ఆస్తి నష్టం**



కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండల కేంద్రంలోని గోల్డెన్ క్రస్ట్ బేకరీలో శనివారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదం తీవ్ర కలకలం రేపింది. బేకరీలో ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి వేగంగా వ్యాపించాయి. అర్ధరాత్రి సమయంలో ప్రమాదం జరగడంతో మొదట్లో ఎవరూ గుర్తించలేకపోయారు. మంటలను గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు.అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే అప్పటికే బేకరీలో ఉన్న పలు యంత్రాలు, విద్యుత్ పరికరాలు, తయారీ సామగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.10 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు బేకరీ యజమాని గూడ ప్రవీణ్ తెలిపారు.తన కుటుంబ జీవనాధారంగా ఉన్న బేకరీ తీవ్రంగా దెబ్బతినడంతో ఆర్థికంగా నష్టపోయినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి కారణమైన షార్ట్ సర్క్యూట్‌పై అధికారులు విచారణ చేపట్టాలని కోరారు. అలాగే తమ పరిస్థితిని ప్రభుత్వం గుర్తించి తగిన ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్థానికులు కూడా బాధిత కుటుంబానికి సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# సమాజానికి దిక్సూచి లాంటివాడు ఉపాధ్యాయుడు

**: తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**




ఖమ్మం, నేటి శుభోదయ ::: సమాజానికి దిక్సూచి లాంటివాడు ఉపాధ్యాయులు అని తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఏన్కూరు మండల విద్యాశాఖ అధికారి, ఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు పి నాగిరెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమం అనుముల రామిరెడ్డి ఫంక్షన్ హాల్ నందు జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధన చేయడంతో పాటు అనేక సామాజిక అంశాలను కూడా బోధిస్తూ సమాజానికి దిక్సూచిగా పనిచేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆదివారం ముత్తగూడెంలో అనుముల రామిరెడ్డి ఫంక్షన్ హాల్ లో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు అధ్యక్షతన జరిగిన పాకనాటి నాగిరెడ్డి పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మంత్రివర్యులు పొంగులేటి మాట్లాడుతూ నాగిరెడ్డి ఉపాధ్యాయుడిగా తన విద్యుత్ధర్మాన్ని నెరవేర్చుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు పోరాడారు. నాగిరెడ్డికి ఉద్యోగ విరమణ మాత్రమే కానీ ఉద్యమ విరమణ ఉండదని, సమాజంలో సమస్యల పరిష్కారం కొరకు పనిచేయాలని కోరినారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో గత ప్రభుత్వం కన్నా ముందున్నట్లుగా చెప్పారు ఈ కార్యక్రమానికి హాజరైన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి నాగిరెడ్డి కి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింతకింద కాసీం మాట్లాడుతూ నేటి సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమైనదని సమసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు నిజాయితీగా పనిచేయాలని ఉపాధ్యాయులు గ్రామీణ ప్రాంతంలోని పరిస్థితులకు తగ్గట్టుగా విద్యార్థుల మానసిక స్థాయిని అర్థం చేసుకొని గుణాత్మకమైన నాణ్యమైన విద్యను అందించాలని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర విద్య పరిరక్షణ కమిటీ బాధ్యులు ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగము గత ఐదు సంవత్సరాల కాలం నుండి ప్రతి సంవత్సరము 6 నుండి 8 శాతం విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల నుండి దూరం అవుతా ఉన్నారని భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని విద్యారంగానికి 15 శాతం బడ్జెట్ ను కేటాయించాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నే బోయిన తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులకు సరి అయిన నిబంధనలను విడుదల చేసి కార్పోరేట్ వైద్యాన్ని అందించడం మంచిదే కానీ దాని పట్ల ఒక స్పష్టమైనటువంటి నిబంధనలను విడుదల చేసి హెల్త్ కార్డులు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పిఆర్ సి ప్రకటించి పెండింగ్ డిఏ లను విడుదల చేయాలని, కేజీబీవీ లలో గురుకులాల్లో గిరిజన ఆశ్రమ పాఠశాలలో కాంట్రాక్టు విధానాన్ని రద్దుచేసి మినిమం టైమ్స్ స్కేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి వి మనోహర్ రాజు మాట్లాడుతూ నాగిరెడ్డి పదవి విరమణ అనంతరం సామాజిక కార్యక్రమాలు తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ సంఘ నిర్మాణంలో కీలకంగా పనిచేసి సంఘ పటిష్టతకు దోహద పడాలని నాగిరెడ్డి ని కోరారు.ఎస్ జిపిఏటి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పరిశ పుల్లయ్య మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను అన్నింటిని ఒకేసారి విడుదల చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘం బాధ్యులు ఎస్ విజయ్, వై పద్మ, రావుల రమేష్, రాష్ట్ర కౌన్సిలర్స్ కె వెంకటేశ్వర్లు, వీరబాబు, ముత్తయ్య, జిల్లా కమిటీ బాధ్యులు సంధ్యారాణి, ఉమాదేవి, జి మల్లయ్య, ఆకుల నాగేశ్వరరావు, హనుమంతరావు, భావసన్, జి వెంకటేశ్వర్లు, యాకూబ్ పాషా, వివిధ మండలాల కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఘనంగా తాతా మధు జన్మదిన వేడుకలు



ఏన్కూరు, నేటి శుభోదయ::ఏన్కూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,శాసనమండలి సభ్యులు తాతా మధు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాదావత్ బాలాజీ మాట్లాడుతూ.... తాతా మధు ఉన్నత పదవులు లభించాలని భగవంతుడు నిండు నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గిరిబాబు ,స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర శ్రామికుడు జావీద్ బాయ్

**– కాంగ్రెస్ నేత జావీద్ కు ఘన నివాళులు అర్పించిన నేతలు, ప్రజాప్రతినిధులు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: నిరంతరం శ్రామికుడు జావీద్ బాయ్ అని వక్తలు పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని రెడ్ హిల్స్‌లో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీపీసీసీ సభ్యులు , కాంగ్రెస్ పార్టీ మాజీ నగర అధ్యక్షులు మహమ్మద్ జావేద్‌కు నివాళులర్పిస్తూ నిర్వహించిన సంతాప సభలో పలువురు ప్రముఖులు పాల్గొన్ని ప్రసంగించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జావీద్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. మీ కుటుంబానికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అజహరుద్దీన్,పాల్గొని జావేద్ సేవలను స్మరించుకున్నారు.మహమ్మద్ జావేద్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేసిన కృషిని కొనియాడుతూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన అకాల మరణం పార్టీకి, ఖమ్మం నగరానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం:ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.



రాజేంద్రనగర్,మే31(నేటి శుభోదయ):ప్రతి ఒక్క యువత క్రీడల పట్ల ప్రావీణ్యం ఉంటే జిల్లా స్థాయి కాకుండా దేశవాళి క్రీడల్లో రాణించేందుకు అవకాశం లభిస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.ఆదివారంశంషాబాద్ మండల్ పెద్దతూప్రా గ్రామం బొద్ధం మహేష్ యాదవ్ గత మూడు రోజులుగా క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించారు.అయితే ముగింపు కార్యక్రమనికి ఎమ్మెల్యే టీ ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథులు విచ్చేశారు.అనంతరం క్రికెట్ టోర్నమెంట్లో విజేతలుగా గెలిచిన జట్టులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగిందన్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..యువకులలో ఉత్తేజపరిచేటువంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నటువంటి గ్రామస్తులు బొద్ధం మహేష్ యాదవ్ ను అభినందించారు.మును ముందు ఇంకా జిల్లా,రాష్ట్ర స్థాయిలో ఇట్లాంటి క్రీడా పోటీలను నిర్వహించేందుకు నా వంతు సహకారంగా ఉంటానని మాట ఇవ్వడం జరిగిందన్నారు.



# మానవత్వమే మహోన్నత సేవ అని నిరూపించిన అనుమగల్ల రమేష్

**అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి సకాలంలో సహాయం**



కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. తలకొండపల్లి మండలం కాటన్ మిల్ సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై అపస్మారక స్థితిలో రోడ్డుపై పడి ఉన్న ఓ వ్యక్తిని గమనించిన ఆయన వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. పరిస్థితి తీవ్రంగా ఉందని గుర్తించిన రమేష్ ఆలస్యం చేయకుండా అంబులెన్స్‌కు సమాచారం అందించి, బాధితుడిని సమీప ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు.గాయపడిన వ్యక్తి కొత్తూరు మండలం ఇముల్‌నర్వ గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. సమయానికి వైద్య సహాయం అందడంతో అతని ప్రాణాలకు ముప్పు తప్పిందని స్థానికులు తెలిపారు. ప్రమాదాన్ని చూసి వెళ్లిపోకుండా బాధితుడికి అండగా నిలవడం ద్వారా రమేష్ నిజమైన మానవత్వాన్ని ప్రదర్శించారని పలువురు ప్రశంసించారు.ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా పేరొందిన రమేష్, మానవ సేవే గొప్ప సేవ అనే సందేశాన్ని ఈ ఘటన ద్వారా మరోసారి చాటిచెప్పారు.రాజకీయాలకు అతీతంగా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని ఆదుకోవడం గొప్ప విషయం అని స్థానికులు అభిప్రాయపడ్డారు. సేవా దృక్పథంతో ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న కాంగ్రెస్ నాయకత్వానికి ఈ ఘటన నిదర్శనంగా నిలిచిందని వారు పేర్కొన్నారు

# వీవోఏల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలి

**: సీపీఎం, బి ఆర్ ఎస్ డిమాండ్**

**--పదో రోజుకు చేరిన వివో ఏ ల సమ్మె.**




ఏన్కూరు, నేటి శుభోదయ::ఐకేపీ వీవోఏల నిరవధిక సమ్మె పదో రోజుకు చేరుకుంది. జేఏసీ మండల అధ్యక్షుడు జంపాల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏన్కూరు మండల కేంద్రంలోని సమ్మె శిబిరంలో వీవోఏలు తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేపట్టారు.సమ్మె శిబిరాన్ని సందర్శించిన సీపీఎం వైరా నియోజకవర్గ కార్యదర్శి భూక్యా వీరభద్రం, బీఆర్ఎస్ నాయకులు బాదావత్ బాలాజీ సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... వీవోఏల సమస్యలను ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. గ్రామీణాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న వీవోఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భూక్యా బాలాజీ, యలమద్ది రామకృష్ణ, వీవోఏల సంఘం నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మినీ చెత్త డంపింగ్ యార్డ్‌గా మారిన జయశంకర్ కాలనీ, ఎన్టీఆర్ నగర్



కూకట్పల్లి , మే 31 (నేటిశుభోదయ) ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ జయశంకర్ కాలనీ, ఎన్టీఆర్ నగర్ ప్రాంతాలు పారిశుద్ధ్య సమస్యలతో సతమతమవుతున్నాయి. కాలనీల్లో పేరుకుపోయిన చెత్త, అధ్వానంగా మారిన డ్రైనేజీ వ్యవస్థ కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భరించలేని దుర్వాసనతో పాటు దోమలు, ఈగలు విపరీతంగా పెరగడంతో అంటువ్యాధులు ప్రబలుతాయనే ఆందోళన స్థానికుల్లో నెలకొంది.ఎన్టీఆర్ నగర్‌లోని మజీద్, బెతెల్ గాస్పల్ చర్చ్ సమీపంలోని బ్లాక్ నంబర్లు 136, 143 మధ్య ఉన్న ఖాళీ స్థలం చెత్తతో నిండిపోయి మినీ డంపింగ్ యార్డ్‌ను తలపిస్తోంది. జీహెచ్ఎంసీ అధికారులు చెత్త కుండీలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు అదే ప్రాంతంలో చెత్త వేస్తుండటంతో పరిస్థితి మరింత దిగజారింది.వర్షాకాలంలో చెత్త, మురుగునీరు పేరుకుపోవడం వల్ల దుర్వాసన మరింత పెరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. రాత్రివేళ దోమల బెడద ఎక్కువగా ఉండటంతో చిన్నారులు, వృద్ధులు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని వాపోతున్నారు.కాలనీలో చెత్త తొలగింపు, పారిశుద్ధ్య నిర్వహణ కోసం పలుమార్లు జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెత్త కుప్పల వద్ద కుక్కలు, పందులు, గేదెలు సంచరిస్తూ చెత్తను చెల్లాచెదురు చేయడంతో పరిసర ప్రాంతాల్లో తీవ్ర దుర్గంధం వ్యాపిస్తోంది.రహదారులపైకి కూడా చెత్త చేరడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది నివాసితులు తమ ఇళ్ల చెత్తను ఖాళీ స్థలాల్లో వేయడం కూడా సమస్యను మరింత తీవ్రతరం చేస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు.జయశంకర్ కాలనీ, ఎన్టీఆర్ నగర్ వాసులు జీహెచ్ఎంసీ అధికారులు తక్షణమే స్పందించి చెత్తను పూర్తిగా తొలగించాలని, శాశ్వత పారిశుద్ధ్య కార్మికులను నియమించి పరిశుభ్రతను కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి కాలనీవాసులను వ్యాధుల ముప్పు నుంచి రక్షించాలని కోరుతున్నారు...

# కదలిరండి కలసికట్టుగా పోరాడుదాం

**ప్రజలకు జేఏసి చైర్మన్ అంబాటి ప్రభాకర్ పిలుపు మేరకు**

**రేపు ఉదయం 7:30 గంటలకు జేఏసీ ప్రజా చైతన్య యాత్ర ప్రారంభంబి**

**ఉదయం చింతగట్టు తండా, పులిచెర్ల కుంట తండా, ఏనుగు మడుగు తండా,**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 31 : షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని సిద్ధాపూర్ ప్రాంతంలో ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నుండి నాలుగు రోజుల పాటు 'ప్రజా చైతన్య యాత్ర' నిర్వహించనున్నారు. సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ కోసం ప్రతిపాదించిన ప్రభుత్వ స్థలం వద్ద ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల స్థానికంగా తలెత్తే పర్యావరణ, ఆరోగ్య సమస్యలు, పొంచి ఉన్న ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశమని జేఏసీ చైర్మన్ అంబటి ప్రభాకర్ తెలిపారు. ఈ యాత్ర షెడ్యూల్ వివరాలను ఆయన వెల్లడించారు. సోమవారం నుండి గురువారం వరకు జేఏసీ ప్రజా చైతన్య యాత్ర సమావేశాలు సాగుతాయని వివరించారు. డంపింగ్ యార్డ్ వస్తే సమీప గ్రామాలు, తండాల ప్రజల జీవనం దుర్భరంగా మారి..భూగర్భ జలాలు కలుషితమై ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉంది. అధికారులు ఈ ప్రతిపాదనను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ, తమ ప్రాంత భవిష్యత్తును కాపాడుకునేందుకు ఆయా గ్రామాల, తండాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ చైతన్య యాత్రను విజయవంతం చేయాలని జేఏసీ పిలుపునిచ్చింది.

# ఉత్తరాఖండ్ లో కేదార్ - బదరీనాథ్ యాత్రలకు బ్రేక్

**– వాతావరణ శాఖ ముందస్తు హెచ్చరికలు ఉత్తరాఖండ్,**




నేటి శుభోదయ ::: భారీ వర్షాలు తుఫానులను సూచిస్తూ ఆరెంజ్ అలర్ట్ జారీ కావడంతో భద్రతా కారణాల దృష్ట్యా రుద్రప్రయాగ్ జిల్లా యంత్రాంగం కేదార్‌నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేసింది. వాతావరణ పరిస్థితులు మెరుగుపడే వరకు యాత్రికులను ముందుకు వెళ్లడానికి అనుమతించరు. ప్రస్తుత స్థితి: ఐఎండి తీవ్ర వాతావరణ హెచ్చరికల కారణంగా మే 31 నుండి తాత్కాలికంగా నిలిపివేయబడింది, మూసివేయబడింది. భద్రత అండ్ సహాయం: యాత్రికులను మార్గమధ్యంలోని సురక్షిత ప్రదేశాలు, హోల్డింగ్ సెంటర్లలో ఉంచుతున్నారు. అత్యవసర పరిస్థితులు: మీరు చిక్కుకుపోయినా లేదా సహాయం అవసరమైనా, జిల్లా అత్యవసర కార్యకలాపాల కేంద్రాన్ని 8958757335 లేదా 8218326386 నంబర్లలో సంప్రదించండి, లేదా పోలీసుల కోసం 112కు డయల్ చేయాలని కోరారు. దీంతో సూదుర ప్రాంతాల నుండి యాత్రకు వచ్చిన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# ప్రజా ఉద్యమాలకు సిద్ధం కండి

**– సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్**



ఖమ్మం అర్బన్, నేటి శుభోదయ ::: ప్రజా ఉద్యమాలకు సిపిఐ కార్యకర్తలు సిద్ధం కావాలని ప్రజా ఉద్యమాలతోనే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ తెలిపారు. పాలకులు ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్నారని కేవలం సంపన్నులు అవినీతి పరుల కోసమే పాలన సాగు తుందన్నారు. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో ని రాజన్నగూడెంలో ఆదివారం పార్టీ పతాకాన్ని మల్లేష్ ఆవిష్కరించారు. కమ్యూనిస్టుపార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో మల్లేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పట్టించుకునే స్థితిలో పాలకులు లేరన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలోనూ, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంలోనూ పాలకులు వైఫల్యం చెందారన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని హామీలను నిలబెట్టుకునే దిశగా పాలన సాగడం లేదన్నారు. ముఖ్యంగా మహిళలకు ఇచ్చిన నెలకు రూ. 2,500, తులం బంగారం పథకాలను వెంటనే అమలు చేయాలని మల్లేష్ డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలకు సంబంధించి పింఛన్ పెంపు, పూర్తి స్థాయిలో రుణమాఫీ అమలు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని మల్లేష్ తెలిపారు. నగర ప్రజలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని, ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ, జిల్లా కౌన్సిల్ సభ్యులు వరదా నర్సింహారావు, స్థానిక సిపిఐ నాయకులు నజీర్, జానిమియా, మదార్ సాహెబ్, జొన్నలగడ్డ వెంకన్న, హుస్సేన్మియా, చాంద్మాయా,నాగనబోయిన నాగేశ్వరావు, పోతురాజు వెంకటేశ్వర్లు,ఆముదల వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# నిప్పుల కుంపటి లా ఏన్కూరు

**– 9 గంటలకే రోడ్లన్నీ నిర్మానుషం.**

**–అల్లాడిపోతున్న జనం.**



ఏన్కూర్, నేటి శుభోదయ::ఎండలు మండిపోతున్నాయి. నిప్పుల కుంపటిలా భానుడు భగభగ ..బయటికి వెళ్లాలంటే భయం. మండలవ్యాప్తంగా రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచి సూర్యుడు ఉగ్రరూపాన్ని చూపుతున్నాడు. దీంతో ప్రజలు బయటికి వెళ్లాలంటే భయపడుతున్నారు రోడ్లన్నీ నిర్మానుషంగా మారుతున్నాయి. ఏన్కూరు మండలం డేంజర్ జోన్ లో ఉన్నట్టు తెలుస్తోంది. 45 డిగ్రీలు దాటినట్టు అధికారులు చెప్తున్నారు. గత వారం రోజులుగా ఎండలు తీవ్రంగా ఉండటంతో రోడ్లపైకి వచ్చేందుకు జనాలు భయపడుతున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు అధికారులు లెక్కలు చెప్తున్నారు. గాలిలో తేమశాతం తక్కువగా ఉండటంతో ఉక్కపోతతో అల్లాడుతున్నారు. క్రమంగా పెరుగుతున్న పగటి ఉష్ణోగ్రతలు నేపథ్యంలో ప్రజలు ఏ సీలు, కూలర్ కొనుగోలు చేస్తున్నారు. ఎండలతోపాటు వడగాలులు దడ పుట్టిస్తున్నాయి. వడగాలులు, ఎండలు తీవ్రత దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య అధికారులు సూచిస్తున్నారు. చల్లటి నీళ్లు తాగటం, కొబ్బరి నీళ్లు తాగటం వల్ల ప్రాణాలు కాపాడుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. కళ్ళు తిరగటం, తీవ్రమైన తలనొప్పి, గుండె దడ, చమట ఎక్కువగా రావడం లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుని సంప్రదించాలని సూచిస్తున్నారు. ఎండలు తీవ్రత దృష్ట్యా ఎవరూ బయటికి రావద్దని వైద్య అధికారులు ,మండల అధికారులు సూచిస్తున్నారు. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో వృద్ధులు, పిల్లలు పట్ల జాగ్రత్తలు వహించాలని సూచిస్తున్నారు. అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని అధికారులు పేర్కొన్నారు.

# ఖర్గే ని కలిసిన రేవంత్ రెడ్డి తదితరులు




హైదరాబాద్, నేటి శుభోదయ ::: ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ని ఆర్ జిఐ ఎయిర్పోర్ట్ లోని నోవాటెల్ లో మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ .ఏ సంపత్ కుమార్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్. వారిరువురు తెలంగాణ రాష్ట్ర రాజకీయ పరిస్థితుల గురించి, పార్టీ వ్యవస్థాగత నిర్మాణం, భవిష్యత్ ప్రణాళిక,పార్టీ బలోపేతానికి చేయాల్సిన కార్యక్రమాలు, తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. అనంతరం ప్రత్యేక విమానంలో కర్ణాటక కి బయలుదేరిన ఖర్గే కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ తో కలిసి సంపత్ కుమార్, మహేష్ కుమార్ గౌడ్ ఎయిర్పోర్ట్ లో వీడ్కోలు పలికారు.

# గురుకుల జడ్ ఓ అలివేలు ను సన్మానించిన గురుకుల రాష్ట్ర సెక్రెటరీ శారద




ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో ఆదివారం పదవీ విరమణ అభినందన సభలో గురుకుల జెడ్ ఓ కాంపాటి అలివేలును సాంఘిక సంక్షేమ గురుకుల రాష్ట్ర సెక్రెటరీ కంభంపాటి శారద ఘనంగా శాలువా, బోకే, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా గురుకుల రాష్ట్ర సెక్రెటరీ కంభంపాటి శారద మాట్లాడుతూ గత 31 సంవత్సరాలుగా సాంఘిక సంక్షేమ గురుకులాల్లో వివిధ హోదాలలో విద్యా సేవలు అందించిన అలివేలు అందరికీ స్ఫూర్తినిస్తున్నారని పేర్కొన్నారు. చదువుపై ఇష్టంతో అంచెలంచెలుగా విద్యాభ్యాసం చేసి పీజీ, బీ.ఎడ్ అనంతరం సాంఘిక సంక్షేమ గురుకులంలో గురువుగా బాధ్యతలు చేపట్టి ఆ తరువాత అంచెలంచెలుగా ఎదిగి జోనల్ అధికారి పదవితో విద్యార్థులకు అత్యున్నత విద్యా సేవలు అందించారని శారద పేర్కొన్నారు. జెడ్ ఓ కాంపాటి అలివేలును సెక్రటరీ శారద జ్ఞాపికలతో, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జడ్ ఓ కాంపాటి అలివేలు మాట్లాడుతూ చదువు అందరికీ వజ్రాయుధమని , చదువుతోనే సమాజంలో ఉన్నతంగా ఎదుగుతామని ఆర్థిక శక్తిగా సమాజంలో అత్యున్నత స్థాయిలో ఎదిగారనడానికి తన జీవితమే సాక్ష్యం అని తెలిపారు. గురుకులాల ప్రిన్సిపల్స్, అధికారులు విద్యార్థులను తమ సొంత పిల్లలుగా భావించి చదువుల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించేలా కృషి చేయాలని అప్పుడే విద్యార్థుల మనసులో చిరస్థానంలో నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకులాల రాష్ట్ర అధికారులు సక్రు నాయక్, డి శ్రీనివాస్, పి స్నేహలత, కే నిర్మల, ఎన్ రజిని, హెచ్ అరుణకుమారి, జోనల్ అధికారులు ప్రత్యూష, స్వరూప రాణి, గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సునీత, అంబేద్కర్ గురుకుల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ రాజ్యలక్ష్మి, హైకోర్టు న్యాయవాది భరత్ బాబు, గురుకుల జెడ్ ఓ ఆఫీస్ సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గురుకుల రాష్ట్ర సెక్రటరీ కంభంపాటి శారద తొలిసారిగా ఖమ్మానికి వచ్చిన సందర్భంగా గురుకుల సెక్రటరీ శారద ను పాత్రికేయులు గుంజులూరి దేవేందర్, వడిగా రాజ్ కుమార్ శాలువా, బొకేలతో సత్కరించారు. అదేవిధంగా గురుకుల సెక్రటరీ శారద ను ఖమ్మం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి శాలువా, మెమొంటోతో ఘనంగా సత్కరించారు.




# సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలి

**ఎస్టీ సెల్ అధ్యక్షుడు రూప్లా నాయక్**



కేశంపేట, నేటి శుభోదయ:కొత్తూరు మండల పరిధిలోని సిద్ధాపూర్ గ్రామంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని కేశంపేట మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రూప్లా నాయక్ డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల పరిసర ప్రాంతాల్లో తీవ్రమైన కాలుష్యం ఏర్పడి ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రూప్లా నాయక్ మాట్లాడుతూ..సిద్ధాపూర్ గ్రామంలో డంపింగ్ యార్డ్ నిర్మిస్తే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. డంపింగ్ యార్డ్ నుంచి వెలువడే దుర్వాసనలు, వ్యర్థాల ప్రభావంతో గాలి, నీటి కాలుష్యం పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. దాదాపు 10 కిలోమీటర్ల పరిధిలోని ప్రజలు శ్వాసకోశ, చర్మవ్యాధులు తదితర ఆరోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పునఃపరిశీలించాలని కోరారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను గౌరవించి సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సంక్షేమానికి విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటే గ్రామస్తులతో కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమం చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని రూప్లా నాయక్ హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం, భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.

# కిస్మత్పూర్ డబల్ బెడ్ రూమ్ కాలనీలో విద్యుత్ సమస్యను పరిష్కరించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి.



రాజేంద్రనగర్,మే 31(నేటి శుభోదయ):ప్రజా సమస్యల కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని మహేశ్వరం ఎమ్మెల్యే,మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం కిస్మత్‌పూర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు రెండు నెలల క్రితం కాలనీలో కరెంట్,నీరు,రోడ్లు వంటి కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కార్తీక్ రెడ్డి,స్వామి గౌడ్ లను కలిసి ఫిర్యాదు చేశారు. దీనిపై వెంటనే స్పందించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,నేతలు కార్తీక్ రెడ్డి,స్వామి గౌడ్ లు విద్యుత్,హౌసింగ్ శాఖ అధికారులతో చర్చించి కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించాలని సూచించారు. దీంతో పెండింగ్‌లో ఉన్న ఫైల్‌కు అనుమతులు మంజూరు చేసి పనులను ప్రారంభించారు. ప్రస్తుతం విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేసి ట్రాన్స్‌ఫార్మర్,వైరింగ్ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయన్నారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన సబితా ఇంద్రారెడ్డి,కార్తీక్ రెడ్డి,సంబంధిత అధికారులకు కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు.

# మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**– వరదల నుంచి ఖమ్మం పట్టణాన్ని రక్షించేందుకు రూ.690 కోట్లతో రక్షణ గోడల నిర్మాణం– జూన్ నాటికి బైపాస్ రోడ్డు నుంచి కేబుల్ బ్రిడ్జి వరకు రెండు వైపులా పనులు పూర్తి చేయడమే లక్ష్యం– రైతుల ప్రయోజనాల కోసం 14 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు– మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలించిన రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



ఖమ్మం, నేటి శుభోదయ :: ఖమ్మం పట్టణాన్ని వరదల ముంపు నుంచి రక్షించేందుకు చేపట్టిన మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. బైపాస్ రోడ్డు ఎఫ్.సి.ఐ. నుంచి వెంకటేశ్వర నగర్ బొక్కలగడ్డ వరకు నిర్మాణంలో ఉన్న మున్నేరు రిటైనింగ్ వాల్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా మున్నేరు వరదల కారణంగా పరివాహక ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఖమ్మం పట్టణాన్ని సురక్షితంగా ఉంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం 690 కోట్ల వ్యయంతో మున్నేరు రక్షణ గోడల నిర్మాణానికి ఆమోదం తెలిపిందన్నారు.

మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి అధికారులు సమర్థవంతంగా పనిచేసి దాదాపు భూసేకరణ పూర్తి చేశారని తెలిపారు. మరో 240 మీటర్ల మేర భూ సేకరణ పెండింగ్‌లో ఉందని, దానిని కూడా త్వరితగతిన పూర్తి చేసి జూన్ నెల నాటికి బైపాస్ రోడ్డు నుంచి కేబుల్ బ్రిడ్జి వరకు కుడి, ఎడమ వైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. బైపాస్ రోడ్డు నుంచి కేబుల్ బ్రిడ్జి వరకు అత్యధికంగా పేద ప్రజలు నివసించే ప్రాంతమని, జూలై, ఆగస్టు నెలల్లో వచ్చే వరదల సమయంలో మున్నేరు జలాలు పట్టణంలోకి ప్రవేశించకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. 2027 మార్చి నాటికి మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత సంవత్సరంలో బైపాస్ రోడ్డు నుంచి కేబుల్ బ్రిడ్జి వరకు రెండు వైపులా రక్షణ గోడల నిర్మాణం పూర్తయితే ప్రజలకు గణనీయమైన భద్రత కలుగుతుందని, ఆ పనులను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని సూచించారు. అనంతరం పాత్రికేయుల ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇస్తూ రాష్ట్రంలో ఇప్పటివరకు 14 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంట కొనుగోలు చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో భారీ స్థాయిలో మొక్కజొన్న కొనుగోళ్లు జరుగుతున్నాయని చెప్పారు. రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం కొనుగోళ్లు కొనసాగిస్తోందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికలు, ఎండల తీవ్రత తదితర కారణాలతో కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ ఖమ్మం జిల్లాలో అత్యధికంగా పంట కొనుగోళ్లు జరిగాయని తెలిపారు. అవసరమైతే సరిహద్దు ప్రాంతాల్లోని గోదాములను కూడా వినియోగిస్తూ ప్రభుత్వం పంట సేకరణ కొనసాగిస్తోందన్నారు. క్వింటాల్‌కు వెయ్యి రూపాయలకు పైగా నష్టం వచ్చినప్పటికీ రైతుల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం మొక్కజొన్న పంటను కొనుగోలు చేస్తోందని పేర్కొన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో 65 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు జరిగిందని, దేశం మొత్తం కూడా 50 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు జరగలేదని ఈ అంశాలను గమనించుకోవాలని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పుట్టినరోజు వేడుకలు




తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాత మధుసూదన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి తాతా మధుసూదన్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తాతా మధుసూదన్ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న, మాజీ పీఏసీఎస్ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ కృష్ణ, శుద్ధవాగు తండా సర్పంచ్ ఆర్మీ రవి, గోల్ తండా ఉపసర్పంచ్ చందు షేక్, బాలాజీ నగర్ తండా సర్పంచ్ బద్రు, పార్టీ నాయకులు పోలెపొంగు వెంకటేశ్వర్లు, పోలెపొంగు రామచంద్రు, వనవాసం వెంకట్ రెడ్డి, సందీప్ రెడ్డి, బొల్లికొండ రమేష్, మల్లయ్య, బానోత్ రమేష్, అశోక్, శంకరబోయిన ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వెంకటేశ్వర నగర్ లో టిఆర్ఎస్ పార్టీ జెండా గద్దె కోసం భూమి పూజ

**టిఆర్ఎస్ పార్టీ నాయకురాలు హాలిమా.**



ఖైరతాబాద్,మే 31(నేటి శుభోదయ):రాజకీయంగా ప్రతి ఒక్కరు ఎదిగేందుకు టిఆర్ఎస్ పార్టీలో చేరి కవితక్క నాయకత్వంలో పనిచేసేందుకు సంసిద్ధం కావాలని టిఆర్ఎస్ పార్టీ నాయకురాలు హాలిమా తెలిపారు. ఆదివారంఖైరతాబాద్ నియోజకవర్గంలో బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 2 జీవీకే మహల్ ఎదురుగా వెంకటేశ్వర నగర్ లో టిఆర్ఎస్ పార్టీ జెండా గద్దె కోసం భూమి పూజ జరిగిందని టిఆర్ఎస్ పార్టీ హలీమా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..జూన్ 4వ తేదీన టిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కోసం కార్యకర్తలు,నాయకులు ప్రతి ఒక్కరు విచ్చేసి పార్టీ అభివృద్ధి కోసం పాటుపడాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తేజ చౌదరి ప్రోగ్రాం ఇంచార్జ్ మీనా చోహాన్ , లక్ష్మీనారాయణమ్మ ,స్వాతి,పావని,లావణ్య,ఇంకా టిఆర్ఎస్ కార్యకర్తలు,అభిమానులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



